30-06Pg1fVRS.qxd OK:30-06Pg1fVRS.qxd 1/1/02 7:04 AM Page 1

మాన్యుస్క్రిప్ట్
గత వారం పుస్తకాలపై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

శ్రీకాకుళం

: fb.com/vaartha Digital

**భారత్‌పై మరోసారి నోరు పారేసుకున్న పాక్**

**ఆస్కార్ కమిటీలో కమల్, ఖురానా**

5లో

Published from Srikakulam Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

30-6-2025 సోమవారం సంపుటి: 31 సంచిక: 149 పేజీలు: 12 వెల: 6.50

# పనిచేయని ఎమ్మెల్యేలకు గుడ్‌బై


## వచ్చే ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా కదలండి

### కౌంట్‌డౌన్ పెట్టుకొని పనిచేయాలి

### అన్ని మార్గాల ద్వారా సర్వేలు చేయిస్తున్నా

### పోలవరం ప్రాజెక్టు 2027కు పూర్తి

### టిడిపి ప్రజాప్రతినిధులు, మంత్రుల విస్తృతస్థాయి సమావేశంలో సిఎం చంద్రబాబు




**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అత్యధికశాతం ప్రజా ప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సంచలన వ్యాఖ్యలు చేసారు.వారు విధానం మార్చుకోవాలని.దాదాపు రాష్ట్రంలో పూర్తిస్థాయిలో జనం మనలను నమ్మి అధికారం ఇచ్చారు.దానిని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. కీలకంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ప్రజలు మనకు 94 శాతం స్ట్రయిక్ రేట్ ఇచ్చారని గుర్తుంచుకోవాలన్నారు. వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేయాలన్నారు.ఏడాది పాలనలో మనం విధ్వంసం నుంచి వికాసం దిశలో విజయవంతంగా ప్రభుత్వాన్ని నడిపించామన్నారు. ఆ దిశలో ప్రజలకు ఎంత మేరకు అవగాహన కల్పించామో ఎంఎల్‌ఏలు, ఎంపీలు.,మంత్రులు పునశ్చరణ చేసుకోవాలన్నారు. తాను క్షేత్ర స్థాయిలో పరిస్థితిపై ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకుంటున్నానని, అనేక మార్గాల ద్వారా సర్వేలు చేయిస్తున్నానని సిఎం చంద్రబాబు తెలిపారు. అన్ని సర్వేలను విశ్లేషించి వాస్తవాలను బేరీజు వేస్తున్నట్లు వెల్లడించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సిఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టిడిపి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, పరిశీలకులు హాజరయ్యారు. సమావేశంలో చంద్రబాబు ఉద్వేగంతో మాట్లాడుతూ ఎమ్మెల్యేలతో నిన్నటి నుంచి రోజుకు నలుగురిని పిలిచి మాట్లాడుతున్నానని ఇంక కొంత మంది తమ పనితీరు మారాల్సిందేనని తేల్చి చెప్పారు. పనితీరు మార్చుకుంటే బాగుంటుందని, లేకపోతే ఇక అంతే సంగతులంటూ హెచ్చరించారు. 2029 ఎన్నికలే తన టార్గెట్ అని సిఎం చంద్రబాబు అన్నారు.

పనితీరు బాగాలేని వారికి మొహమాటం లేకుండా గుడ్ బై చెప్పేస్తానన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు కౌంట్‌డౌన్ పెట్టుకుని పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ఏళ్లను, నెలలను, రోజులను గంటలను కూడా లెక్కిన్నానన్నారు. తానా, ఆటాలు అంటూ ఫారెన్ ట్రిప్పులు వద్దని హెచ్చరించారు. ప్రజాప్రతినిధుల గ్రాఫ్ పెరుగుతుందా? తగ్గుతుందా? అనేది పరిశీలిస్తున్నానని చెప్పారు.

ఎంత పని చేశామనే అంశంతో పాటు ఎలా చేస్తున్నామనేది కూడా కీలకమని స్పష్టం చేశారు. పార్టీలోని ప్రతి ఒక్కరూ అదే తరహాలో ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. వారసులకు హ్యాండ్ హోల్డింగ్ ఇస్తాం కానీ దాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత వాళ్ల మీదే ఉంటుందని వివరించారు. ప్రభుత్వాల కొనసాగింపు అనేది చాలా ముఖ్యమని, వైకుంఠపాళి అభివృద్ధి వద్దని >>2




## ప్రజల్లో ఉండి సమస్యలు పరిష్కరించండి

### ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా 'తల్లికి వందనం' అమలు: మంత్రి లోకేష్

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న లోకేశ్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కష్టపడాలని సూచించారు. 151 సీట్లు 11 అయ్యాయంటే దానికి కారణం వారి అహంకారమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా తల్లికి వందనం అమలు చేశామని మంత్రి లోకేశ్ వెల్లడించారు. పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తేల్చిచెప్పారు.దేశం మొత్తం తిరిగినా, ప్రపంచం మొత్తం తిరిగినా తిరిగి వచ్చేది మనం పవిత్ర దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయానికేనని మంత్రి లోకేశ్ గుర్తుచేశారు. దేవాలయం లాంటి పార్టీ కార్యాలయంపై దాడిచేస్తే పట్టించుకోని పరిస్థితి ఆనాటి పాలనలో చూసామని ధ్వజమెత్తారు. పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను మరువద్దని నాయుకులనీ కోరుతున్నానని అలానే పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. మనం ఎక్కడ కూర్చోవాలో ప్రజలే నిర్ణయిస్తారని లోకేశ్ అభిప్రాయపడ్డారు. పార్టీ వ్యవస్థలో మహిళలను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

**డోర్ టూ డోర్ ప్రచారం**

అనుబంధ విభాగాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేశ్ తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలని అలానే జులై 5 నాటికి కమిటీలన్నింటినీ పూర్తి చేయాలని నేతలను ఆదేశించారు. సీనియర్లకు ఉన్న అనుభవం, యువతకు ఉన్న శక్తి రెండిం >>2



## పూరీ రథయాత్రలో తొక్కిసలాట

### ముగ్గురు మహిళలు మృతి, 50 మందికిపైగా గాయాలు

### తక్షణమే స్పందించిన సిఎం మోహన్‌చరణ్‌మాఝీ

### కలెక్టర్,ఎస్పీలపై బదలీ వేటు, డిసిపి, పోలీస్ కమాండెంట్‌ల సస్పెన్షన్

### మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలచొప్పన పరిహారం

**పూరి,జూన్ 29:** పూరీ జగన్నాథ రథయాత్రలో జరిగిన తొక్కిసలాట సందర్భంగా ముగ్గురు మృతిచెందడంతోపాటు 50 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. మృతిచెందిన ముగ్గురు కూడా మహిళలే కావడం గమనార్హం. వీరందరినీ జిల్లా ఆసుపత్రులకు తరలించారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉందని ఆసుపత్రిలోని వైద్యులు తెలిపారు. కాగా దుర్ఘటనపై ఒడిశా సిఎం మోహన్ చరణ్ మాఝి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. జగన్నాథ్ భక్తులందరికీ ప్రభుత్వం తరఫున క్షమాపణలు చెబుతున్నట్లు మాఝి ప్రకటించారు. ఈ భద్రతా నిర్లక్ష్యం క్షమించరానిదన్న ముఖ్యమంత్రి, బాధ్యులపై కఠిన చర్యలు >>2




## ఇక 8 గంటలు ముందే రిజర్వేషన్ చార్టులు!

### రైల్వేబోర్డు కీలక ప్రతిపాదనలు

**న్యూఢిల్లీ,జూన్ 29:** టికెట్ల రిజర్వేషన్లలో ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించేందుకు భారతీయ రైల్వేలు కీలకనిర్ణయాలు తీసుకుంటోంది. రైళ్ల బయలుదేరడానికి ఎనిమిదిగంటల ముందే రిజర్వేషన్ ఛార్టులను సిద్ధం చేయాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. అంటే మధ్యాహ్నం 2 గంటలకు బయలుదేరే రైలు రిజర్వేషన్ చార్టులు ముందు రోజు రాత్రి 9గంటలకు సిద్ధం చేయబోతున్నది. టికెట్ బుకింగ్‌ను సులభతరం చేయడానికి రైల్వేలు అనేక చర్యలు చేపడుతుందని పేర్కొంది. ప్రస్తుతం రిజర్వేషన్ ఛార్ట్ రైలు బయలుదేరడానికి నాలుగు గంటల ముందు తయారవుతున్నది. దాంతో ప్రయాణికుల్లో అనిశ్చితినెలకొంటున్నది. రైలు టికెట్ కన్ఫామ్ అవుతుందా లేదా అన్న ఆందోళనలు >>2

## పౌర సేవల్లో విశాఖ టాప్

### 74.4 శాతంతో ముందంజ

### అట్టడుగున 51.8 శాతంతో అనకాపల్లి

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** పౌర సేవలను మరింత ప్రభావవంతంగా ప్రజలకు చేరువ చేసేందుకు సేవాస్థాయి ఫలితాలను కొలిచే ఒక సరికొత్త వ్యవస్థను అమలులోకి తెచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్బన్ లోకల్ బాడీలు (యూఎల్బీలు) తొలుత కనీసం పది వేర్వేరు సేవా ప్రమాణాల ఆధారంగా ర్యాంకింగ్ చేయబడతాయి, ఆ ఫలితాల ఆధారంగా పనులు రూపొందించబడతాయి. రాష్ట్ర సగటు ర్యాంకింగ్ (100 స్కేలులో) 66.3 శాతంగా ఉండగా, విశాఖపట్నం జిల్లా 74.4 శాతంతో అగ్రస్థానంలో నిలిచింది, తరువాత ఎన్టీఆర్ 72.6 శాతంతో ఉంది.తిరుపతి (66.2 శాతం), గుంటూరు (64.9 శాతం), తూర్పు గోదావరి (64 శాతం), అనంతపురం (62 శాతం), వైఎస్ఆర్ కడప (61.7 శాతం), పల్నాడు (61.4 శాతం), అన్నమయ్య (60.4 శాతం) మరియు కర్నూలు (60.3 శాతం) సేవాస్థాయి ర్యాంకింగ్‌లలో ఇతర టాప్ పర్ఫార్మర్లుగా నిలిచాయి.అనకాపల్లి జిల్లా 51.8 శాతం స్కోర్‌తో చార్ట్‌లో అట్టడుగున ఉంది.యూఎల్బీలలో సేవల అందించడం నిర్ణీత కాలపరిమితుల ప్రకారం నెరవేరేలా రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ కొత్త వ్యవస్థను రూపొందించారు.సురేష్ కుమార్ నాయకత్వంలో పౌరుల ఆకాంక్షలను నెరవేర్చడానికి మరియు పట్టణ సమస్యలను పరిష్కరించడంలో మొట్టమొదటిసారిగా కేంద్రీకృత విధానాన్ని ఎంఎయూడీ శాఖ అవలంబిస్తోంది. యూఎల్బీలలో ప్రధాన సేవాస్థాయి సూచికలలో ఇంటింటికీ నీటి కనెక్షన్ల ద్వారా తాగునీటి సరఫరా, ఇంటింటికీ చెత్త సేకరణ, వ్యర్థాల ప్రాసెసింగ్, పాత వ్యర్థాల నిర్వహణ, మురుగునీటి శుద్ధి, వర్షపు నీటి కాలువల నిర్మాణం, పక్కా రోడ్లు, (ఎల్ఇడి) స్ట్రీట్ లైటింగ్, పట్టణ (మహిళా) స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆదాయం కలిగించే కార్యకలాపాలు మరియు మున్సిపల్,రెవెన్యూశాఖ ఉన్నాయి.పట్టణ సేవల సామర్థ్యాన్ని నిర్ధారించడంతో పాటు, ఈ సరికొత్త వ్యవస్థ ఉత్తమ ఫలితాలను సాధించడానికి మరియు వనరులను సరైన వినియోగానికి తోడ్పడుతుంది.ఈ కొత్త చొరవను మరియు ర్యాంకింగ్ విధానాన్ని అభినందించిన ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, సేవాస్థాయి సూచికల గురించి ఎమ్మెల్యేలకు, జిల్లా కలెక్టర్లకు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, మున్సిపల్ కార్పొరేషన్ల కార్పొరేటర్లతో పాటు మున్సిపాలిటీల చైర్‌పర్సన్లు, వైస్ చైర్‌పర్సన్లు, కౌన్సిలర్లకు పూర్తి అవగాహన




కల్పించాలని ఎంఏయూడీ శాఖ అధికారులను ఆదేశించారు. యూఎల్బీలలోని ఎన్నికైన ప్రతినిధులు, శాసనసభ్యులు మరియు జిల్లా కలెక్టర్లు ఈ దిశగా పనిచేసి, సేవాస్థాయి సూచికలకు అనుగుణంగా ఉన్న పనులుమాత్రమే చేపట్టేలా చూడాలని సిఎం కోరారు.ఎంఏయూడీ శాఖ ముఖ్య కార్యదర్శి నిర్ణయించిన కాలపరిమితులను ప్రశంసిస్తూ, ప్రతిపాదిత పనులన్నీ నిర్ణీత కాలపరిమితుల ప్రకారం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఎంఏయూడీ శాఖ ఇప్పుడు సేవల అందించడాన్ని మరియు అభివృద్ధి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించడానికి రియల్‌టైమ్ డాష్‌బోర్డ్‌ను అభివృద్ధి చేస్తోంది.ఎంఏయూడీ శాఖ రంగాల వారీ సేవల ఆధారంగా మొదటి దశ ర్యాంకింగ్ ప్రక్రియను పూర్తి చేసింది.

## కీలకదశకు 'కల్తీ నెయ్యి' దర్యాప్తు

### నివేదికలు 'సుప్రీం'కు అందజేత

### తేలనున్న ప్రధాన సూత్రధారులు



**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల వెంకన్న లడ్డూల తయారీలో కల్తీనెయ్యి పాపానికి కారకులను గుర్తించిన సిబిఐ సిట్ అధికారులు తదుపరి కీలకచర్యలకు సిద్ధమవుతోందనేది సమాచారం. ఇప్పటికే లోతుగా నకిలీనెయ్యి సరఫరాలో మూలాలు కదిలించి ప్రధాన పాత్రదారులందరినీ రిమాండ్‌కు తరలించింది. ఇప్పుడు సిబిఐ సిట్ అధికారులు అన్ని కోణాల్లో పూర్తిస్థాయిలో దర్యాప్తుచేపట్టి తయారుచేసిన నివేదికలను సుప్రీంకోర్టుకు సమర్పించారు. ఈ నివేదికల్లో అనేక సంచలన అంశాలు పొందుపరిచారు. ఈ >>2

## మూడు రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** భారత వాతావరణ విభాగం శుభవార్త చెప్పింది. ఎపితో సహా పలు రాష్ట్రాల్లో రానున్న మూడు రోజులు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అరేబియా సముద్రంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో శనివారం నాడు అల్పపీడనం ఏర్పడినట్లు తెలిపింది. మరోవైపు బంగాళాఖాతంలోనూ ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని చెప్పింది. దీని ప్రభావంతో ఇవాళ అల్పపీడనం ఏర్పడే అవకాశముందని వివరించింది. ఇది నెమ్మదిగా పశ్చిమవాయవ్య దిశగా వెళ్తూ గంగా పరివాహక పశ్చిమబెంగాల్, ఉత్తర ఒడిశా, ఝార్ఖండ్ వైపు కదలొచ్చని ఐఎండీ అంచనా వేసింది. వీటి ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో ఏపీలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ >>2



30-6pg2exHMNWJQE.qxd:30-6pg2exHMNWJQE.qxd 1/1/02 6:58 AM Page 1





ఆదివారం టిడిపి విస్తృత సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, మంత్రులు

# ఎమ్మెల్యేలకు గుడ్‌బై

>> సిఎం పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు కొనసాగితే అభివృద్ధి జరుగుతుందని, సుస్థిరపాలన ఉంటే రాష్ట్రం బాగుంటుందని స్పష్టం చేశారు. 11 ఏళ్లుగా కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే ఉందని, అందుకే దేశం అభివృద్ధి చెందుతుందని వివరించారు. 2019 ఎన్నికల్లో మనమే గెలిచి ఉంటే రాష్ట్రం అభివృద్ధిలో అగ్రభాగాన ఉండేదన్నారు. డబ్బులతో ఎన్నికల్లో గెలవలేమనే విషయం స్పష్టమైందని, అభివృద్ధితో ఆదర్శంగా రాజకీయాలు చేద్దామని నేతలకు దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వం తెచ్చిన బ్యాడ్ ఇమేజ్ పోగొట్టాలంటే చాలా సమయం పడుతుందని, కానీ టిడిపికి ఉన్న బ్రాండుతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారని చెప్పారు. ప్రజలు ఇచ్చిన 94 శాతం స్ట్రైక్ రేట్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత నేతలందరిపై ఉందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల్లో తృప్తి చూస్తూ భవిష్యత్తుపై భరోసా కల్పించాల్సిన బాధ్యత నాయకులపై ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఎన్నికల్లో గెలుపు కోసం నిర్మొహమాటంగా నిర్ణయాలు తీసుకున్నామని గుర్తుచేశారు. చేసిన మంచిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పుకోలేకపోవటం మనకున్న లోపమని నేతలకు చురకలంటించారు. 2014-19మధ్య అభివృద్ధి పరుగు పందెంలో చేసింది చెప్పుకోవటంలో విఫలమయ్యామని చెప్పారు. ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు చెప్పేందుకే జులై 2 నుంచి ఇంటింటికి సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం అని వివరించారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన దాదాపు 75 పథకాలు పునరుద్ధరించామని చెప్పారు. నేరస్థులను నేరస్థులుగానే చూస్తామని తప్పులు చేసిన వారు ప్రత్యర్థి పార్టీలో ఉంటే చర్యలు తీసుకోకూడదా అని సిఎం చంద్రబాబు ప్రశ్నించారు. జగన్ సత్తెనపల్లి పర్యటనలో ఏం జరిగిందో అందరూ చూశారని అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సిఎం చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి టీడీపీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, పరిశీలకులు హాజరయ్యారు. పనితీరు బాగాలేని వారికి మొహమాటం లేకుండా గుడ్ బై చెప్పేస్తానన్నారు. 2029 ఎన్నికలే తన టార్గెట్ అని సీఎం చంద్రబాబు అన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు కౌంట్‌డౌన్ పెట్టుకుని పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ఏళ్లను, నెలలను, రోజులను గంటలను కూడా లెక్కిన్నానన్నారు. తానా, ఆటాలు అంటూ ఫారెన్ ట్రిప్పులు వద్దని హెచ్చరించారు. ప్రజాప్రతినిధుల గ్రాఫ్ పెరుగుతుందా? తగ్గుతుందా? అనేది పరిశీలిస్తున్నానని చెప్పారు.

**పోలవరం ప్రాజెక్ట్ 2027 నాటికి పూర్తి**

ఎన్ని ఆర్థిక సమస్యలు ఉన్నా ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు సిఎం చంద్రబాబు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ టిడిపిపై విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ శ్రేణులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్న సిఎం, రాజధాని నిర్మాణం సహా అన్ని పనులనూ వేగం చేశామన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవటం ఎంత ముఖ్యమో వాటిని ప్రజలకు వివరించటం కూడా అంతే ముఖ్యమని సూచించారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేశామని రాష్ట్ర పునర్నిర్మాణం లక్ష్యంగా పనిచేస్తున్నామని వ్యాఖ్యానించారు. అమరావతి నగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దుతామని సీఎం చంద్రబాబు పునరుద్ఘాటించారు. ఈ నగరానికి అన్ని దిశలా రూ.లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయన్నారు.

**జగన్ దొంగాటలు చట్టం చూస్తూ ఊరుకోదు**

జగన్ కారు కింద పడి అతని పార్టీ కార్యకర్త మరణిస్తే. మానవత్వం లేకుండా వ్యవహరించారన్నారు. అతని అరాచకానికి పోలీసులు దగ్గర బలమైన సాక్ష్యాలున్నాయన్నారు. అయినప్పటికి అతనిలో ప్రశ్చాత్తాపం లేకుండా పోయిందన్నారు. ఎవరికైనా ప్రమాదం జరిగితే వారిని కాపాడి ఆస్పత్రికి పంపుతాము కానీ తన కారు కిందే కార్యకర్త పడిపోతే పక్కకు పడేసి వెళ్లిపోయారని మండిపడ్డారు. దీనికి సంబంధించిన ఆధారాలు లభ్యమైన తర్వాత కూడా సొంత మీడియా ఉందని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరామర్శల పేరుతో గంజాయి బ్యాచ్, రౌడీల వద్దకు వెళ్తారా అని మండిపడ్డారు. చేస్తున్న మంచి పనులతో పాటు, మారుతున్న రాజకీయాలను ప్రజలకు వివరించాలని సిఎం సూచించారు. వివేకా హత్యను ఎలా ఏమార్చారో ప్రజలకు చెప్పాలని, వివేకా హత్య విషయంలో ప్రజల్నే కాకుండా తనను కూడా ఏమార్చారని సిఎం విమర్శించారు. నేరం చేసిన వారు తప్పించుకోలేరన్నారు. ఏపీ మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు సమావేశంలో ప్రసంగించారు.



ఆదివారం లక్నోలో సమాజ్‌వాదిపార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌ను ఘనంగా సన్మానించిన దృశ్యం

# 8 గంటలు ముందే రిజర్వేషన్ చార్టులు!

>>వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలో ప్రయాణికుల్లో అనిశ్చితిని తొలగించేందుకు రైలు బయలుదేరే ఎనిమిది గంటల ముందే రిజర్వేషన్ ఛార్ట్‌ను సిద్ధం చేయాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. ఎలాంటి అంతరాయం కలుగకుండా దశలవారీగా దీన్ని అమలు చేయాలని బోర్డుకు సూచించారు. ఈ నిర్ణయంతో వెయిట్ లిస్ట్‌లో ఉన్న ప్రయాణికులపై కొంత వరకు అనిశ్చితి తగ్గుతుంది. వెయిటింగ్ లిస్ట్ స్టేటస్ మరింత ముందుగానే తెలియడంతో దూర ప్రాంతాలు.. శివారు ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులకు ప్రయోజన కరంగా ఉంటుందని రైల్వే భావిస్తున్నది. వెయిట్‌లిస్ట్ నిర్ధారించబడకపోతే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకునేందుకు మరింత సమయం ఉండనున్నది. కొత్త ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ (పిఆర్ఎస్) ద్వారా ఇప్పుడు నిమిషానికి 1.5 లక్షలకు పైగా టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చని రైల్వే బోర్డు తెలిపింది. దాంతో పాటు, జులై ఒకటి నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ నుంచి తత్కాల్ టికెట్ బుకింగ్‌కు సంబంధించి మార్పులు ఉంటాయి. ఇకపై అథెంటికేషన్ యూజర్స్ మాత్రమే తత్కాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. దాంతో పాటు జులై చివరి నుంచి తత్కాల్ టికెట్ బుకింగ్ కోసం వన్ టైమ్ పిన్ ఆధారిత వెరిఫికేషన్ జరుగనున్నది. ఈ ఆన్‌లైన్ అథంటికేషన్ ప్రక్రియలో యూజర్లు డిజి లాకర్ అకౌంట్ సహాయం తీసుకోవచ్చు. డిజిలాకర్, ఏదైనా ఇతర ప్రభుత్వ ఐడీలో సేవ్ చేయబడిన ఆధార్ కార్డ్ డేటాను ధృవీకరణ కోసం ఉపయోగించవచ్చని రైల్వేశాఖ పేర్కొంది.

# పూరీ రథయాత్రలో తొక్కిసలాట

>> తీసుకుంటామని హామీ ఇచ్చారు. భద్రతా వైఫల్యంపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షల పరిహారం ప్రకటించారు. పూరీ కలెక్టర్ సిద్ధార్థ్, ఎస్పీ బినిత్ అగర్వాల్‌ను బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు. వీరితో పాటు పూరీ డిసిపి బిష్ణు చరణ్ పాటి, పోలీస్ కమాండెంట్ అజయ్ పధిని సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. మరోవైపు పూరీ తొక్కిసలాట దుర్ఘటనపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే తీవ్రవిచారం వ్యక్తంచేశారు. ఈ ప్రమాదానికి పూర్తిగా నిర్లక్ష్యం, సరైన నిర్వహణ లేకపోవడంవల్లే జరిగిందని ఆరోపించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపిన ఆయన, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ ఘటనపైసమగ్ర దర్యాప్తు చేపట్టి కారణాలు తెలుసుకోవాలని సూచించారు. ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, క్షతగాత్రులకు సరైనసహాయం అందించాలని ఒడిశా ప్రభుత్వాన్ని కోరారు. ఈ తొక్కిసలాట ఘటనపై పూరీ రాజు గజపతి మహారాజ దివ్యసింగ్‌దేబ్ విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు చేయాలని ఒడిశా ప్రభుత్వాన్ని కోరారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా సరైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పూరీ జగన్నాథ్ రథయాత్రకు మరిన్ని ఏర్పాట్లుచేసి ఉండాల్సిందని కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అభిప్రాయ పడ్డారు. అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్లే తొక్కిసలాట చోటుచేసుకుందని భక్తులు ఆరోపించారు. అంబులెన్సులు కూడా అందుబాటులో ఉంచలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మరోవైపు ఈసారి రథయాత్ర ప్రారంభించడంలో ఆలస్యం జరగడంపై రాజకీయ వివాదం చెలరేగింది. మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ దీనిని భయంకరమైన గందరగోళంగా అభివర్ణించారు. సరైన సమయానికే రథాలు గుండీచా ఆలయానికి చేరుకున్నాయని బీజేపీ చెబుతోంది. 1977 నుంచి రథాలు ఎల్లప్పుడూ రెండో రోజునే గుండిచా ఆలయానికి చేరుకుంటాయని ఒడిశా న్యాయశాఖ మంత్రి హరిచందన్ పేర్కొన్నారు. బాధితులరక్షణకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని వివరించారు.

# పరిష్కరించండి

>> టినీ జోడించాల్సిన అవసరం ఉందని అన్నారు. సీనియర్లే 4 దశాబ్దాలు పార్టీని ముందుకు తీసుకెళ్లారని అదేవిధంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కూడా ఇంటింటికీ తీసుకెళ్లాలని దిశానిర్దేశం చేశారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలని సూచించారు. నెల రోజుల పాటు తూచా తప్పకుండా అందరం డోర్ టూ డోర్ ప్రచారం చేసి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి లోకేశ్ పిలుపునిచ్చారు.

## భారీ వర్ష సూచన

>> మోస్తరు వానలు పడే అవకాశముందని వెల్లడించింది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులు ఈరోజు వేటకు వెళ్లరాదని హెచ్చరించింది. వాతావరణ శాఖ తెలిపిన సమాచారాన్ని అనుసరించి ఆదివారం అర్ధరాత్రి నుంచి ఆంధ్రప్రదేశ్‌లో సోమవారం ఉదయం వరకు ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తర బంగాళాఖాతంలో కొత్తగా అల్పపీడనం ఏర్పడటం వల్ల ఏర్పడిన దిగువగాలుల కారణంగా హైదరాబాద్ ప్రాంతం మొదలుఅనేక జిల్లాల్లో, ముఖ్యంగా విజయవాడ, గుంటూరు, పల్నాడు, బాపట్ల, ఉత్తర ప్రకాశం, కృష్ణ, ఏలూరు, తూర్పు పశ్చిమ గోదావరి, కాకినాడలో కొన్ని ప్రాంతాలలో అర్ధరాత్రి నుండి వర్షం ప్రారంభం కానుంది.

# దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులకు సిఎం చంద్రబాబు విందు

### నేడు విజయవాడలో అమరావతి క్వాంటమ్ వ్యాలీ నేషనల్ వర్క్‌షాప్

**గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి, జూన్ 29:** అంతర్జాతీయ ఐటీ, బహుళజాతి కంపెనీల ప్రతినిధులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విందు ఇచ్చారు. అమరావతిలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీపై సోమవారం జరగనున్న నేషనల్ వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు వచ్చిన దిగ్గజ ఐటీ సంస్థల ప్రతినిధులకు సీఎం చంద్రబాబు తన నివాసంలో డిన్నర్ ఇచ్చారు. ఆయా కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీపై చర్చించారు. దేశంలోనే తొలిసారిగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సహకారంతో ఈ పార్కును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని సీఎం వివరించారు.

**సిఎం విందుకు హాజరైన ప్రముఖులు:**

సిఎం చంద్రబాబు ఇచ్చిన విందుకు హాజరైన ప్రముఖుల్లో గిడిళీ ప్రెసిడెంట్ అండ్ గ్లోబల్ హెడ్ వి. రాజన్న, మైక్రోసాఫ్ట్ ఇండియా ఎండీ రాజీవ్ కుమార్, ఏటీ అండ్ టీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ సిద్ధు, వార్నర్ బ్రదర్స్ ఇండియా ఇన్నోవేషన్ సెంటర్ హెడ్ మనీష్ వర్మ, భారత్ బయోటెక్ వ్యవస్థాపకురాలు సుచిత్రా కె. ఎల్లా, హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జె.బి.వి. రెడ్డి, రెడ్డీ ల్యాబ్స్ ఫణి మిత్ర, అస్ట్రా జెన్గా ఎండీ ప్రవీణ్ రావు, ఐబీఎం ఇండియా వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్, కేంద్ర శాస్త్రసాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శి అభయ్ కరాండికర్, కేంద్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ అజయ్ కుమార్ సూద్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు. వీరితో పాటు అమెజాన్, హెచ్‌సీఎల్, ఎల్ అండ్ టీ, ఐఐటీ మద్రాస్, తిరుపతి, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి సంస్థల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇవాళ డిన్నర్‌కు హాజరైన వారంతా సోమవారం విజయవాడలో జరగనున్న నేషనల్ క్వాంటం వర్క్ షాపులో పాల్గొననున్నారు.

# ఆర్బీఐ 'పసిడి కోశాగారం'

## ఓ డాక్యుమెంటరీ కోసం తొలిసారి ప్రదర్శించిన రిజర్వ్ బ్యాంక్

**ముంబయి,జూన్ 29:** రిజర్వుబ్యాంకు చరిత్రలోనే మొట్టమొదటిసారిగా తనవద్ద ఉన్న బంగారునిల్వలను ప్రదర్శించింది. పారదర్శకతను చాటిచెపుతున్న ఈనిల్వలను ప్రదర్శించడం వెనుక కూడా మరో కీలకమైన లక్ష్యం ఉంది. త్వరలోనే భారత రిజర్వుబ్యాంకుపై తీసిన డాక్యుమెంటరీ ఒకటి ఒటిటిల్లో ప్రసారానికి రానున్నది. ఆర్‌బిఐ అన్‌లాక్డ్ బియాండ్‌ది రూపీ అనేశీర్షికతో ఈ డాక్యుమెంటరీ జియో హాట్‌స్టార్‌లో ప్రసారానికి రానున్నది. ఐదుభాగాలుగా ఉన్న ఈ డాక్యుమెంటరీ రిజర్వుబ్యాంకు సంక్లిష్టమైన విభాగాలతోపాటు పనితీరును కూడా వివరిస్తుంది. రిజర్వుబ్యాంకు 90వ వార్షికోత్సవం సందర్భంగా ఈ డాక్యుమెంటరీని ప్రదర్శించాలని నిర్ణయించారు. ఇందుకోసం ఆర్‌బిఐ ముందు తనవద్ద ఉన్న పసిడి ఖజానాను ప్రదర్శనకు పెట్టింది. ఒక్కొక్కటి 12.5 కిలోల బరువున్న బంగారు ఇటుకలను కూడా ప్రదర్శనలో ఉంచింది. ఒక్కొక్కటి కోట్లాది రూపాయల విలువ ఉంటుందని అంచనా. మొత్తం రిజర్వుబ్యాంకు వద్ద ఇప్పటివరకూ 870 టన్నుల బంగారునిల్వలున్నట్లు తేలింది. దేశాలు ఆర్థికంగా పతనం అయినపుడు లేదా వృద్ధిలోకి వస్తున్నపుడు, అలాగే ఆర్థిక వ్యవస్థల్లో హెచ్చుతగ్గులున్నపుడు కూడా బగారం విలువల్లో మాత్రం ఎలాంటి మార్పులుండవు. చెల్లింపుల సమతుల్యత సందర్భంగా 1991లో భారత్‌లో సంక్షోభం ఎదురయినపుడు తనవద్ద ఉన్న బంగారం నిల్వల్లో కొంతమొత్తం విదేశాల్లో తాకట్టుపెట్టింది. అప్పటినుంచి భారత్ ఆర్థిక వ్యవస్థల్లో సమస్యలు,సంక్షోభాలు ఎదురయినపుడు వినియోగించేందుకు వీలుగా బంగారం నిల్వలను పెంచుకుంటూ వచ్చింది. తాజా గణాంకాలప్రకారం రిజర్వుబ్యాంకు వద్ద ఉన్న బంగారం నిల్వలు 850 కోట్ల డాలర్ల విలువైనవని తేలింది. ఇన్వెస్టర్ల నమ్మకాన్ని పరిరక్షించడానికి, విదేశీ కరెన్సీ స్థిరత్వంకోసం ఈ నిల్వలు ప్రయోజనకారి అవుతాయని ఆర్‌బిఐ చెపుతోంది. ఇక డాక్యుమెంటరీ పరంగాచూస్తే చిత్రాన్ని చాక్‌బోర్డ్ ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించింది. ఆర్‌బిఐ 90యేళ్ల ప్రయాణంపై పూర్తి వివరణాత్మకంగా ఉంటుందని అంచనా. ఆర్‌బిఐకి ఈకేంద్రాలు మధ్యప్రదేశ్ లోని దేవాస్, మహారాష్ట్రలోని నాసిక్, పశ్చిమబెంగాల్‌లోని సల్బోని, కర్ణాటకలోని మైసూరుల్లో సెక్యూరిటీపేపర్, ఇంకు, ఇతర ఉత్పత్తుల తయారీ కేంద్రాలతో పాటు భద్రపరిచే వనరులున్నాయి. ప్రస్తుతం భారత కరెన్సీ పూర్తిగా మేడిన్‌ఇండియాలోనే రూపొందుతోంది. దీన్నిబట్టిచూస్తే రిజర్వుబ్యాంకు పూర్తి స్వయం స్వావలంబనతో నడుస్తున్నట్లు తేలింది. ఆర్‌బిఐ నోట్లు కూడా మొత్తం 50కిపైగా సెక్యూరిటీ ఫీచర్లతో ఉంటున్నాయి. వీటిలో అనేకం పైకి కనిపించవు. అందువల్లనే నకిలీఓట్లను సులభంగా గుర్తించగలుగుతున్నాం.

# డైట్ ఛార్జీల పెంపునకు కృషి

### -బిసి సంక్షేమ మంత్రి సవిత

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే డైట్ ఛార్జీల పెంపునకు కృషి చేస్తానని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తాజా ఆహారాన్ని మాత్రమే అందించాలని స్పష్టంచేశారు. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ఏడాది పూర్తి చేసుకున్నందుకు మంత్రి సవితను రాష్ట్ర బీసీ వసతి గృహ సంక్షేమాధికారుల సంఘ ప్రతినిధులు ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైందని, ఇప్పటికే ప్రభుత్వం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్లు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిందని తెలిపారు. వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని, తాజా ఆహారం, మరిగించి చల్లార్చిన నీరు మాత్రమే అందించాలని స్పష్టంచేశారు. విద్యార్థులకు జలుబు, తలనొప్పి, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే, తక్షణమే అందుబాటులో ఉన్న వైద్యులతో వైద్య సేవలందించాలన్నారు. హాస్టళ్లలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. డైట్ ఛార్జీల పెంపు విషయమై ఇప్పటికే సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లామన్నారు. బీసీ హాస్టళ్లకు మాత్రమే కాకుండా సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల హాస్టళ్లకు సంబంధించి డైట్ ఛార్జీలపైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే డైట్ ఛార్జీల పెంపు విషయమై నిర్ణయం వెలువడే అవకాశముందన్నారు. నాలుగో తరగతి ఉద్యోగాలు, హెచ్ డబ్ల్యూవోల ఖాళీ పోస్టుల భర్తీ, ఏబీసీ డబ్ల్యూవోల పదోన్నతల అంశాలను కూడా సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతానన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా హాస్టళ్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొరన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిధులు కేటాయిస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని తెలిపారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రి సవితకు రాష్ట్ర బీసీ వసతి గృహ సంక్షేమాధికారుల సంఘ ప్రతినిధులు అందజేశారు.

## మొదటిభార్యకు విడాకులు ఇవ్వకుండానే రెండోవివాహం

### ఉత్తరాఖండ్ బిజెపి మాజీ ఎమ్మెల్యేపై ఆరేళ్ల బహిష్కరణ వేటు

**డెహ్రాడూన్,జూన్ 29:** బిజెపి మాజీ ఎమ్మెల్యే రెండో వివాహం చేసుకున్నారు. మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే మరో మహిళను పెళ్లాడారు. దీంతో బహుభార్యత్వానికి వ్యతిరేకంగా అమలుచేసిన యూనిఫాం సివిల్ కోడ్‌ను ఆయన ఉల్లంఘించడంపై బిజెపి ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీనుంచి ఆయనను బహిష్కరించింది. బిజెపి పాలిత ఉత్తరాఖండ్‌లో ఈసంఘటన జరిగింది. హరిద్వార్‌లోని జ్వాలాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సురేష్ రాథోడ్ రెండో పెళ్లి చేసుకున్నారు.

సహారాన్‌పూర్‌కు చెందిన నటి ఊర్మిళా సనావర్‌ను తన రెండవ భార్యగా ఆయన పరిచయంచేశారు. అయితే మొదటి భార్యకు విడాకులు ఇవ్వకుండానే బిజెపి నేత సురేష్ రాథోడ్ రెండో పెళ్లి చేసుకోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి.

# 'కల్తీ నెయ్యి' దర్యాప్తు

>>నివేదికలను సుప్రీంకోర్టు ధర్మాసనం పరిశీలించి తదుపరి వెలువడించే ఆదేశాల మేరకు సిట్ ముందుకుకదలనుందనేది తెలుస్తోంది. నకిలీనెయ్యి పాపంలో తమిళనాడు ఏఆర్ డెయిరీ ఎండి రాజశేఖరన్, నెయ్యిసరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌లోని పరాగ్‌డెయిరీ,ప్రీమియర్ అగ్రిఫుడ్స్,అల్ఫామిల్క్‌ఫుడ్స్, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు ఆశిశ్‌అగర్వాల్, విపిన్‌జైన్, పొమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డా, తోబాటు టిటిడి ఉద్యోగులు, డెయిరీల సిబ్బంది మొత్తం 15మందిని సిట్ అధికారులు ప్రధాన నిందితులను అరెస్టుచేసేసింది. ఇప్పుడు అసలు టెండర్లు పిలవడం, ఆ తరువాత ఎలాంటి అర్హత లేకున్నా బోలేబాబాడెయిరీకి నెయ్యిసరఫరాకు అనుమతించడం వంటివాటిల్లో ప్రధాన సూత్రధారులు ఎవరనేది తేల్చనుంది. పవిత్రమైన లడ్డూలను కలుషితంచేసిన పాపంలో రానున్న రోజుల్లో ఎవరిని విచారణ చేయనున్నారనేది ఇప్పుడు ఆసక్తికరమైన చర్చ మొదలైంది. ఈ కేసులో క్లైమాక్స్‌లో శిక్ష ఎవరికి పడనుందనేది కూడా త్వరలోనే వీడిపోనుంది. తిరుమలకు 2019 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరా అంశాలు ఇప్పుడు విస్తుగొల్పుతున్నాయి. సుప్రీంకోర్టు వెలువడించే ఆదేశాల మేరకు నకిలీనెయ్యి సరఫరా కేసు విచారణలో కీలక పరిణామాలు చోటుచేసుకోనున్నాయనేది తెలుస్తోంది.

## వారం - వర్జ్యం

తేది : 30-06-2025, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
పంచమి ఉ.9.27
మఖ ఉ.7.22
వర్జ్యం మ.3.53-సా.5.35
దు.మ.12.38-1.30, 2) మ.3.15-సా.4.07
శుభసమయం : ఉ.5.15-6.00
రాహుకాలం - ఉ.7.30-9.00

## వారాఫలం

**మేషం :** జీవితభాగస్వామితో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు. వాహనసౌఖ్యం.

**వృషభం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. సాంకేతిక విద్యలపట్ల ఆసక్తిచూపుతారు.

**మిథునం:** మాటల చాతుర్యంతో ఎదుటివారిని ఆకట్టుకుని ఎంతటిపనినైనా సాధిస్తారు.

**కర్కాటకం:** పూర్వపు మిత్రుల నుండి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకొంటారు. వస్తుసేకరణ.

**సింహం:** కొత్త కార్యక్రమాలు ప్రారంభిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి.

**కన్య :** ఆస్తి వివాదాలు ఎదురై చికాకులుపెడతాయి. ఆర్థిక పరిస్థితి కొంతవరకు అనుకూలం.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు. ఉద్యోగులు పదోన్నతి అవకాశాలు పొందుతారు.

**వృశ్చికం:** సంఘంలో కీర్తిప్రతిష్ఠలు పెరుగు తాయి. అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. మాటకు విలువ పెరుగుతుంది.

**మకరం:** ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా వుండును. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**కుంభం:** కళాకారులకు, సాంకేతిక నిపుణులకు ఆర్థిక ప్రయోజనాలు అందుతాయి. ప్రయాణాలు.

**మీనం :** మిత్రుల కష్టాలను కూడా మీవిగా భావించి కష్టపడతారు. పోటీ పరీక్షలలో విజయం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎపిలో 10 జాతీయ రహదారులకు మహర్దశ

### 988 కిలోమీటర్ల మేర విస్తరించేందుకు సిద్ధం కానున్న ప్రతిపాదనలు

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పది జాతీయ రహదారులు అభివృద్ధిపై ఎన్‌హెచ్‌ఐ ప్రత్యేక దృష్టిపెట్టింది. దీంతో ఈ రహదారలు విస్తరణ వేగవంతం కానున్నది. రోడ్లపై వాహన రద్దీతో పాటు ముమ్ముందు మరింత ట్రాఫిక్ పెరిగే అవకాశం ఉందని గుర్తించడంతో వాటి విస్తరణపై కేంద్రం దృష్టిపెట్టింది. ఆయా జాతీయ రహదారులను 988 కిలోమీటర్ల మేర విస్తరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించింది. వాహన రద్దీని దృష్టిలో పెట్టుకొని రాష్ట్రంలోని పది జాతీయ రహదారులకు విస్తరణ దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఆయా జాతీయ రహదారుల్లో 988 కిలోమీటర్ల మేర విస్తరించేందుకు వీలుగా సాధ్యాసాధ్యాల నివేదిక, డీపీఆర్ రూపొందించేలా కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. తాజాగా ప్రకటించిన 2025- 2026 వార్షిక ప్రణాళికలో ఈ రహదారులను కేంద్ర ప్రభుత్వం చేర్చింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా అధికారులు డీపీఆర్‌లు సిద్ధం చేసి పంపిస్తే, వాటికి ఆమోదం లభించనుంది. కావలి, కలిగిరి పట్టణాల వద్ద 20 కిలోమీటర్ల మేర బైపాస్‌లు నిర్మిస్తారు. కావలి వద్ద చెన్నైకోల్‌కతా హైవేలో బైపాస్ ఉండగా, కావలికి మరోవైపు దుత్తలూరు నుంచి వచ్చే హైవే 165ఎన్‌హెచ్ సైతం బైపాస్ నిర్మించనున్నారు. దీనివల్ల కావలికి రింగ్ రోడ్డు అందుబాటులోకి వచ్చినట్లు అవుతుంది.

కత్తిపూడి నుంచి ఒంగోలు, రాజమహేంద్రవరం నుంచి రామచంద్రపురం జాతీయ రహదారుల విస్తరణ కోసం డీపీఆర్ తయారీకి సలహా సంస్థల ఎంపికకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. ఏపీ, కర్ణాటక సరిహద్దు నుంచి కదిరి, ముదిగుబ్బ మీదుగా అనంతపురం వరకు 86 కిలోమీటర్లు 4 వరుసలుగా విస్తరిస్తారు. ఇందులో కదిరి, ముదిగుబ్బల వద్ద బైపాస్‌లు కూడా ఉన్నాయి. పలమనేరు నుంచి కుప్పం మీదుగా తమిళనాడులోని కృష్ణగిరి సరిహద్దు వరకు 97 కిలోమీటర్ల దూరాన్ని నాలుగు వరుసలుగా చేయనున్నారు. గుత్తి నుంచి తాడిపత్రి, ముద్దనూరు నుంచి జమ్మలమడుగు వరకు మొత్తం 69 కిలోమీటర్లు 4 వరుసలుగా విస్తరిస్తారు. అనంతపురం నుంచి కళ్యాణదుర్గం వరకు 52 కిలోమీటర్లు 4 వరుసలుగా చేస్తారు. రాజమహేంద్రవరం నుంచి రంపచోడవరం మధ్య 3 చోట్ల 24 కిలోమీటర్లు, విశాఖపట్నం రాయ్‌పూర్ మార్గంలో 13 కిలోమీటర్లు పది మీటర్ల వెడల్పుతో రెండు వరుసలుగా విస్తరించనున్నారు. కత్తిపూడి నుంచి ఒంగోలు వరకు 380 కిలోమీటర్ల 216ని నాలుగు వరుసలుగా విస్తరించనున్నారు. ఇందులో కత్తిపూడి నుంచి కాకినాడ వరకు 27 కిలోమీటర్లు ఇప్పటికే నాలుగు వరుసలుగా ఉంది. దీనిని ఆరు వరుసలు చేయనున్నారు. మిగిలిన భాగం ప్రస్తుతం రెండు వరుసలు ఉండగా నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. కర్నూలు నుంచి నంద్యాల, కడప, రాయచోటి, పీలేరు, చిత్తూరు మీదుగా తమిళనాడులోని రాణీపేట వరకు ఉన్న ఎన్‌హెచ్40ని కడప నుంచి చిత్తూరు జిల్లాలోని రంగంపేట క్రాస్ వరకు 148 కిలోమీటర్లు 4 వరుసలుగా విస్తరించనున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలోని కొడికొండ చెక్‌పోస్ట్ నుంచి సిర వరకు 99 కిలోమీటర్లు 4వరుసలు చేస్తారు. ఏపీ, కర్ణాటక సరిహద్దు నుంచి కదిరి, ముదిగుబ్బ మీదుగా అనంతపురం వరకు 86 కిలోమీటర్లు 4 వరుసలుగా విస్తరిస్తారు. ఇందులో కదిరి, ముదిగుబ్బల వద్ద బైపాస్‌లు కూడా ఉన్నాయి. వీటిలో పలమనేరు నుంచి కుప్పం మీదుగా తమిళనాడులోని కృష్ణగిరి సరిహద్దు వరకు 97 కిలోమీటర్ల దూరాన్ని నాలుగు వరుసలుగా చేయనున్నారు. మొత్తంగా 988 కిలోమీటర్ల విస్తరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసేలా మోర్త్ వార్షిక ప్రణాళికలో పేర్కొనగా ఇందులో 931 కిలోమీటర్లు నాలుగు వరుసల విస్తరణ ప్రాజెక్టులే ఉన్నాయి,ఇక విజయవాడమచిలీపట్నం జాతీయ రహదారి65ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ కార్యాచరణ ఆరంభించింది. నేషనల్ హైవేలను నౌకాశ్రయాలకు అనుసంధానం చేసే ప్రాజెక్టులో భాగంగా ఈ రహదారిని మచిలీపట్నం పోర్టు వరకూ విస్తరిస్తారు. ఇందుకోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేస్తున్నారు. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు జాతీయ రహదారి 63 కిలోమీటర్ల మేర ఉంది. ఇందులో అమరావతి అవుటర్ రింగ్ రోడ్డు కంకిపాడు ఉయ్యూరు మధ్య చలివేంద్రపాలెం దగ్గరలో క్రాస్ అవుతుంది. అక్కడి నుంచి మచిలీపట్నం వరకు 44 కిలోమీటర్ మేర ప్రస్తుతం ఉన్న నాలుగు వరుసల మార్గాన్ని 6 వరుసలుగా విస్తరిస్తారు. మచిలీపట్నం వద్ద ఒంగోలుకత్తిపూడి నేషనల్ హైవే రెండు వరుసలుతో ఉంది. ఇందులో మాచవరం రైస్‌మిల్లు వరకు 4 కిలోమీటర్లు నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. మాచవరం రైస్ మిల్లు వద్ద నుంచి పోర్టుకు 3.7 కిలోమీటర్లను నాలుగు వరుసలతో కొత్తగా రహదారిని నిర్మిస్తారు. వీటిలో ఆరు వరుసలుగా విస్తరించనున్న 44 కిలో మీటర్లతో పాటు 3.7 కిలో మీటర్లు మేర నాలుగు వరుసల హైవే నిర్మాణాన్ని ఎన్‌హెచ్‌ఎ చేపడుతుంది. ఒంగోలుకత్తిపూడి హైవేలో 4 కిలోమీటర్ల మేర విస్తరించే పనులను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ పర్యవేక్షిస్తుంది. మొత్తంగా ఈ రహదారికి చెందిన తయారీ బాధ్యత చైతన్య, ఎంఎస్ పార్క్ జేవీ సంస్థకు అప్పగించారు. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఉన్న హైవేలో ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతం నుంచి మాత్రమే రహదారిని విస్తరించనున్నారు. విజయవాడ బెంజ్ సర్కిల్ నుంచి పోరంకి, పెనమలూరు జంక్షన్, కంకిపాడు మీదుగా చలివేంద్రపాలెం వరకు 19 కిలోమీటర్ల మేర ఉన్న మార్గాన్ని 6 వరుసలుగా విస్తరించడంపై ఇంకా స్పష్టత లేదు. విజయవాడ పరిధిలోనే వాహన రద్దీ ఈ పరిధిలోనే ఎక్కువగా ఉంటుంది.

30-6Pg3exHMNWJQE.qxdo/p:30-6Pg3exHMNWJQE.qxd 1/1/02 7:06 AM Page 1



## తిరుమల సమాచారం




# వారాంతంతో మళ్లీ తిరుమల కిటకిట

## కిలో మీటర్లు బారులు తీరిన భక్తులు

**తిరుమల,జూన్ 29 ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు ముగిసిన తరువాత జూన్‌నెలాఖరులో వారాంతం కావడంతో ఆదివారం కూడా కలియుగవైకుంఠం తిరుమ ల భక్తజనసంద్రంగా మారింది. వరుసగా రెండు రోజులు సెలవులు శని ,ఆదివారాలు రావడంతో ఏడుకొండల స్వామి దర్శనానికి భక్తులు రెండురోజులుగా భారీగా కొండపైకి చేరారు. ఆదివారం ఉదయా నికే వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లలోని 61 కంపా ర్టుమెంట్లు నిండిపోయి భక్తులు వెలుపల నారా యణగిరి ఉద్యానవనాల్లోని షెడ్ల వరకు క్యూ లైన్లలో బారులుతీరారు. దీంతో స్వామివారి సర్వదర్శనానికి ఆదివారం మధ్యాహ్నానికి 18 గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనానికి ఆరుగంటలపైగానే భక్తులు నిరీక్షిస్తు న్నారు. సాయంత్రం 6గంటల వరకు 51వేల మంది భక్తులకు మహాలఘు దర్శనం చేయిం చారు.ఇంకా 20వేలమంది భక్తులు పైగానే అర్థ రాత్రివరకు దర్శనం చేసుకునే వీలుందని టిటిడి వర్గాలు తెలిపాయి.క్యూలైన్లలో భక్తులకు శ్రీవారి సేవకులు అన్నప్రసాదాలు, పాలు,మజ్జిగ నిరం తరాయంగా పంపిణీ చేస్తున్నారు. కాగా శనివా రం రాత్రివరకు 90,051మంది భక్తులకు మహా లఘులో దర్శనం చేయించారు. కానుకల ద్వారా 2.90కోట్ల ఆదాయం చేకూరింది. మరో వారం రోజులు రద్దీ ఇలాగే కొనసాగే అవకాశం ఉంది.

# టిటిడి ఎస్వీవిద్యాదాన ట్రస్ట్‌కు రూ.51లక్షలు విరాళం



**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి నిర్వహిస్తున్న పలు పథకాలు, ట్రస్ట్‌లకు దాతలు తమవంతు విరాళాలందిస్తున్నారు. ఆదివారం మధ్యాహ్నం తమిళనాడు చెన్నై టివిఎస్ క్యాపిటల్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎస్వీ విద్యాదానట్రస్ట్‌కు 51,00,001 రూపాయలు విరాళం చెక్కురూపంలో అందించారు.ఈ భారీ విరాళాన్ని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి కి టివిఎస్ క్యాపిటల్ ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ సిఎండి గోపాల్ శ్రీనివా సన్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా దాతను అభినందించారు.

# జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద కారులో మంటలు

## సకాలంలో స్పందించడంతో తప్పిన ప్రమాదం



**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వేంకటేశ్వ రస్వామి దర్శనం కోసం కర్నాటక నుండి వచ్చిన భక్తులు కారులో మంటలు వ్యాపించాయి. కారు డ్రైవర్ సకాలంలో గమనించి భక్తులను క్రిందకు దించేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. అక్కడే ఉన్న సెక్యూరిటీ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు సకాలంలో స్పందించడంతో మంటలను అదుపు చేశారు. ఆదివారం సాయంత్రం తిరుమలలోని జిఎన్‌సి టోల్‌గేట్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. కర్నాటక కోలారు గుడిపల్లికి చెందిన టిజి సుదర్శన్ కుటుంబంతో కలసి తిరుమలకు కారులో వచ్చారు. కారు టోల్‌గేట్‌కు రాగానే ఒక్కసారిగా మంటలు,పొగలు వ్యాపించాయి. దీన్ని గమనించిన అతను వెంటనే కుటుంబ సభ్యులను క్రిందకు దించేయడంతో మంటలు వ్యాపించాయి. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగ లేదు. అక్కడే ఉన్న ట్రాఫిక్ పోలీసులు వెంటనే మంటలను అదుపుచేసే ప్రయత్నం చేశారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటల్ని ఆర్పివేశారు.దీంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. వందలకిలోమీటర్లు ప్రయాణిం చడంవల్లే ఘాట్‌లో ఇంజిన్‌వేడిగా మారి పొగలు వ్యాపించాయని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.

# శక్తిపీఠంలో టిటిడి ఛైర్మన్ నాయుడు

## పూజాకైంకర్యాలు, అన్నదానంపై సంతృప్తి



**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** వారాహి అమ్మవారి నవరాత్రి పూజల్లో భాగంగా ఆది వారం ఉదయం తిరుపతికి సమీపంలో రామ చంద్రాపురం మండలం రాయలచెరువురోడ్డులోని శక్తిపీఠం పాతాళ శ్వేత వారాహిక్షేత్రాన్ని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా మరకత శక్తికాళీదేవి, మరకత సిద్దేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శక్తిపీఠా ధీశ్వరి మాతాజీ రమ్యానందభారతిస్వామిని మర్యాదపూర్వకంగా ఛైర్మన్ నాయుడు కలు సుకున్నారు.వారాహి అమ్మవారి నవరాత్రుల్లో భాగంగా శక్తిపీఠాన్ని సందర్శించి పీఠంలో చాలా మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని అభినం దించారు. అంతేగాక పీఠంలో పూజా కార్యక్ర మాలు, అన్నదానం చాలా బాగా చేస్తున్నారని చెప్పారు. ఈ పీఠాన్ని సందర్శిస్తే కష్టాలు తీరు తాయనే విశ్వాసంతో భక్తులు చాలామంది వస్తు న్నారని ఆయన విశ్వాసం వెలిబుచ్చారు. అంత కుముందు శక్తిపీఠం చేరుకున్న ఛైర్మన్ బిఆర్ నాయుడుకు పీఠం నిర్వాహకులు మర్యాదపూ ర్వకంగా స్వాగతం పలికారు. ఛైర్మన్ నాయు డును సత్కరించి వైదేహిమాలను సమర్పిం చారు.పుస్తకం,ప్రసాదాన్నిఛైర్మన్‌కు అందించారు.

# శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి

## టాటా సంస్థ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్



**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొం డల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలని దేవుని ప్రార్ధించినట్లు టాటా సంస్థ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్ తెలి పారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వాగతం పలికారు. చంద్రశేఖరన్‌శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# రెండుతెలుగురాష్ట్రాలు ఆర్థికంగా అభివృద్ధిచెందాలి

## తెలంగాణ ఆర్థికసంఘం ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య



**తిరుమల,జూన్29ప్రభాతవార్తప్రతినిధి:** ఆర్థికంగా, సామాజికంగా, అభివృద్ధి పరంగా రెండు తెలుగురాష్ట్రాలు కలసి పనిచేయాలని, ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని దేవదేవుడ్ని వేడుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఆర్థికసంఘం ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య తెలిపారు. అన్ని సంక్షేమ పథకాలు అమలుచేసేలా శ్రీవారి శక్తిని ప్రసాదించాలని కోరుకున్నానన్నారు. దేశంలోనే రెండు తెలుగురాష్ట్రాలు అన్ని విధాలా అభివృద్ధిచెందాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో ఆయన శ్రీవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

# శ్రీవారి దర్శనం పై చర్చిస్తా: టిజి ఆర్టీసి ఎండి సజ్జనార్



**తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతి నిధి:** తెలం గాణ,ఆంధ్రప్రదేశ్ ప్రజలు సంతోషంగా ఉం డాలని, తెలంగాణ ఆర్టీసి ప్రయాణీకులకు టిటిడి దర్శన సౌకర్యం కల్పించే విషయంపై చర్చి స్తానని టిఎస్‌ఆర్‌టిసి ఎండి సజ్జనార్ తెలి పారు.ఇప్పటికే కొత్త విధానంలో టిఎస్ ఆర్టీసి శ్రీవారి దర్శనం కల్పించే అంశం పరిశీలనలో ఉందన్నారు. ఆది వారం ఉదయం ఆయన శ్రీవారిని దర్శిం చుకు న్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పెద్దారెడ్డికి ఒక చట్టం.. జేసికి ఒక చట్టమా!

## హైకోర్టు ఉత్తర్వులు అమలు చేయకుంటే ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తాం..

## వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి



ఆదివారం కేతిరెడ్డి పెద్దారెడ్డితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, జూన్ 29 ప్రభాతవార్త బ్యూరో:** అనం తపురం జిల్లాలోని మాజీ ఎమ్మెల్యే తాడిపత్రి పెద్దారెడ్డికి భద్రత కల్పించి తాడిపత్రిలో ఉండేలా చూడాలంటూ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను జిల్లాపోలీసు యంత్రాంగం అమలు చేయకుంటే పెద్ద ఎత్తున వైసిపి ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం ఎదుట ధర్నా చేపడుతామని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆదివారం తాడిపత్రిలోని తన నివాసా నికి వెళ్లగా పోలీసులు తాడిపత్రిలో ఉండేందుకు లేదంటూ పోలీసులు బలవంతంగా అనంతపు రంలోని నివాసానికి తరలించారు. విషయం తెలుసుకున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజా నాథ్, మాజీ ఎంపి తలారి రంగయ్యలు నగరం లోని కేతిరెడ్డి నివాసానికి వెళ్లి జరిగిన ఘటనలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన జరగడం లేదని, ఆటవిక రాజ్యం ఏలుతోందని విమర్శించారు. గత ఏడాది కాలంగా తాడిపత్రిలోని తన నివాసానికి వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ప్రయత్నం చేస్తున్నా పోలీసులు రానివ్వకపోవ డంతో రెండు నెలల క్రితం హై కోర్టు నుంచి ఉత్తర్వులు సైతం తీసుకొచ్చారన్నారు. హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలంటూ జిల్లా ఎస్పీని తాము కలిసి కోరినప్పటికీ వేరువేరు కారణాలను చూపుతూ ఉత్తర్వులను అమలు చేయడం లేద న్నారు. గతంలో ఎన్నికల సమయంలో పెద్దారెడ్డి తోపాటు జేసి ప్రభాకర్‌రెడడ్డి తాడిపత్రిలో ఉండ కూడదంటూ హైకోర్టు చేసిన ఆదేశాలను ఎన్నికల తర్వాత పోలీసులు ఉల్లంఘించారని, పెద్దారెడ్డికి ఒకరూల్, జేసి ప్రభాకర్‌రెడ్డికి ఒక రూల్ అమలు చేస్తారా అని ఆయన ప్రశ్నించారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏడాది కూటమి పాలనపై రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా కార్యకర్తలతో చర్చించేందుకు పెద్దారెడ్డి ఆదివారం తాడిపత్రిలోని తన నివాసానికి వెళ్లగా పోలీసు యంత్రాంగం అక్కడి నుంచి బలవంతంగా తీసుకురావడం, ఇదేం ప్రజాస్వామ్యమని ఆయన ప్రశ్నించారు. తాడిపత్రిలో జేసి ప్రభాకర్‌రెడ్డి శాసించినదే పోలీసులు అమలు చేస్తున్నారని విమర్శించారు. హైకోర్టు ఉత్తర్వులు ఉల్లంఘనపై మళ్లీ హైకోర్టుకు వెళ్తామని, అప్పుడు ఆపే శక్తి మీకు ఉందా అని ప్రశ్నించారు. జేసి ప్రభా కర్‌రెడ్డి తనను తాడిపత్రికి రమ్మని ప్రగల్బాలు పలుకుతారని, తీరా తానువెళ్తే పోలీసులతో తన ను అడ్డుకుంటున్నాడని విమర్శించారు. నేను రాజకీయం కోసం ఎందాకైనా వెళ్తానని, నీ చేత నైంది నువ్వుచెయ్..నా చేతనైంది నేను చేస్తానని, నీ శక్తి ఏందో నాకు తెలుసు, నా శక్తి ఏందో నీకు తెలుసునని హెచ్చరించారు. ఈ సందర్భంగా పలువురునేతలు పెద్దారెడ్డి నివాసానికి చేరుకో వడంతో సందడిగా మారింది.

# నకిలీ ఇ స్టాంపు సూత్రధారి ఎర్రప్ప

## ఎమ్మెల్యే సురేంద్రబాబు, ఎస్ఆర్సి ఇన్ఫ్రాకు క్లీన్‌చిట్

## రబ్బర్ స్టాంపులు, రెవెన్యూ నకిలీ సర్టిఫికెట్లు లేవని నిర్ధారణ

## ఈ వ్యవహారంలో రాష్ట్రస్థాయిలో వీర పాండ్యన్ విచారణ



ఎంఎల్ఏ అమిలినేని సురేంద్ర బాబు, ఎర్రెప్ప అలియాస్ మీ సేవ బాబు

**అనంతపురం, జూన్ 29, ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో బయటపడ్డ నకిలీ ఈ స్టాంపుల వ్యవహారంలో సూత్రధారిగా ఎర్రప్ప అలియాస్ మీ సేవ బాబు నిర్ధారణ అయింది. నకిలీ ఈ స్టాంపులు కేసులో స్థానిక టిడిపి, వైసీపీ నేతలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్నప్పటికీ ఈ స్కాంలో రెండు పార్టీల నేతల హస్తం లేదని, కర్త క్రియ , కర్మ అంతా కళ్యాణ్ దుర్గం లో మీసేవ నిర్వహిస్తున్న ఎర్రప్ప అలియాస్ మీసేవ బాబు దే అని అధికారులు తేల్చేశారు. పెద్ద ఎత్తున మీసేవ బాబు సంబంధించిన ఏజెన్సీ వద్ద ఈ స్టాంపులు కొనుగోలు చేసిన ప్రముఖ నిర్మాణ సంస్థ ఎస్ఆర్సి ఇన్ఫ్రా డెవలపర్స్ లిమిటెడ్ ఏ లాంటి అవినీతికి పాల్పడలేదని, పక్కాగా ఆన్లైన్లో ఏజెన్సీ వారికి డబ్బులు చెల్లించే ఈ స్టాంప్స్ తీసుకున్నారని , అవినీతిలో వారు పాత్ర లేదని అధికారులు నిర్ధారించడం గమనించదగ్గ విషయం. తమ అవసరాల కోసం కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కు చెందిన ఎస్సార్సీ ఇన్ఫ్రా డెవలపర్స్ లిమిటెడ్ వారు ఈ స్టాంపుల కోసం మీసేవ బాబుకు సంబంధించిన ఏజెన్సీకి 32 లక్షల రూపాయలను వివిధ బ్యాంకుల ద్వారా ఆన్లైన్లో చెల్లించింది. అయితే ఈ మొత్తంలో ఈస్టాంపుల కోసం మీసేవ నిర్వాహకుడు ప్రభుత్వానికి రూ.6.58 లక్షలే చెల్లించి ఎస్ ఆర్ ఇన్ ఫ్రాకు మీ సేవ నిర్వాహకుడు రూ.25.48 లక్షలు మోసం చేశారు. నూరు రూపాయల ఈ స్టాంపులను లక్ష రూపాయల ఈ స్టాంపులుగా కంప్యూటర్లో టాంపరింగ్ చేసి చూస్తే ఒరిజినల్ ఈ స్టాంపులు ఉన్నట్లు మీసేవ బాబు చేసి వాటిని ఎస్సార్ శ్రీ ఇన్ఫ్రా వారికి ఇస్తూ వచ్చారు. అవి ఒరిజినల్ ఈ స్టాంపులు మాదిరిగానే ఉండడంతో సహజంగానే తెలుసుకోలేక వాటిని వినియో గిస్తూ వచ్చారు. ఎర్రప్ప అలియాస్ మీసేవ బాబు ఇప్పటివరకు 15,413 ఈస్టాంపులు విక్రయిస్తే అందులో 438 ఈ స్టాంపులను ఎస్ ఆర్ సి వారు కొనుగోలు చేసినట్లు వాటిలో 25.50 లక్షల మోసం జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ స్టాంపులతో సంబంధం ఉన్న ఏజెన్సీలు, బ్యాంకులు, ఇతర సంస్థల నుంచి పోలీస్ అధికారులు సమాచారాన్ని అడిగినట్లు తెలుస్తోంది. నకిలీ ఈ స్టాంపుల వ్యవహారంలో బోయ ఎర్రప్ప అలియాస్ మీసేవ బాబు తోపాటు ఆయన సతీమణి కట్ట భార్గవి, కురుబ మోహన్ బాబు, భువనేశ్వరులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రెండు కంప్యూటర్లు, లాప్టాప్, మూడు సీపీయులు, మూడు మానిటర్లు, మూడు ఫోన్లు, ఏడు వినియోగించిన స్టాంపులు, 88 ఖాళీ ఈ స్టాంపులను పోలీస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఇది ఇలా ఉండగా కళ్యాణ్ దుర్గం లో బయటపడ్డ నకిలీ ఈ స్టాంపులు వ్యవహారంలో ఎస్ఆర్సి ఇన్ఫ్రా దేవల పర్స్ లిమిటెడ్ సంస్థ ఎండి యశ్వంత్ స్పందిస్తూ ఈ విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా దర్యాప్తు చేయాల్సి ఉందని, ఇతర చోట్ల కూడా ఇలా నకిలీ ఈ స్టాంపుల ముఠాలు ఈ అవకా శం ఉందని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రాష్ట్ర స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఈజీగా ఉన్న ఐఎఎస్ అధికారి వీర పాండ్యన్ కూడా స్పం దిస్తూ అన్ని జిల్లాల్లో తగు చర్యలు తీసుకోవాలని , నకిలీ ఈ స్టాం పులు ఎక్కడైనా సృష్టించారో తనిఖీలు చేయాలని ఆదేశించినట్లు సమాచారం.

# రాష్ట్ర వ్యాప్తంగా జనభా పెంపుపై సర్వే

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా జనభా పెంపు అంశంపై పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో సర్వే నిర్వహిస్తోంది. నూతన జనాభా విధానంపై ప్రజల అభిప్రా యాలను తెలుసుకోవడం ఈ సర్వే లక్ష్యంగా ప్రభుత్వం చెబుతోంది. రాష్ట్రంలో పునరుత్పత్తి జరగాల్సి న అవశ్యకత గురించి ఏపీ సీఎం చంద్రబాబు చెబుతున్నారు.మానవ వనరులు అభివృద్ధి వలన వినూత్న ఆవిష్కరణలకు అవకా శాలుంటాయని ఆయన చెబుతున్నారు.దేశంలో యుపి,బీహార్‌లో జనభా పునరుత్పత్తి పెరుగు తుందని ఆయన వెల్లడించారు.ఈ క్రమంలో జనభా పెంపు అంశంపై ఏపీ ప్రభుత్వం ఒక విధానాన్ని రూపొందించి అందుకు అనుగుణంగా ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తోంది.ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ఈ సర్వే ప్రారంభమైంది కూడా! సర్వేలో భాగంగా రూపొందించిన ఎనిమిది ప్రశ్నల్లో ఏ విధమైన ప్రభుత్వ మద్దతు ప్రజలను ఎక్కువ మంది పిల్లల్ని కనడానికి ప్రోత్సహి స్తుంది అన్న ప్రశ్న కూడా ఒకటి. ఆర్థికసాయంతో పాటు రాయితీలు ఇవ్వడం, ప్రసూతి వైద్య,శిశు సంరక్షణ సేవలను అభివృద్ధి చేయడం, నాణ్యమైన విద్యను అందుబాటులో ఉంచడం, ఆరోగ్యనిపుణులు, డాక్టర్ల చేత క్రమం తప్పకుం డా కౌన్సిలింగ్ నిర్వహించడం, ప్రభుత్వ నుండి ఎటువంటి సాయం అవసరం లేదు అన్న జవాబులు ఇచ్చి వాటిలోంచి ఎదో ఒకటి ఎన్నుకో వాలని సర్వేలో పాల్గొంటున్న వారిని ప్రభుత్వం కోరుతోంది. ఇతరత్రా ఏవైనా సాయం కావా లన్నా తెలపాలని పేర్కొంది. ప్రభుత్వ సిబ్బందే ఈ తరహా ప్రశ్నలు అడగడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారుతోంది.కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉండాలన్నది కూడా మరో ప్రశ్న. దీనిని నేరుగా అడగకుండా రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఎంతమంది పిల్లలుం డాలని మీరు భావిస్తున్నారని ప్రభుత్వం అడిగింది. ఒకరు, ఇద్దరు, ఇద్దరి కన్నా ఎక్కువ అన్న జవాబులను ఇచ్చి, వాటిలో ఒక దానిని ఎంచుకోవాలని సూచించింది.

## అడ్వకేట్స్ స్పెషల్ ట్రైనింగ్ అకాడెమీకి టంగుటూరి ప్రకాశం పేరుపెట్టాలి: ఎపి స్టేట్ బార్ కౌన్సిల్ విజ్ఞప్తి

**విజయవాడ,జూల్29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో అడ్వకేట్స్ స్పెషల్ ట్రైనింగ్ అకాడమీని ఏర్పాటు చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల స్టేట్ బార్ కౌన్సిల్ హర్షం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించింది. ఏర్పాటు చేయబోయే న్యాయవాదుల ప్రత్యేక శిక్షణ అకాడమీకి ప్రముఖ న్యాయవాది, సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర తొలి సిఎం, ఆంధ్రకేసరి దివంగత టంగుటూరి ప్రకాశం పంతులు పేరు పెట్టాలని రాష్ట్రానికి విజ్ఞప్తి చేసింది.రాష్ట్ర బార్ కౌన్సిల్ ఛైర్మన్ ఎన్ ద్వారకనాథరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశం ఆ మేరకు ఏకగ్రీవ తీర్మానం చేసింది. న్యాయవాదుల అకాడమీకి ప్రకాశం పంతులు స్పెషల్ ట్రైనింగ్ అకాడమీ ఫర్ అడ్వకేట్స్ పేరు పెట్టాలని కోరింది. లేనిపక్షంలో తెలుగు రాష్ట్రాల నుంచి సుప్రీంకోర్టుకు తొలిప్రధాన న్యాయమూర్తిగా చేసిన జస్టిస్ కోకా సుబ్బారావు పేరునైనా పెట్టాలంది. ప్రకాశం లేదా కోకా ఇద్దరిలో ఒకరి పేరు పెట్టాలని సమావేశం విజ్ఞప్తి చేసింది.

## ప్రసాద్ సూరికి సిఎం చంద్రబాబు అభినందనలు

**విజయవాడ, జూన్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:** పేద మత్స్యకార కుటుంబంలో పుట్టి సాహిత్యంపై మక్కువతో రాసిన రెండో నవలకే ప్రతిష్టాత్మక కేంద్ర సాహిత్య యువ పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందదాయకం. ఇంతటి అద్భుత ప్రతిభ కనబరిచిన ప్రసాద్ సూరి కి అభినందనలు. సముద్రపు లోతు చూసే మత్స్యకారులకు మనిషి జీవితపు ఎత్తుపల్లాలు చూడడం కష్టమేమీ కాదు అని నిరూపించిన ప్రసాద్ సూరి రానున్న రోజుల్లో సాహిత్యపు శిఖరం తాకాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. రాష్ట్రానికి తను జన్మించిన జాతికి ఎనలేని ప్రతిష్ట తెచ్చిపెట్టిన ప్రసాద్ సూరికి మరొక్క మారు శుభాభినందనలు తెలిపారు.

## కమల్ హాసన్‌కు అభినందనలు తెలిపిన డిసిఎం పవన్

**విజయవాడ, జూన్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:** విఖ్యాత నటుడు,ఎంపీ కమల్ హాసన్‌కు హృదయపూర్వక ఏపీ డిప్యూటీసీఎం పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు."ఎక్స్ 'న మాధ్యమంలో పవన్ చేసిన ట్వీట్‌లో ఆయన కెరీర్‌లో లెక్కకు మిక్కిలి వైవిధ్యమైన పాత్రలు ధరించి సినీ అభిమానులతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకున్న దిగ్గజ భారతీయ నటుడు కమల్‌హాసన్‌కు అరుదైన గౌరవం దక్కింది.

## టీచర్ వీరకుమారి మృతి పట్ల మంత్రి డా.డోలా దిగ్భ్రాంతి

**విజయవాడ, జూన్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:** రోడ్డ ప్రమాదంలో మృతి చెందిన గురుకులం పార్ట్‌టైం టీచర్ వీర కుమారి మృతిపట్ల రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా బాలవీరాంజనేయస్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. కృష్ణాజిల్లా బల్లిపర్రు డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పార్ట్‌టైం టీచర్ వీరకుమారి నిన్న పాఠశాలనుంచి తిరిగిఇంటికి వెళ్తుండగా రోడ్డుప్రమాదంలో మృతి చెందింది. ఎ.పి ఎస్‌డబ్ల్యూ ఆర్ఐఎస్ నుంచి ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆమె కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

# నాందేడ్-తిరుపతిల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, జూన్ 29,ప్రభాతవార్త:** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ తెలుగు రాష్ట్రాల మీదుగా నాందేడ్-తిరు పతి- నాందేడ్‌ల మధ్య రెండు వేర్వేరు ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపు తున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. నాందేడ్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07189ఎక్స్‌ప్రెస్ జూలై 4నుంచి 25వరకు ప్రతి శుక్రవారం సాయంత్రం 4.30గంటలకు బయలుదేరి శనివారం మధ్యాహ్నం 12.30గంటలకు తిరుపతి చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07190ఎక్స్‌ప్రెస్ జూలై 5నుంచి 26వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం తిరుపతి నుంచి 2.20గంటలకు బయలుదేరి ఆదివారం ఉద యం 9.30గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో ముద్ఖేడ్,ధర్మాబాద్, బాసర,నిజామాబాద్, కామారెడ్డి, మెడ్చల్, చర్ల పల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడు గురాళ్ల, నెమళ్లపూడి, రొంపిచర్ల, వినుకొండ, దొనకొండ, మార్కాపురం, కంభం, గిద్దలూరు, దిగువమెట్ట, నంద్యాల,జమ్ముల మడుగు, ఎర్రగుంట్ల, కడప,నందలూరు, రాజంపేట, కోడూరు, రేణిగుంట స్టేషన్‌లలో నిలుస్తాయి. అలాగే నాందేడ్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07015 మరో సర్వీసు జూలై 5నుంచి 26వరకు ప్రతి శనివారం సాయంత్రం 4.50గంటలకు బయలుదేరి తిరుపతికి ఆదివారం ఉదయం 10.10గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి నాందేడ్ వెళ్లే నెంబర్ 07016సర్వీసు జూలై 6నుంచి 27 వరకు తిరుపతి నుంచి ప్రతి ఆదివారం సాయంత్రం 4.40గంటలకు బయలుదేరి సోమ వారం మధ్యాహ్నం 1.15గంటలకు నాందేడ్ చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు ముద్ఖేడ్,బాసర,నిజామాబాద్,కామారెడ్డి,మెడ్చల్ ,మల్కాజిగిరి,కాచిగూడ,ఉందానగర్,షాద్‌నగర్, జడ్చర్ల,మహబూబ్‌నగర్,వనపర్తి,గద్వాల,కర్నూ లు,డోన్,గుత్తి,ఎర్రగుంట్ల,కడప,ఒంటిమిట్ట,రాజ ంపేట,రేణిగుంట స్టేషన్లలో నిలుస్తాయి.

# జూలై 4 నుంచి న్యూ పిడుగురాళ్ల శావల్యాపురం మధ్య పాసింజర్ రైలు

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని అమరావతి పరిధిలో కీలకమైన నడికుడి - శ్రీకాళహస్తి రైల్వే ప్రాజెక్టు మార్గంలో ఇకపై న్యూ పిడుగురాళ్ల శావల్యాపురం మధ్య పాసింజర్ రైలు అందుబాటులోకి వస్తుంది.ఈ రెండు స్టేషన్ల మధ్య సుదీర్ఘకాల ఎదురు చూపుల అనంతరం తొలిసారి ప్రయాణికుల రైలు పరుగులు పెట్టనుంది. ఈ రైలు మార్గం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు గూడ్స్ రైళ్లను మాత్రమే నడుపుతున్నారు.జులై 4వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ప్రతి శుక్రవారం మహారాష్ట్ర నాందేడ్‌లో సాయంత్రం 4.30 గంటలకు బయలుదేరే ప్రత్యేక రైలు (07189) పల్నాడు జిల్లాలో నడికుడికి రాత్రి 12.05, పిడుగురాళ్లకి రాత్రి 12.30, నెమలపురికి రాత్రి 01.00, రొంపిచర్లకి రాత్రి 01.25, వినుకొండకు 02.00 గంటలకు చేరుతుంది. మార్కాపురం, దొనకొండ, కంభం, నంద్యాల మీదుగా తిరుపతికి శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు రైలు వెళ్తుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07190) తిరుపతిలో జులై 5వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 2.20 గంటలకు బయలుదేరి వినుకొండకు రాత్రి 10.05కు, రొంపిచర్ల 10.25కు, నెమలిపురి 10.35కు, పిడుగురాళ్ల 10.45కు, నడికుడి 11.00కి, నాందేడ్‌కు ఆదివారం ఉదయం 09.30 గంటలకు చేరుకుంటుందని రైల్వే అధికారులు వెల్లడించారు.

ADITYA BIRLA CAPITAL
FINANCE

Regd Office: Indian Rayon Compound, Veraval, Gujarat - 362 266 | (T) +91-22-6723 9101 | (Toll free) 1800 270 7000 |
CIN: L64920GJ2007PLC058890 | www.adityabirlacapital.com

నోటీసు

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో https://abcf.financial/fraudawareness అందుబాటులో ఉన్న క్రింది లింక్ https://www.adityabirlacapital.com/లో పేర్కొన్న రుణగ్రహీతలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతున్నది.

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లిమిటెడ్ ("ఎబిసిఎల్") (గతంలో ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ ("ఎబిఎఫ్ఎల్") నిర్వహించిన దర్యాప్తులో, పైన ఉన్న లింక్‌లో పేర్లు ప్రస్తావించబడిన రుణగ్రహీతలైన మీరు, రుణం పొందే ఉద్దేశ్యంతో తప్పుడు మరియు కల్పిత పత్రాలను ఉపయోగించి ఎబిసిఎల్ నుండి వ్యక్తిగత రుణం పొందేటప్పుడు మోసం చేశారని వెలుగులోకి వచ్చింది.

రుణగ్రహీతలుగా మీరు అనుసరించే, మీరు అమలు చేసే ఈ కార్యనిర్వహణ విధానం మా ప్రామాణిక నిబంధనలు మరియు షరతులను ఉల్లంఘిస్తుంది మరియు ఆర్థిక లావాదేవీలకు సంబంధించి వర్తించే చట్టాలు మరియు నిబంధనలను కూడా ఉల్లంఘిస్తుంది.

అందువల్ల, పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని, ఎబిసిఎల్ వెబ్‌సైట్ యొక్క హైపర్‌లింక్‌లో పేర్కొన్న రుణగ్రహీతలు, ఈ నోటీసు అందిన 21 రోజుల్లోపు, ఆర్‌బిఐ మాస్టర్ డైరెక్షన్స్ ఆన్ ఫ్రాడ్ రిస్క్ మేనేజ్‌మెంట్ ఇన్ నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీలు (NBFCలు) (హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలతో సహా) ప్రకారం, డాక్యుమెంటరీ ప్రూఫ్‌తో కూడిన వ్రాతపూర్వక వివరణను అందించాలని కోరుతున్నాము. తేదీ 15.07.2024 నంబరు RBI/DOS/2024-25/120 DOS. CO. FMG. SEC. నం.7/23.04.001/2024-25.

నిర్ణీత సమయ వ్యవధిలోపు మీరు ఈ నోటీసుకు ప్రతిస్పందించడంలో విఫలమైతే, మీకు సరైన వివరణ లేదని మేము భావిస్తాము మరియు మీకు వ్యతిరేకంగా అవసరమైన చట్టపరమైన చర్యలను ప్రారంభించడంలో మేము ముందుకు వెళ్తాము, ఇందులో చట్ట అమలు అధికారుల ముందు అధికారిక ఫిర్యాదును దాఖలు చేయడం మరియు మీ ఖాతా మోసపూర్వకమైనదని ప్రకటిస్తామని తెలియపరుస్తున్నాము.

చట్టపరమైన పరిణామాలను నివారించడానికి దయచేసి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించండి.

ఆదిత్య బిర్లా క్యాపిటల్ లి. తరపున
సంతకం/-
సంతకం చేయడానికి అధీకృతం చేయబడిన వారు

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్
ప్రచురించే తేదీ : 30 జూన్ 2025

30-6Pg6exHMNWJQE.qxdo/p:30-6Pg6exHMNWJQE.qxd 1/1/02 7:37 AM Page 1



## 10న తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల మెగా సమావేశం

**విజయవాడ, జూన్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగాసమావేశాన్ని జులై 10న నిర్వహించనున్నట్లు ఇంటర్మీడియట్ విద్యా శాఖ డైరెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. విద్యార్థుల అకాడమిక్ ప్రోగ్రెస్ తెలుసుకునేందుకు ఈ సమావేశం ఉపయోగపడుతుందని, హోలిస్టిక్ ప్రోగ్రెస్ తెలుసుకునేందుకు ఈ సమావేశం ఉపయోగపడుతుందని, హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను అందించాలని సూచించారు.

## వంశీకి ముందస్తు బెయిల్‌పై సుప్రీంలో ప్రభుత్వం అప్పీల్

**విజయవాడ, జూన్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:** గనుల అక్రమ తవ్వకాలకు పాల్పడి ప్రభుత్వ ఖజానాకు రూ.195 కోట్ల నష్టం చేసిన కేసులో నిందితుడు, వైకాంగ్రెస్‌పార్టీ నేత మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ముందస్తు బెయిలు మంజూరుచేస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై సుప్రీంకోర్టులో అప్పీల్ దాఖలు చేయాలని రాష్ట్రప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన న్యాయనిపుణులతో చర్చించిన మీదట ఈ దిశలో తక్షణం చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టులోని రాష్ట్రప్రభుత్వం అడ్వొకేట్ ఆన్ రికార్డ్ కార్యాలయ ప్రత్యేక అధికారిని ఆదేశించింది. రాష్ట్ర హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్ తదనుగుణంగా ఉత్తర్వులు జారీచేశారు. వైకాంగ్రెస్‌పార్టీ హయాంలో గన్నవరం నియోజకవర్గం పరిధిలోని బాపులపాడు, గన్నవరం విజయవాడ గ్రామీణ మండలాల పరిధిలో వల్లభనేని వంశీ ఆయన అనుచరులు గనులను కొల్లగొట్టి ప్రభుత్వ ఖజానాకు రూ.195 కోట్లకు పైగా నష్టంకలిగించారంటూ కృష్ణా జిల్లా గనులశాఖ అధికారి పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఫోర్జరీ పత్రాలు సృష్టించి సహజ వనరులను దోచుకున్నారని పేర్కొన్నారు. ఈ ఫిర్యాదు ఆధారంగా గన్నవరం పోలీసులు వంశీ తదితరులపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం వంశీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ ఏడాది మే 29న ఈ పిటిషన్‌పై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.హరినాథ్ విచారణ జరిపారు. వంశీకి ముందస్తు బెయిలు మంజూరుచేశారు. హైకోర్టు ఉత్తర్వులపై రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్రప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ వేయాలని నిర్ణయించింది.

## బదలీల నుంచి సచివాలయాల ఉద్యోగులకు మినహాయింపు

**విజయవాడ, జూన్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వర్ణాంధ్ర-2047 లో భాగంగా జిల్లా, నియోజకవర్గస్థాయి విజన్ కార్యాచరణ ప్రణాళికల తయారీలో భాగస్వాములైన గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగులను బదిలీల నుంచి మినహాయిస్తూ గ్రామ వార్డు సచివాలయాల శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు ఉద్యోగులు ఆన్ డ్యూటీ విధానంలో కార్యాచరణ ప్రణాళికల తయారీలో భాగస్వాములయ్యారు. వీరిని బదిలీ చేయడం ద్వారా పనులకు అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు వీరి బదిలీలలను మినహాయించారు. గ్రామ వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలలు పారదర్శ కంగా నిర్వహించడంలేదని కొన్ని జిల్లాల్లో ఉద్యోగులు కౌన్సెలింగ్ ప్రక్రియను బహిష్కరించినట్లు సమాచారం. ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకోకుండా అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆందోళనవ్యక్తంచేశారు. ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలకు ప్రాధాన్యమిస్తున్న కారణంగా అర్హులైన ఉద్యోగులకు బదిలీల్లో అన్యాయం జరుగుతోందని ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు.

## విద్యుదుత్పత్తి కేంద్రాలకు రాయితీ నిబంధనల సడలింపు!

**విజయవాడ, జూన్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:** వ్యర్థాలతో విద్యుత్తు ఉత్పత్తి చేసే కేంద్రాలకు అందించే రాయితీ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం సవరించింది. ఇదివరకు 80% విద్యుదుత్పత్తి సామర్థ్యం అందుకున్న కేంద్రాలకు మాత్రమే ఆర్థిక సాయం అందించేవారు. ఇప్పుడు 50శాతానికి పైగాఉత్పత్తి సామర్థ్యాన్ని అందుకున్న ప్లాంట్లకూ నిష్పత్తి ఆధారంగా రాయితీ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్ర పునరుత్పాదక ఇంధన శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. సవరించిన నిబంధనల ప్రాకారం కేంద్ర ఆర్థిక సాయాన్ని రెండు దశల్లో విడుదల చేస్తారు. ప్రాజెక్టు పనితీరు ఆధారంగా మొత్తంగారాయితీలో 50% మొత్తాన్ని రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలినుంచి నిర్వహణ ధ్రువపత్రం అందుకున్న వెంటనే విడుదల చేస్తారు. మిగిలిన మొత్తాన్ని ఆ విద్యుత్తు కేంద్రం 80% ఉత్పత్తి సామర్థ్యం చేసుకున్న తర్వాత ఇస్తారు.ఉత్పత్తి సామర్థ్యం 50%లోపు ఉంటే మాత్రం ఈ సాయం అందదు. 80% ఉత్పత్తి స్థాయిని చేరుకోకపోయినా అది ఎంత శాతం ఉత్పత్తి చేస్తోందో దాని ప్రకారమే కేంద్ర సాయాన్ని చెల్లిస్తారు.

## గ్రంథాలయాలకు పునర్జీవనం, ప్రగతికి సోపానం

### ఎపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్

### మూతపడుతున్న గ్రంథాలయాలను పునరుద్ధరించిన నాయకుడు మధుసూదనరాజు

**విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రంథాలయాలకు పునర్జీవనం, ప్రగతికి సోపానమని ఎపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్అన్నారు. గ్రంథాలయాల సంస్థ సంచాలకులు మధుసూధనరాజు ఉద్యోగ పదవీ లైలా గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ కళ్ళేపల్లి మధుసూదనరాజు గ్రంథాలయాల పురోభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారన్నారు. ఆ కృషిలో నన్ను కూడా భాగస్వామ్యుణ్ని చేయడం నాకెంతో




మధుసూదన్ పదవి విరమణ సభలో ప్రసంగిస్తున్న ఎపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్

విరమణ కార్యక్రమంలో ఎపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.సాధారణ ఉద్యోగి విరమణకీ, ఒక నాయకుడి ఉద్యోగ విరమణకీ ఎంతో వ్యత్యాసం వుంటుందన్నారు ఏపీ ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్. ఆదివారం విద్యాధరపురంలోని ఎస్. కన్వెన్షన్ హాలులో డా కళ్ళేపల్లి మధుసూదనరాజు ఉద్యోగ పదవీ విరమణ సందర్భంగా ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యాసాగర్ మాట్లాడుతూ గ్రంథాలయ శాఖలో చిరు ఉద్యోగిగా జీవితాన్ని ప్రారంభించిన మధుసూదనరాజు అంచెలంచెలుగా ఎదిగి గ్రంథాలయ ఉద్యోగుల సంఘానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పని చేయడం అసాధారణ విషయమన్నారు. మధుసూదనరాజుతో మూడు దశాబ్దాల అనుబంధముందన్నారు. నేను జిల్లా నాయకుడిగా పని చేసిన ఇన్నాళ్ళూ నాతో నడిచి, ఇప్పుడు నేను ఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించగానే ఆయన పదవీ విరమణ చేయడం నాకు ఎంతో నష్టంగా భావిస్తున్నానన్నారు. మరో అతిథి ఆనందాన్ని కలిగించిందన్నారు. మరో అతిథి డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేయడమే కాకుండా ప్రభుత్వంతో చర్చించి మూతపడుతున్న స్థితిలో వున్న గ్రంథాలయాలను కూడా పునరుద్ధరించిన నాయకుడు మధుసూదనరాజు అని అన్నారు. కార్యక్రమంలో కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ ఛైర్మన్ బండారు హనుమంతరావు, హీరో శోభన్బాబు మేనల్లుడు వేగి రాజా, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్ డీడీ పీర్ అహ్మద్, ఆంధ్రప్రదేశ్ జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం, ఉమ్మడి కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం, రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల పెన్షనర్స్ అసోసియేషన్, స్టేట్ వైడ్ శోభన్ సిండికేట్ నాయకులు, వివిధ జిల్లా గ్రంథాలయ సంస్థల నాయకులు, హీరో శోభన్ బాబు అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అనంతరం మధుసూదనరాజు శ్రీమతి పార్వతి దంపతుల్ని ఘనంగా సత్కరించారు.

## మత్స్య, ఆక్వారంగ అభివృద్ధికి నిధి

### ఎన్ఎఫ్‌డీబీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ బీకే బెహారా

**విజయవాడ, జూన్ 29 ప్రభాతవార్త ప్రతినిధి:** మత్స్య ఆక్వా మౌలిక సౌకర్యాల అభివృద్ధి నిధి ఉపయోగించుకుని హ్యాచరీలు ,ఫీడ్‌మిల్స్, ప్రాసెసింగ్ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవచ్చని జాతీయ మత్స్య అభివృద్ధి బోర్డు చీఫ్ ఎగ్జిక్యూటివ్ బీకే బెహరా తెలిపారు. కొత్త ప్రాజెక్టులతోపాటు విస్తరణకు సంబంధించి తీసుకునే రుణాలపై 3% వడ్డీ రాయితీ ఉంటుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ మత్స్య విశ్వవిద్యాలయం , మత్స్య అభివృద్ధి బోర్డు ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆక్వా రంగంలో మౌలిక సౌకర్యాల అభివృద్ధి నిధి ద్వారా ప్రాజెక్టుల ఏర్పాటు క్రెడిట్ గ్యారంటీ స్కీమ్స్‌పై చర్చించారు. జాతీయ సహకార అభివృద్ధి సంస్థ ద్వారా మత్స్య రంగంలో మౌలిక వసతుల కల్పనకు నిదులు సమకూరుస్తున్నామని ఎన్‌సీడీసీ ప్రాంతీయ డైరెక్టర్ గోస్వామి వివరించారు. సమావేశంలో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ మత్స్యశాఖ కమిషనర్ రాంశంకర్ నాయక్, మత్స్య విశ్వవిద్యాలయ ఓఎస్‌డీ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దారెడ్డి రాకను ఆక్షేపించిన పోలీసులు

### గుట్టు చప్పుడు కాకుండా తాడిపత్రి నివాసానికి చేరుకున్న పెద్దారెడ్డి

### జె.సి నివాసానికి పెద్దఎత్తున చేరుకున్న టిడిపి శ్రేణులు

### ప్రస్తుత పరిస్థితుల్లో రక్షణ కల్పించలేం పోలీసులు స్పష్టీకరణ



పెద్దారెడ్డిని పోలీసులు తరలిస్తున్న దృశ్యం, పెద్దారెడ్డి ఇంటి వైపు వెళుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, జూన్ 29 ప్రభాతవార్త:** తాడిపత్రి పట్టణంలో శనివారం నుండి చిన్నపాటి ఆందోళన పరిస్థితులు నెలకొన్నాయి. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి భగత్‌సింగ్‌నగర్‌లోని సొంత ఇంటి నిర్మాణ విషయంలో నిబంధనలను అతిక్రమించారని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం విదితమే. ఈ విషయమై జె.సి ప్రభాకర్‌రెడ్డి పలుమార్లు పాత్రికేయుల సమావేశాల్లో ప్రసారా మాధ్యమాలు వేదికగా గట్టిగా ఆరోపిస్తూ వస్తున్నారు. ఎట్టకేలకు శనివారం ఉదయం పోలీస్ బందోబస్తు మధ్య మున్సిపల్, రెవిన్యూ అధికారులు ఇంటి కొలతలు నిర్వహించి మార్కింగ్ వేశారు. దీంతో పట్టణంలో పెద్దారెడ్డి ఇంటి నిర్మాణంలోని ఆక్రమణలను తొలగిస్తున్నారన్న వార్త పట్టణంలో చర్చనీయాం శంగా మారింది. కొలతలు నిర్వహించిన శనివారం, మరుసటి రోజు ఆదివారం కావడంతో పెద్దారెడ్డి కోర్టును ఆశ్రయించే అవకాశం లేకపోయింది. ఈ నేపథ్యంలో ఈ పరిస్థితిని అడ్డు కునేందుకు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఆదివారం ఉదయం నివాసానికి చేరు కున్న పెద్దారెడ్డి ఇంట్లో తిష్ట వేసుకుని కూర్చు న్నారు. విషయం తెలుసుకున్న వైసిపి శ్రేణులు కొంతమంది పెద్దారెడ్డి నివాసానికి చేరుకున్నారు. ఉలిక్కిపడ్డ పోలీసు యంత్రాంగం ఒక్కసారిగా అప్రమత్తమై బృందాలుగా విడిపోయి జె.సి నివాసం వద్దకు, కళాశాల క్రీడా మైదానంలో మరి కొంతమంది, పెద్దారెడ్డి నివాసం వద్దకు చేరుకొని గట్టి బందోబస్తు నిర్వహించారు. ఇరువు వర్గాలకు చెందిన కార్యకర్తలు గుమి కూడకుండా చూశారు. అప్పటికే విషయం తెలుసుకున్న టిడిపి శ్రేణులు జె.సి నివాసం వద్దకు పెద్దఎత్తున తరలిరావడం పెద్దారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేయడం జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దారెడ్డి ఇంటి వైపు దూసుకుపోయే ప్రయత్నం చకచక జరుగుతుండగానే పెద్దారెడ్డి నివాసానికి చేరుతున్న పట్టణ సిఐ సాయిప్రసాద్, రూరల్ ఎస్ఐ ధరణిబాబులు పెద్దారెడ్డిని నివాసంలోని పై అంతస్తు నుండి క్రిందకు వచ్చి ఏఎస్‌పితో చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు. పెద్దారెడ్డితో సిఐ మాట్లాడుతూ ముందస్తు సమాచారంతో నివా సానికి వస్తే పై అధికారులతో మాట్లాడి రక్షణ కల్పించే ప్రయత్నం చేస్తామని తక్షణం బయటికి వచ్చిసహకరించాలని కోరారు. పెద్దారెడ్డి ససేమిరా అనడంతో కాస్త ఆలస్యమైన పెద్దారెడ్డిని బుజ్జగించి ఎట్టకేలకు కిందికి దింపారు పోలీసులు. ఏఎస్‌పి రోహిత్ కుమార్‌చౌదరి ఆధ్వర్యంలో పోలీసు బృందం పెద్దారెడ్డిని చాకచక్యంగా పోలీసు వాహనంలో ఎక్కించుకుని తీసుకుని వెళ్ళి పోయారు. పెద్దారెడ్డిని పోలీసులుతరలించారు అన్న విషయం తెలుసుకున్న టిడిపి శ్రేణులు శాంతించడంతో పరిస్థితి సద్దుమణిగింది.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండాపోలీసులు ప్రణాళిక బద్ధంగా వ్యవహరించడంలో సఫలీకృతులయ్యారు.

## రసాభాసగా వార్డు సచివాలయ సర్వేయర్ల బదలీ ప్రక్రియ

### బహిరంగ వసూళ్లకు దిగిన సత్యసాయి జిల్లా సర్వే శాఖ ఏడి



**అనంతపురం కలెక్టరేట్, జూన్ 29 ప్రభాతవార్త:** అనంతపురం ఉమ్మడి జిల్లా వార్డు సచివాలయ సర్వేయర్ల బదిలీ ప్రక్రియ రసాబాసగా సాగింది. ఉమ్మడి జిల్లాకు సంబంధించి 624 మంది బదిలీల కోసం దరఖాస్తు చేయగా వారిలో 150 మంది అనారోగ్య కారణాలు, భాగస్వామి బదిలీ ఎంచుకున్నారు. మిగిలిన సర్వేయర్ల వేకెన్సీ పొజిషన్ సక్రమంగా చూపడం లేదంటూ సర్వేయర్లు ఆందోళనకు దిగారు. అధికారులు నిర్లక్ష్యంగా బదిలీ ప్రక్రియను నిర్లక్ష్యేత్రంతో తప్పుగా వర్తిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే సర్వేయర్లను అవమానపరిచేట్టుగా మాట్లాడుతుండడం మంచిది కాదని వాళ్ల నిరసన వ్యక్తం చేశారు. ప్రక్రియను అడ్డదారులు నియమించడానికి అవకాశం తీసుకుని సత్యసాయి జిల్లా సర్వే శాఖ ఏడి విజయశాంతిబాయి డబ్బు తీసుకోని అనుకూలమైన స్థానాలను కేటాయించారని పలువురు సర్వేయర్లు ఆందోళనకు దిగారు. బదిలీ ప్రక్రియ పర్యవేక్షించిన జిల్లా రెవెన్యూ అధికారి కేవలం ప్రేక్షపాత్ర వహిస్తూ ప్రతి ఒక్కరిపై అసహనం వ్యక్తం చేయడం కనిపించింది. ఉద్యోగుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా క్లియర్ వేకెన్సీ పొజిషన్ తెలియజేయకుండా బదిలీ ప్రక్రియ చేపట్టడాన్ని ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకించి బదిలీ ప్రక్రియను బహిష్కరించారు. ఉద్యోగుల సమస్యలు పట్టనట్టుగా జిల్లా రెవెన్యూ అధికారి సర్వే శాఖ జిల్లా అధికారులు బదిలీ ప్రక్రియను కొనసాగించారు. బదిలీ ప్రక్రియకు వచ్చే ఉద్యోగులకు కనీస సౌకర్యాలు సైతం కల్పించలేదని పలువురు మహిళలు సర్వేయర్లు వాపోయారు. మంచినీటి వసతిని సైతం ఏర్పాటు చేయలేదన్నారు.

## అక్రమ ఆక్రమణల తొలగింపు

**ఇంద్రకీలాద్రి, జూన్ 29, పభాతవార్త :** ఆలయ ఈవో వికె శీనా నాయక్ ఆలయ రికార్డులను పరిశీలించి దేవస్థానం సేవాకేంద్రం ఏర్పాటు చేయడానికి నిర్ణయించిన సుమారు 2కోట్లు వెచ్చించి కొనుగోలు చేసిన దేవస్థానం స్వంత స్థలం గురించి ఆలయ సిబ్బందిని విచారణ చేసి సుధాకర్ హోటల్ స్థలం కొనుగోలు విషయం 2019 నుండి ఆక్రమణ విషయం బయటకు రాగా,ఆక్రమణ దారులను ఖాళీ చేయవలసిందిగా తెలియపరచినప్పటికీ ఆక్రమణదారులు ఖాళీ చేయనందున డిసిపి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4గంటలకు ప్రారంభమైన తొలగింపు ఆదివారంఉదయం 4 గంటల వరకు అనగా 12గంటల పాటు కొనసాగింది.

**అన్న ప్రసాద విరాళ దాతలు :** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే నిరతాన్న పథకమునకు విజయవాడకు చెందిన కె శివ సుతేజ రూ.1,01,116/-లు విరాళాన్ని ఆలయ అధికారులకు అందచేశారు. దాతలకు శ్రీ స్వామిఅమ్మవార్ల దర్శనం, అనంతరం ఆశీర్వచనం అందచేయడం జరిగింది.

## కాపుల న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలి



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కెఆర్‌పిఎస్ రాష్ట్ర కన్వీనర్స్ రావి శ్రీనివాస్, చనమల ప్రసాద్‌రావు

**విజయవాడ, జూన్ 29, ప్రభాతవార్త :** కాపు రిజర్వేషన్ పోరాట సమితి (కెఆర్‌పిఎస్) రాష్ట్ర కన్వీనర్స్ రావి శ్రీనివాస్, చనమల ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిసిలకు ఇటు ఈడబ్ల్యుఎస్ లోని ఇతర ఒసిలకు గాని ఏ విధమైన నష్టం లేకుండా కాపు తెలగ బలిజ ఒంటరి కులాల వారికి జనాభా ప్రతిపధికగా మహారాష్ట్రలోని మరాఠాలకు ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేస్తున్న మాదిరిగా ఏపిలో కూడా 12% ప్రత్యేక రిజర్వేషన్‌లు కల్పించాలని, ఈ ఏకైక డిమాండ్ సాధనే లక్ష్యంగా కాపు రిజర్వేషన్ పోరాట సమితి తీర్మానాలు కాపు తెలగ బలిజ ఒంటరి కులాల వారికి జనాభా ప్రాతిపదికగా12% ప్రత్యేక రిజర్వేషన్ సత్వరమే కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిసిలకు స్థానిక సంస్థలు నామినేటెడ్ పోస్టులతో పాటు విద్యా ఉద్యోగాల్లో కూడా 34% రిజర్వేషన్ కల్పించాలి. ఈడబ్ల్యుఎస్‌లోని ఇతర ఒసిలకు అనగా బ్రాహ్మణ క్షత్రియ వెలమ ఆర్యవైశ్య రెడ్డి కమ్మ తదితరాల్లోని పేదలకు ఈడబ్ల్యుఎస్ 10% రిజర్వేషన్ కొనసాగించాలని, జులై 4న అమరజీవి వంగవీటి మోహన్‌రంగా జయంతి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గల రంగా విగ్రహాలకు కాపు రిజర్వేషన్ల వినతి పత్రాన్ని సమర్పించాలి. అలాగే ముఖ్యమంత్రికి కూడా వినతిపత్రాలను మెయిల్, రిజిష్టర్ పోస్టు ద్వారా సమర్పించాలి.

ఈ న్యాయమైన డిమాండ్‌ను 6నెలలో వ్యవధిలో ప్రభుత్వం స్పందించని సందర్భంలో డిసెంబర్ 26 రంగా వర్ధంతి సందర్భంగా ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపు నివ్వాలని తీర్మానించడం జరిగింది. జులై 4న రంగా జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కెఆర్‌పిఎస్ పక్షాన బహిరంగ ప్రశ్నావళిపై అనుమతిస్తే ముఖాముఖి చర్చలకు మేము సిద్ధమని సవినయంగా తెలియచేస్తూ 1994-95 నుండి నేటి వరకు అనేక పర్యాయాలు ముఖ్యమంత్రిగా కొనసాగినప్పటికి మీరు సవతితల్లి ప్రేమను చూపించడం వాస్తవం కాదా ? హైకోర్టు సమర్థించిన జీవో నెం.30ని మొదటగా 1994 నుండి 2004వరకు తుంగలో తొక్కేసింది మీరు కాదా ? 2014 ఎన్నికల సందర్భంగా రాజకీయ అవసరాల కోసం సుమారుగా 20సం॥ల అనంతరం కాపు రిజర్వేషన్ల సమస్యను మరల తెరమీదకు తీసుకొచ్చింది మీరు కాదా ? జీవో 30ని తుంగలో తొక్కేసిన మీరు ముస్లింల విషయంలో హైకోర్టు రెండు పర్యాయాలు కొట్టేసిన జీవోను ఏ విధంగా సమర్థిస్తున్నారు. ఇదేనా మీ సమధర్మం, సమన్యాయం, ఇదేనా మీ పారదర్శక పాలన, ఇదేనా మీ గుడ్ గవర్నెన్స్ ఇది న్యాయమేనా.. ప్రతిపక్షంలో ఉండగా మీ పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు ప్రస్తుత ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మచిలీపట్నం కేంద్రంగా ఉన్న కృష్ణాజిల్లాకు వంగవీటి మోహన్ రంగా కృష్ణాజిల్లా అని నామకరణం చేయాలని పోరాటం చేయించారు.

అధికారంలో వున్నపుడు ఒకనీతి, ప్రతిపక్షంలో ఉన్నపుడు మరొక నీతా? ఇదేనా మీ రాజనీతి కాపుల ఓట్లు మాత్రం కావాలి కాపుల ప్రయోజనాలు ఏమాత్రం పట్టవా అని తమరిని సూటిగా ప్రశ్నిస్తున్నాం. మీ పాలన పారదర్శక పాలన గుడ్ గవర్నెన్స్ అని నిరూపించుకోవాలని కెఆర్‌పిఎస్ పక్షాన మేము డిమాండ్ చేయుచున్నాము. కార్యక్రమంలో మెర్ల నాగ సత్యనారాయణ కాకిలేని హరినాథ్ రాష్ట్ర కాపు జెఎసి ఛైర్మన్ రాష్ట్ర అధ్యక్షులు అర్జా రామకృష్ణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల తిరుమ లరావు, రాయల సేన అధ్యక్షులు కోరుమావిల్ల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో భారత్ మహిళ అదృశ్యం



**వాషింగ్టన్, జూన్ 29:** పెద్దలు కుదిర్చిన పెళ్లి కోసం అమెరికా వెళ్లిన భారతీయ మహిళ అదృశ్యమైంది. దీంతో అమెరికా పోలీసులు ఆమె కోసం వెతు కుతున్నారు. భారత్‌లోని ఆ మహిళ కుటుంబ సభ్యులను సంప్రదిం చేందుకు ప్రయత్నిస్తున్నారు. భారత్‌కు చెందిన 24 ఏళ్ల సిమ్రాన్ జూన్ 20న అమెరికా చేరుకున్నది. పెద్దలు కుదిర్చిన వివాహం కోసం ఆ దేశానికి వచ్చినట్లు అమెరికా అధికారులకు తెలియజేసింది. కాగా, అమెరికా వచ్చిన కొన్ని రోజులకే సిమ్రాన్ అదృశ్యమైనట్లు న్యూజెర్సీ అధికారులు తెలిపారు. జూన్ 25న ఆమె చివరిసారి కనిపించిన ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించినట్లు చెప్పారు. మొబైల్ ఫోన్ చూస్తున్న ఆమెలో ఎలాంటి ఆందోళన కనిపించలేదని అన్నారు. మరోవైపు కుదిర్చిన పెళ్లి కోసం కాకుండా ఫ్రీగా ట్రావెల్ చేసేందుకు సిమ్రాన్ అమెరికా వచ్చి ఉంటుందని అధికారులు అనుమానం వ్యక్తం చేశారు. సిమ్రాన్ ఇంగ్లీష్ మాట్లాడలేదని, అమెరికాలో ఆమెకు బంధువులు ఎవరూ లేరని తెలిపారు. భారత్‌లోని ఆమె బంధువు లను సంప్రదించేం దుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేదన్నారు. సిమ్రాన్ రూపురేఖలు, మిస్సింగ్‌కు ముందు ఆమె ధరించిన దుస్తులు, ఇతర వివరా లను వెల్లడించారు. ఆమె ఆచూకీ గురించి ఎవరికైనా తెలిస్తే సమాచారం ఇవ్వాలని లిండెన్‌వోల్డ్ పోలీస్ డిటెక్టివ్ జో టోమసెట్టి కోరారు.

## ఆగస్టు 3న బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మానం



అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**విజయవాడ, జూన్ 29, ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా కేంద్రంలో ఆగష్టు 3న జరిగే బహుజన ప్రజా ప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమమును జయప్రదం చేయాలనే కార్యక్రమంలో భాగంగా విజయవాడ కేంద్రంలో మహనీయులు మహాత్మా జ్యోతిరావుపూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పిస్తూ కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు డా.పోతుల నాగరాజు మట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రకారం దేశంలో జనాబా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో సమాన వాటాకోసం బహుజనులు ఉద్యమం చేయాలని పిలుపునిస్తూ 56శాతం ఉన్న బిసిలకు చట్టసభలలో రిజర్వేషన్ కల్పించాలని విద్య ఉద్యోగాల్లో స్థానిక సంస్థల్లో 44శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ, రాజకీయ పార్టీలు బహుజన ప్రజా ప్రతినిధులు మద్దతుగా నిలవాలని అభ్యర్థిస్తూ దళిత గిరిజన రిజర్వేషన్ వారి ధామాషా ప్రకారం పెంచాలని, అత్యున్నత న్యాయస్థానాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, అత్యున్నత విద్యాసంస్థల్లో రిజర్వేషన్లను రద్దు చేయడం జరిగింది. వాటిని వెంటనే అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం ప్రయివేటీకరణను ఆపి, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్దతిలో పని చేయుచున్న ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు బ్యాక్‌లాగ్ పోస్టు భర్తీ చేయాలని ఆగష్టు 3న జరిగే డిమాండ్ చేస్తూ 2027లో జరిగే జనాభా లెక్కల్లో కులాల వారీగా జనాభా లెక్కలు చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంను స్వాగతిస్తూ ఈ డిమాండ్ కు మద్దతుగా నిలిచిన ఉద్యమ నాయకులను, బహుజన ప్రజా ప్రతినిదులను, రాజకీయ పార్టీల అధ్యక్షులను అబినందించాలని నిర్ణనం తీసుకుని ఈ కార్యక్రమంను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఆర్పిఎస్ జాతీయ నాయకులు శివరాం యాదవ్, రైల్వే ఓబిసి ఉద్యోగుల నాయకులు సత్యనారాయణ,ప్రసాద్, శ్రీనివాసులు, ఆర్ఇఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ హరివర్మ, మావటి శ్రీరాములు తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మలగన్న అమ్మకు బంగారు బోనాలు

### బోనాల సమర్పణ ఊరేగింపులో పాల్గొన్న మంత్రి ఆనం నారాయణరెడ్డి

**ఇంద్రకీలాద్రి, జూన్ 29, పభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో ఆషాడమాసం ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలు సోదర భావముతో అభివృద్ధి బాటలో సాగాలని భూలోకంలో సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలు రైతులు సంతోషంగా ఉండాలనే సంకల్పముతో ప్రతి సంవత్సరం మహంకాళీ జాతర అమ్మవారి బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ హైదరాబాద్ వారిచే ఆదివారం ఉదయం బంగారు బోనము సమర్పించడం జరిగినది. ఈ బంగారు బోనాలు సమర్పణ ఊరేగింపులో మంత్రి ఆనం నారాయణరెడ్డి పాల్గొన్నారు. సుమారు 500మంది కళాకారులు విచిత్ర వేషాలు పోతురాజులు డప్పులు కోలాటాలతో బ్రాహ్మణ వీధి నుండి ఘాట్‌రోడ్డు మీదుగా దుర్గమ్మ చెంతకు బంగారు బోనాలు చేరుకు న్నాయి. ఆ క్రమంలో ఆలయ ఈవో బోనాల సమర్పణకు చేసిన ఏర్పాట్లనుమంత్రి ఆనం నారాయణరెడ్డి ప్రశంసించారు.

**ఆషాడం సారె సమర్పణకు టోల్‌ఫ్రీ నెంబర్ :** కనకదుర్గమ్మను ఇంటి ఇలవేల్పుగా ఆడపడచుగా భావించి ఆషాఢ సారె సమర్పణ చేయడానికి టోల్ ఫ్రీ నెంబర్ 18004259099ను సంప్రదించి పేరు నమోదు చేసుకుంటే ఏర్పాట్లు సులభమవుతాయని ఈవో వికె శీనా నాయక్ తెలిపారు.



30-6Pg5.qxd:30-6Pg5.qxd 1/1/02 5:41 AM Page 1



# భారత్‌పై మరోసారి నోరుపారేసుకున్న పాకిస్థాన్

## ఆత్మాహుతి దాడికి భారతే కారణం: ఆర్మీ

**న్యూఢిల్లీ,జూన్ 29:** పాకిస్థాన్‌లోని వజీరిస్థాన్‌లో జరిగిన ఆత్మాహుతి కారు బాంబు దాడిపై దాయాది కారు కూతలు కూసింది. ఈ దాడికి ఘటనకు భారత్ కారణమంటూ ఆ దేశ ఆర్మీ నోరు పారేసుకుంది. అయితే ఈ ఆరోపణలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. పాకిస్థాన్ ఆర్మీ చేసిన నిరాధారమైన ఆరోపణలు అని స్పష్టం చేసింది. వజీరిస్థాన్ దాడికి భారత్‌ను నిందించే పాకిస్థాన్ ఆర్మీ చేసిన ప్రకటనను మేం గమనించాం. అలాంటి నిరాధారమైన ఆరోపణలను మేం తీవ్రంగా ఖండిస్తున్నామని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. ఈ ఆత్మాహుతి దాడిలో మొత్తం 16 మంది పాకిస్థాన్ సైనికులు ప్రాణాలు కోల్పోయారు. పేలుడు పదార్థాలున్న వాహనంతో ఉగ్రవాది ఉదయం సైనిక కాన్వాయ్ పైకి దూసుకెళ్లడం వల్ల భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 13మందిసైనికులు అక్కడికక్కడే మరణించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించగా




చికిత్స పొందుతూ, మరో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడిలో పౌరులు, ప్రభుత్వ అధికారులు సహా 24 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు తీవ్రతకు పక్కనే ఉన్న రెండు ఇళ్ల పైకప్పులు కూలిపోవడంతో ఆరుగురు పిల్లలు గాయపడినట్లు అధికారులు పేర్కొన్నారు. దాడిలో దాదాపు 800 కిలోల పేలుడు పదార్థాలు ఉపయోగించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు చెబుతున్నాయి. ఈ పేలుడు సైనిక కాన్వాయ్ లక్ష్యంగా జరగడం గమనార్హం. దాడి సమయంలో ఆ ప్రాంతంలో కర్ఫ్యూ అమలులో ఉన్నప్పటికీ ఈ ఘటన జరిగింది. మరోవైపు పాకిస్థాన్‌లోని తాలిబన్ హాఫీజ్ గుల్ బహదూర్ గ్రూపునకు చెందిన ఉసూద్‌అల్‌హర్బ్ ఈ దాడికి బాధ్యత వహిస్తున్నట్లు ప్రకటించింది. ఇది తహ్రీక్‌ఎ తాలిబాన్ పాకిస్థాన్‌లో ఒక విభాగం. ఈ గ్రూపు ఇప్పటికే పలు మార్లు పాకిస్థాన్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. టీటీపీ అనేది పలు ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూపుల సమాహారం. పాకిస్థాన్ ప్రభుత్వాన్ని కూలదోసి, తాము నమ్మే శరియత్ పాలనను స్థాపించడమే టీటీపీ లక్ష్యం. గతంలో పలు ప్రాణాంతక దాడులకు ఈ గ్రూపు బాధ్యత వహించింది. వజిరిస్థాన్ ప్రాంతమైన ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలో పలు నిషేధిత ఉగ్రవాద గ్రూపులు పనిచేస్తున్నాయి. ఈ గ్రూపులకు అఫ్గానిస్తాన్ ఆశ్రయం కల్పిస్తోందని పాక్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. అయితే కాబూల్ మాత్రం ఈ ఆరోపణలను ఖండిస్తోంది. ఇది 2019లో భారత్‌లో జరిగిన పుల్వామా దాడి మాదిరిగానే ఉంది. జైష్ మహ్మద్‌కు చెందిన ఆత్మాహుతి దాడిలో 40 మంది భారత జవాన్లు వీరమరణం పొందారు. ఇప్పుడు అదే పాకిస్థాన్ తమ స్వదేశంలో ఆ విధానంలోనే దాడికి గురైంది. దాదాపు అదే పద్ధతిలో పాకిస్థాన్ సైన్యంపై దాడి జరగడం గమనార్హం. మరోవైపు భారత్ అకారణంగా రెండు సార్లు పాకిస్థాన్‌పై దాడికి పాల్పడిందని ఆ దేశ ఆర్మీ చీఫ్ అసిం మునీర్ నోరుపారేసుకున్నారు. న్యూఢిల్లీకి వ్యూహాత్మక ముందుచూపు కొరవడిందన్నారు. ప్రాంతీయ ఉద్రిక్తతలను రెచ్చగొడుతోందని ఆరోపించారు. మళ్లీ తమపై దాడికి పాల్పడితే నిర్ణయాత్మకంగా ప్రతిస్పందిస్తామని మునీర్ హెచ్చరించారు. కరాచీలోని నేవల్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మునీర్, ప్రాంతీయ స్థిరత్వాన్ని పాకిస్థాన్ కాపడుతోందన్నారు. భారత్ దుందుడుకు తనానికి పాల్పడితే తమ దేశం ప్రాంతీయశాంతిని దృష్టిలో పెట్టుకొని పరిపక్వంగా వ్యవహరించిందన్నారు. ఉగ్రవాదాన్ని పూర్తిగా అణచివేసే స్థితిలో పాక్ ఉంటే భారత్ ఉద్రిక్తతలు సృష్టిస్తోందని వ్యాఖ్యానించారు. అంతకుముందు మునీర్ ఇలాంటి నిరాధార వ్యాఖ్యలే చేశారు. ఆర్మీ ఆఫీసర్స్ కామన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్న ఆయన, భారత్ ఉగ్రవాదాన్ని పోషిస్తోందని వింత వ్యాఖ్యలు చేశారు. న్యూఢిల్లీ నెట్‌వర్క్‌కు అఫ్గానిస్థాన్ వేదికగా మారిందనీ, అఫ్గాన్ వాసులతో కలిసి పాక్‌లో దాడులు చేస్తోందని ఆరోపించారు. భారత్ పోషిస్తున్న ఉగ్రవాదులకు అఫ్గానిస్థాన్ వేదిక ఇవ్వకూడదని కోరుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# హమాస్‌తో ఒప్పందం చేసుకోండి

## అమెరికా అధ్యక్షుడు ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 29:** గాజాలో జరుగుతున్న యుద్ధాన్ని వేగంగా ముగించి.. సంధి కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్రూత్‌లో పోస్టు పెట్టారు. 'గాజాలో ఒప్పందం చేసుకోండి. బందీలను వెనక్కి తీసుకురండి' అని పేర్కొన్నారు. ఆయన గతంలో ప్రతిపాదించిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఆమోదించాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై ఒత్తిడి తెచ్చినట్లయింది. గాజాలో వచ్చే వారం సంధి కుదురుతుందని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మరోసారి సోషల్ మీడియాలో పోస్టు పెట్టడం గమనార్హం. నెతన్యాహుపై కేసులను వదిలేయాలని ఇజ్రాయెల్ ప్రాసిక్యూటర్లను అభ్యర్థించిన కొన్ని గంటల్లోనే ఈ పోస్టు పెట్టడం విశేషం. ఇజ్రాయెల్ ప్రధాని ప్రస్తుతం హమాస్‌తో చర్చలు జరుపుతున్నారని.. ఆ ఒప్పందం కుదిరితే బందీలు వెనక్కి వస్తారని ట్రంప్ పేర్కొన్నారు. గత బుధవారం ట్రంప్ సోషల్ మీడియాలో స్పందిస్తూ ఇజ్రాయెల్ ప్రధానిపై కేసులు కేవలం వేధింపులు అనే అర్థం వచ్చేట్లు పోస్టు పెట్టారు. ఇరాన్‌పై యుద్ధ సమయంలో అమెరికా అధ్యక్షుడి మద్దతుకు నెతన్యాహు ధన్యవాదాలు తెలిపారు. ఇటీవల కాలంలో ఇజ్రాయెల్‌కు సహాయాన్ని కూడా అగ్రరాజ్యం గణనీయంగా పెంచింది. వాషింగ్టన్ నుంచి ప్రపంచంలో మరే దేశానికి అంత స్థాయిలో ఆర్థిక సాయం అందలేదు. అక్టోబరు 7వతేదీ హమాస్ ఇజ్రా యెల్‌పై దాడి చేసివందల మందిని హత్య చేసింది. 251 మందిని బందీలుగా పట్టుకు పోయింది. వీరిలో కొందరు ప్రాణాలు కోల్పోగా 49 మంది ఇప్పటికీ హమాస్ చెరలోనే ఉన్నట్లు భావిస్తున్నారు.

## హమాస్ సహ వ్యవస్థాపకుడు మఖమ్ మహ్మద్ ఇస్సా అల్ ఇస్సా హతం



**జెరూసలెం,జూన్ 29:** హమాస్, హెజ్బొల్లా మిలిటెంట్ గ్రూపులపై వరుసబెట్టి దాడులు సాగిస్తూ వస్తోన్న ఇజ్రాయెల్ మరో పురోగతిని సాధించింది. హమాస్ సహ వ్యవస్థాపకుడు మఖమ్ మహ్మద్ ఇస్సా అల్ ఇస్సాను మట్టుబెట్టింది. గాజాపై నిర్వహించిన వైమానిక దాడుల్లో ఆయన మరణించినట్లు వెల్లడించింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ అధికారికంగా ప్రకటించింది. హమాస్ శిబిరాలపై నిర్వహించిన మిస్సైళ్ల దాడుల సందర్భంగా మహ్మద్ హతమైనట్లు వెల్లడించింది. ఈ దాడుల్లో హతమైంది మఖమ్ మహ్మదేనని నిర్ధారించుకున్నట్లు వివవరించింది. గాజా శివార్లలోని సబ్రాలో గల హమాస్ స్థావరాలపై వైమానిక దాడులను నిర్వహించింది ఇజ్రాయెల్. ఐడీఎఫ్ ఇజ్రాయెల్ సెక్యూరిటీ ఏజెన్సీ సంయుక్తంగా వీటిని చేపట్టాయి. హమాస్ స్థావరాలపై బాంబుల వర్షాన్ని కురిపించాయి. ఈ సందర్భంగా మిలిటెంట్ గ్రూప్ హమాస్ సహ వ్యవస్థాపకుడు మఖమ్ మహ్మద్ మరణించాడు. 2023 అక్టోబర్ 7వ తేదీన తమ దేశంపై హమాస్ నిర్వహించిన భయానక దాడులకు అతనే ప్రధాన సూత్రధారిని ఇజ్రాయెల్ ప్రకటించింది. అప్పటిదాడుల్లో 1,200 మందికి పైగా ఇజ్రాయెల్ పౌరులు మరణించారు. 250 మంది సరిహద్దు ప్రాంతాల ప్రజలను హమాస్ మిలిటెంట్లు కిడ్నాప్ చేశారు. ఇప్పటికీ 50 మందికి పైగా ఇజ్రాయెలీలు వారి చెరలో బందీలుగా ఉన్నారు. బందీల్లో 28 మంది మరణించి ఉండొచ్చని భావిస్తున్నారు. అలాంటి దాడికి మాస్టర్ మైండ్ మహ్మద్ ను హతమార్చినట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. మహ్మద్‌ను హమాస్ లో మిగిలి ఉన్న సీనియర్ మోస్ట్ లీడర్లల్లో ఒకడిగా పరిగణిస్తోంది ఏడాదిన్నర కాలంలో గాజాపై సాగించిన దాడుల్లో హమాస్ కు చెందిన పలువురు సీనియర్ నాయకులను మట్టుబెట్టింది ఇజ్రాయెల్. యాహ్యా సిన్వర్, ఆయన తమ్ముడు మహ్మద్ సిన్వర్, హసన్ నస్రల్లా, ఇస్మాయిల్ హనియె, సమీ తాలెబ్ అబ్దల్లా, ఫతా షరీఫ్, మర్వాన్ ఇసా, ఇబ్రహిం వకీల్, అహ్మద్ వహ్బా.. వంటి సీనియర్ నాయకులు, కమాండర్లు హతం అయ్యారు. హషెమ్ షఫియొద్దీన్, హుస్సేన్ అలీ హాజీమాను మట్టుపెట్టింది ఇజ్రాయెల్.

## కుట్రకోణంలో కూడా దర్యాప్తు జరుగుతోంది


### కేంద్ర విమానయానశాఖ సహాయ మంత్రి మురళీధరన్

**పుణె,జూన్ 29:** అహ్మదాబాద్ లో ఎయిర్ఇండియా దుర్ఘటనలో కుట్రకోణంనుంచి కూడా దర్యాప్తుచేస్తున్నట్లు కేంద్ర మంత్రి మురళీధరన్ చెప్పారు. ఈ ఉదంతంలో కుట్ర కోణంపై కూడా దృష్టి సారించినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తును ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) చేపట్టిందని, అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతోందని ఆయన స్పష్టం చేశారు. పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. విమానం నుంచి స్వాధీనం చేసుకున్న బ్లాక్‌బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపుతున్నారంటూ వస్తున్న ఊహాగానాలను మంత్రి మురళీధర్ పూర్తిగా ఖండించారు. "బ్లాక్‌బాక్స్ మన దేశంలోనే, దర్యాప్తు సంస్థల వద్దే సురక్షితంగా ఉంది. దానిని ఎక్కడికీ పంపే ప్రసక్తే లేదు" అని ఆయన తేల్చిచెప్పారు. ఇది చాలా విషాదకరమైన ఘటన అని, ఏఏఐబీ దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభించిందని తెలిపారు. సీసీటీవీ ఫుటేజీని విశ్లేషించడంతో పాటు పలు ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు. రెండు ఇంజిన్లు ఒకేసారి విఫలం కావడం అనేది అత్యంత అరుదైన విషయమని మంత్రి పేర్కొన్నారు. "ఇది చాలా ప్రత్యేకమైన కేసు. అసలు రెండు ఇంజిన్లు విఫలమయ్యాయా లేక ఇంధన సరఫరాలో ఏమైనా సమస్య తలెత్తిందా అనేది దర్యాప్తు నివేదికతోనే స్పష్టత వస్తుందని అన్నారు. బ్లాక్‌బాక్స్‌లోని కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో పైలట్ల సంభాషణలు నిక్షిప్తమై ఉంటాయని, దర్యాప్తులో అది కీలకం కానుందని తెలిపారు. మరో మూడు నెలల్లో నివేదిక వచ్చే అవకాశం ఉందని, కాబట్టి ఇప్పుడే దీనిపై ఏమీ మాట్లాడటం తొందరపాటు అవుతుందని మురళీధర్ అభిప్రాయపడ్డారు.

## ఉగ్రవాదం మా చట్టబద్ధమైన పోరాటం

### పాక్ మిలిటరీ-చీఫ్ ఆసిమ్ మునీర్

**కరాచి,జూన్ 29:** టెర్రరిజంను చట్టబద్ధమైన పోరాటంగా పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ అభివర్ణించారు. పాకిస్థాన్ పై భారత్ దాడులకు పాల్పడుతోందని మరోసారి నోరు పారేసుకున్నారు. ఇలానే కొనసాగితే భారత్ ను విడిచిపెట్టేది లేదంటూ వార్నింగ్ ఇచ్చారు. భారత్ ప్రాంతీయ ఉద్రిక్తతలను రెచ్చగొడుతోందని, పాకిస్థాన్ మాత్రం ప్రాంతీయ స్థిరత్వాన్ని కాపాడుతోందని విమర్శలు చేశారు. అంతేకాక భారత్ చేతిలో హతం అయిన టెర్రరిస్టులను అమరవీరులుగా అభివర్ణించారు మునీర్. ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ పెంచి పోషిస్తుందన్న పచ్చి నిజం మరోసారి బట్టబయలు అయింది. కరాచీలోని నేవల్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ ఉగ్రవాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు. టెర్రరిజంను చట్టబద్ధమైన పోరాటంగా అభివర్ణించారు.



భారత్ చేతిలో హతం అయిన టెర్రరిస్టులను అమరవీరులుగా అభివర్ణించారు మునీర్. ఆయన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈనెల 28 వతేదీ వజీరిస్థాన్‌లో జరిగిన ఆత్మాహుతి దాడి వెనక భారత్ హస్తం ఉందని అసిమ్ మునీర్ నోరు పారేసుకున్నారు. భారత్ ప్రాంతీయ ఉద్రిక్తతలను రెచ్చగొడుతుందని పాకిస్థాన్ మాత్రం ప్రాంతీయ స్థిరత్వాన్ని కాపాడుతోందని నోటికొచ్చింది మాట్లాడారు. అయితే పాకిస్థాన్ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. అవన్నీ తప్పుడు, నిరాధారమైన ఆరోపణలని తేల్చేసింది. ఎలాంటి హెచ్చరికలు చేయకుండానే నాలుగు సార్లు భారత్ దాడులకు పాల్పడిందని పాక్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ కనుక మరోసారి పాక్‌పై దాడి చేస్తే తమ ప్రతిస్పందన తీవ్రంగా ఉంటుందని వివరించారు. భారత్ ప్రాంతీయ ఉద్రిక్తతలను రెచ్చగొడుతోందన్నారు. అయితే పాకిస్థాన్ మాత్రం ప్రాంతీయ స్థిరత్వాన్ని కాపాడుతోందని అన్నారు. వజీరిస్థాన్‌లో జరిగిన ఆత్మాహుతి దాడికి భారత్ కారణం అంటూ అసిమ్ మునీర్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ సూసైడ్ ఎటాక్ వెనుక భారత్ హస్తం ఉందన్నారు. అయితే మునీర్ ఆరోపణలను భారత్ తిప్పికొట్టింది. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు పాకిస్థాన్ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఈనెల 28న దాదాపు 800 కిలోలు ఉన్న భారీ పేలుడు పదార్థాలతో ఓ వాహనం వజీరిస్థాన్‌లోని ఓఉగ్రవాది సైనిక కాన్వాయ్‌ను ఢీ కొట్టింది. ఈ దాడిలో 13 మంది పాక్ సైనికులు మృతి చెందారు. మరో 24 మందికి తీవ్రగాయాలయ్యాయి.



## ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద గగనతల దాడి

### 477 డ్రోన్లు, 60 క్షిపణులు ప్రయోగించిన రష్యా

**కీవ్, జూన్ 29:** యుద్ధం మొదలైన నాటి నుంచి అతి పెద్ద గగనతల దాడి ఉక్రెయిన్‌పై శనివారం రాత్రి జరిగింది. రష్యా మొత్తం 537 ఆయుధాలను ప్రయోగించింది. వీటిల్లో 477 డ్రోన్లు, 60 క్షిపణులు ఉన్నాయని ఉక్రెయిన్ వాయుసేన వెల్లడించింది. వీటిల్లో 249ని కూల్చేశామని.. మరో 226 ఎలక్ట్రానిక్ జామింగ్ వ్యవస్థల ప్రభావంతో కూలిపోయాయని తెలిపింది. ఉక్రెయిన్ ఎయిర్‌ఫోర్స్ కమ్యూనికేషన్ కమాండర్ యూరీ ఇహ్‌నాట్ మాట్లాడుతూ గత రాత్రి అతిపెద్ద దాడి జరిగిందని వెల్లడించారు. ఉక్రెయిన్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని రష్యా ఆయుధాలను ప్రయోగించినట్లు చెప్పారు. పోలాండ్ గగనతల రక్షణ కోసం మిత్రదేశాల యుద్ధ విమానాలు రంగంలోకి దిగినట్లు పేర్కొన్నారు. ఖెర్సాన్ ప్రావిన్స్‌లో జరిగిన దాడుల్లో ఒకరు మరణించినట్లు అక్కడి గవర్నర్ వెల్లడించారు. ఈదాడిలో ఉక్రెయిన్‌కు చెందిన ఎఫ్-16 యుద్ధ విమానం కూలిపోయి అందులోని పైలట్ ప్రాణాలు కోల్పోయినట్లు అక్కడి మిలిటరీతెలిపింది. ఇప్పటివరకూ ఈ యుద్ధంలో మూడు ఎఫ్-16లను రష్యా కూల్చివేసింది. ఇక ఉక్రెయిన్ తీరప్రాంత నగరమైన ఒడెసాలోని ఓ అపార్ట్‌మెంట్‌పై రష్యా శుక్రవారం రాత్రి చేసిన డ్రోన్ దాడిలో భార్యాభర్తలు మరణించారు. ఈ దాడిలో 17 మంది తీవ్రంగా గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. అపార్ట్‌మెంట్‌లోని మూడు అంతస్తులు దెబ్బతిన్నాయి. మరోవైపు పశ్చిమ రష్యా, క్రిమియాపై ఉక్రెయిన్ ప్రయోగించిన 40 డ్రోన్లను కూల్చివేసినట్లు రష్యా రక్షణ శాఖ వెల్లడించింది.

రష్యాలో వేర్పాటువాదాన్ని పశ్చిమ దేశాలు ప్రోత్సహిస్తున్నాయని, ఉక్రెయిన్‌తో చేస్తున్న యుద్ధంలో జోక్యం చేసుకుంటున్నాయని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోపించారు. బెలారస్ రాజధాని మిన్స్క్‌లో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. 'రష్యాకు వ్యతిరేకంగా ఇస్లామిక్ స్టేట్ పనిచేస్తున్నంత కాలం ఎవరూ దానిపై దృష్టి సారించరు. మాస్కోలో పేలుళ్లు నేటికీ జరుగుతున్నాయి. మా దేశంలో వేర్పాటువాదాన్ని ప్రోత్సహించి, మాపై పోరాటానికి ఉగ్రవాదాన్ని సాధనంగా ఎంచుకున్న పశ్చిమ దేశాల విషయంలో కూడ ఇదే జరిగింది. నాటో విస్తరణ, ఉక్రెయిన్‌తో వివాదాన్ని పరిష్కరించడం వంటి వాగ్దానాలు ఇచ్చి వాటిని నిలబెట్టుకోకుండా పశ్చిమ దేశాలు రష్యాను పదేపదే మోసం చేస్తున్నాయి' అని పుతిన్ వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

## పూరీ రథయాత్ర దుర్ఘటన.. సర్కారుపై మాజీ సిఎం విమర్శలు

**భువనేశ్వర్, జూన్, 29:** పూరీలో జరిగిన జగన్నాథ రథయాత్రలో తొక్కిసలాట ఘటనపై రాష్ట్ర బిజెపి ప్రభుత్వంపై ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ దుర్ఘటనలో ముగ్గురు భక్తులు మరణించగా, 50 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన గుండిచా ఆలయం సమీపంలో జరిగింది. ఇది ప్రధాన జగన్నాథ ఆలయం నుంచి దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ఘటనపై బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం, నవీన్ పట్నాయక్ బిజెడి పార్టీ మధ్య ప్రస్తుతం వాడీవేడీ చర్చ కొనసాగుతోంది.

**పట్నాయక్ ఏమన్నారంటే..** ఈ సందర్భంగా నవీన్ పట్నాయక్ ఎక్స్ వేదికగా ఓ పోస్టు చేసి స్పందించారు. ఈ ఘటనను ప్రభుత్వ అసమర్థతగా అభివర్ణించారు. రథయాత్రలో జన సమూహం నిర్వహణలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ దుర్ఘటన భక్తులకు శాంతియుత పండుగను అందించడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టం



చేస్తుందన్నారు. రథయాత్ర రోజు నందీఘోష రథాన్ని లాగడంలో జాప్యం జరిగిందని, దీనిని ప్రభుత్వం మహాప్రభు ఇచ్ఛ అని సమర్థించుకుందని నవీన్ పట్నాయక్ ఆరోపించారు. ఈజాప్యం ప్రభుత్వం బాధ్యతారాహిత్యాన్ని సూచిస్తుం దన్నారు.

**సిబ్బంది కూడా లేరని..** దీంతోపాటు ఈ ఘటన సమయంలో భారీ జన సమూహాన్ని నియంత్రించడానికి ప్రభుత్వ సిబ్బంది కూడా అక్కడ లేరని ఆయన విమర్శించారు. దీంతోపాటు రథయాత్రలో భాగంగా కీలక ఆచారాలైన అడప బిజె, బహుదా, సునాబేషా వంటివి సజావుగా జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలో మరణించిన భక్తుల కుటుంబాలకు నవీన్‌పట్నాయక్ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.

**బిజెపి స్పందన..** ఒడిశా న్యాయ శాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, నవీన్ పట్నాయక్ పేరును ప్రస్తావించకుండా, బిజెడి పార్టీపై ప్రతివిమర్శలు చేశారు. గతంలో బిజెడి ప్రభుత్వం రథయాత్ర నిర్వహణలో తప్పిదాలు చేసిందన్నారు. జగన్నాథస్వామిని అవమానించిందని ఆయన ఆరోపించారు. 1977 నుంచి రథాలు ఎల్లప్పుడూ రెండో రోజున గుండిచా ఆలయానికి చేరుకుంటాయని హరిచందన్ అన్నారు. బిజెడి పచ్చకామెర్లతో రాజకీయ వ్యాఖ్యలు చేస్తోందన్నారు. పండుగ సమయంలో రాజకీయాలు చేసవారు ఈరోజు కాకపోతే రేపు ఫలితాలను ఎదుర్కొంటారని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై విచారణ జరిపిస్తామని హరిచందన్ హామీ ఇచ్చారు.

## సిబిడిటి ఛైర్మన్‌గా రవిఅగర్వాల్ పునర్నియామకం



**న్యూఢిల్లీ,జూన్ 29:** కేంద్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను శాఖ పరిధిలోని కేంద్ర ప్రత్యక్షపన్నుల బోర్డు ఛైర్మన్‌గా ఇప్పటివరకూ కొనసాగుతున్న ఛైర్మన్ రవి అగర్వాల్‌నే కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఆదాయపు పన్ను విభాగంలో సిబిడిటి అత్యున్నత స్థాయి నిర్ణయాత్మక సంస్థగా కొనసాగుతోంది. కేబినెట్ నియామకాల కమిటీ కూడా రవి అగర్వాల్ నియామకాన్ని ధృవీకరించింది. ఏడాదికాలం పాటు ఆయన పదవిలో ఉంటారు. 2026 జూన్30 వరకూ కొనసాగుతారని ఉత్తర్వుల్లో వెల్లడించారు.

## హెచ్1బి వీసాల్లో బ్యాంకింగ్, బీమా కంపెనీల్లోనే ప్లేస్‌మెంట్లు ఎక్కువ!

**వాషింగ్టన్,జూన్ 29:** హెచ్ 1బీ వీసాల జారీ అనగానే అమెరికన్ టెక్ కంపెనీలే గుర్తుకొస్తాయి. ఎందుకంటే ఆ వీసాల ద్వారా ఏటా భారీగా




రిక్రూట్‌మెంట్‌లు చేసుకునేది సిలికాన్ వ్యాలీ దిగ్గజ సంస్థలే. 2020 మే నుంచి 2024 మే మధ్యకాలంలో పరిస్థితి పూర్తిగా మారిపోయింది. హెచ్ 1బీ వీసా ఉద్యోగుల భర్తీలో బ్యాంకింగ్, టెలికాం రంగ సంస్థల్లోనే ఎక్కువ ప్లేస్‌మెంట్‌జరిగింది. సిటీ గ్రూప్, క్యాపిటల్ వన్, ఏటీ అండ్ టీ, వాల్‌మార్ట్, యూఎస్‌ఏఏ, వేరిజాన్ లాంటి కంపెనీలు హెచ్1బీ వీసాలతో దూకుడుగా నిపుణులను భర్తీ చేసుకున్నాయి. దీంతో ఉద్యోగాల భర్తీలో సిలికాన్ వ్యాలీలోని దిగ్గజ టెక్ కంపెనీలు వెనుకంజలో ఉండిపోయాయి. అసలు హెచ్1బీ వీసా వ్యవస్థను అమెరికా ప్రభుత్వం అందు బాటులోకి తెచ్చిందే టెక్ దిగ్గజ కంపెనీల కోసం. భారత్, చైనా, జపాన్, దక్షిణ కొరియా సహా వివిధ దేశాల్లోని టెక్ నిపుణులకు అమెరికా కంపెనీలు రెడ్ కార్పెట్ పరిచేందుకు ఊతమివ్వ డమే ఈ వీసా వ్యవస్థ లక్ష్యం. ఈ వీసాలను వినియోగించుకునే విషయంలో టెక్ కంపెనీలను టెలికాం, బ్యాంకింగ్ కంపెనీలు దాటేశాయి. 2020 మే నుంచి 2024 మే మధ్యకాలంలో బ్యాంకింగ్ సేవల సంస్థ సిటీ గ్రూప్ 3వేల మందికిపైగా హెచ్1బీ వర్కర్లను రిక్రూట్ చేసుకుంది.

# ఎమర్జెన్సీ విధించినవారు ఓడిపోయారు..

### భద్రాద్రి మహిళల మిల్లెట్ మ్యాజిక్ బిస్కెట్లపై ప్రశంసలు

### ప్రపంచవ్యాప్తంగా యోగాడే అభ్యాసాలు సంతోషకరం

### భారత్‌కు ట్రకోమా నుంచి విముక్తి

### మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ




**న్యూఢిల్లీ, జూన్ 29:** దేశంలో ఎమర్జెన్సీ విధించిన వారు రాజ్యాంగాన్ని హత్య చేసి, న్యాయ విభాగాన్ని బానిసగా మార్చుకోవాలనుకున్నారని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. నాడు జార్జిఫెర్నాండెజ్‌ను సంకెళ్లతో బంధించారని గుర్తు చేశారు. కానీ, భారత ప్రజలు శక్తిమంతమైన వారు కావడంతో ఎమర్జెన్సీ తొలగిపోయిందని, అత్యయిక స్థితి విధించినవారు ఓడిపోయారని గుర్తు చేశారు. దేశంలో ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తవడాన్ని మన్‌కీ బాత్‌లో ప్రస్తావించిన ప్రధాని, ఎమర్జెన్సీపై పోరాడిన మొరార్జీ దేశాయ్, వాజ్‌పేయి, బాబూ జగ్జీవన్ రామ్ వంటి నేతల ప్రసంగాలను మోదీ ప్రస్తావించారు. ఎమర్జెన్సీపై పోరాడిన వారిని కచ్చితంగా స్మరించుకోవాలనీ అది రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి మనల్ని ప్రేరేపిస్తుందన్నారు. భారత జనాభాలో 64 శాతం కన్నా ఎక్కువ మంది దాదాపు 95 కోట్లమంది ఏదో ఒక సామాజిక రక్షణ పథకంతో లబ్ధి పొందుతున్నట్లు అంతర్జాతీయ కార్మికసంస్థ తెలిపిందని ప్రధాని నరేంద్రమోదీ వివరించారు. 2015లో సామాజిక రక్షణ ఫలాలు కేవలం 25 కోట్ల మందికి అందేవని , శాశ్వత అంధత్వానికి దారితీసే ట్రాకోమా వ్యాధి నుంచి భారత్ పూర్తిగా విముక్తి పొందినట్లు అంతర్జాతీయ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్‌ఓ నిర్ధారించిందని 123వ మన్‌కీబాత్ ఎపిసోడ్‌లో మోదీ తెలిపారు. ఇటీవలి అంతర్జాతీయ యోగా డేను యావత్ ప్రపంచం జరుపుకుందనీ, అందరి జీవితాల్లో యోగా భాగమవుతోందని మోదీ హర్షం వ్యక్తం చేశారు. 21న జరిగిన యోగా డే కార్యక్రమాల్లో దేశ, ప్రపంచ వ్యాప్తంగా లక్షల మంది పాల్గొన్నారని గుర్తు చేశారు. దాదాపు 10 ఏళ్ల క్రితం మొదలైన ఈ కార్యక్రమం ఏటేటా మరింత విస్తరిస్తోందని హర్షం వ్యక్తం చేశారు. చాలాకాలం తర్వాత అమర్‌నాథ్ యాత్ర ప్రారంభమైందన్న మోదీ, యాత్రికులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ భద్రాచలం ప్రాంతంలో మహిళలు మిల్లెట్లతో బిస్కెట్లు తయారు చేస్తున్నారనీ అవి లండన్‌కు కూడా ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. ఆదివాసి మహిళలు 'భద్రాద్రి మిల్లెట్ మ్యాజిక్' పేరిట బిస్కెట్లు తయారు చేస్తు వాటిని హైదరాబాద్ నుంచి లండన్‌కు కూడా ఎగుమతి చేస్తున్నారని ప్రధాని వెల్లడించారు. వాళ్లే పర్యావరణహితమైన గిరి శానిటరీ ప్యాడ్స్‌ను ఉత్పత్తి చేస్తున్నారనీ, 3నెలల్లోనే 40వేల ప్యాడ్స్‌ను తయారుచేశారని మోదీ ప్రశంసించారు. ఫుట్‌బాల్ ఆటగాళ్లకు కేంద్రంగా బోడోల్యాండ్ మారిందని ప్రధాని మోదీ అభినందించారు. పరిమిత వనరులతోనే సాధన చేసి అద్భుతంగా రాణిస్తున్నారని, దేశంలోని చిన్నారులకు వీరు ఆదర్శంగా మారారని కొనియాడారు. ఫిట్‌నెస్, ఊబకాయం తగ్గించుకోవడానికి ఆహారంలో నూనె వినియోగాన్ని 10 శాతం తగ్గించుకోవాలని సలహా ఇచ్చారు. మేఘాలయ ఎరీసిల్క్‌కు జీఐ ట్యాగ్ లభించిందని ప్రశంసించారు. పురుగులను చంపకుండా వస్త్రాన్ని తయారు చేయడం దీని ప్రత్యేకతని తెలిపారు.

# ఉత్తరకాశీలో వరదల బీభత్సం

### కుప్పకూలిన టూరిస్టు హోటల్, ఇద్దరు మృతి, మరో ఏడుగురు గల్లంతు

### చార్‌ధామ్ యాత్ర 24 గంటలపాటునిలిపివేత



**డెహ్రాడూన్,జూన్ 29:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తర కాశీ జిల్లాలో సంభవించిన అకస్మిక వరదల కారణంగా ఓ హోటల్ కుప్పకూలింది. దీంతో అక్కడే పనిచేస్తున్న 9మంది కార్మికులు గల్లంతయ్యారు. వారిలో ఇద్దరి మృతదేహాలు వెలికితీయగా, మరో ఏడుగురి కోసం ఇంకా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మరోవైపు భారీ వర్షాలు కారణంగా చార్ ధామ్ యాత్రను 24 గంటల పాటు నిలిపివేశారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, శనివారం బార్‌కోట్‌యమునోత్రి మార్గంలోని సిలాయ్ బాండ్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఆకస్మిక వరదలు కూడా సంభవించాయి. దీంతో నిర్మాణంలో ఉన్న ఓ హోటల్ ధ్వంసం కావడం వల్ల అక్కడే పనిచేస్తున్న 9మంది కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. వారిలో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. గల్లంతైన కార్మికులు నేపాల్ పౌరులుగా గుర్తించారు. ప్రమాద సమయంలో కార్మికులు గుడారాల్లో ఉన్నారని అధికారులు తెలిపారు. హోటల్ నిర్మాణం కోసం వచ్చిన కార్మికులకు యజమాని సమీపంలోనే క్యాంపును ఏర్పాటు చేశారని వెల్లడించారు. డెహ్రాడూన్, తెహ్రీ, పౌరి, హరిద్వార్, చంపావత్, నైనిటాల్, ఉధమ్ సింగ్ నగర్‌లోని కొన్ని ప్రదేశాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనావేసింది. చమోలి, పౌరి, డెహ్రాడూన్, రుద్రప్రయాగ్, ఇతర జిల్లాలతో సహా అనేక జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. నదులు ప్రమాదకరంగా ఒడ్డున ఉప్పొంగుతున్నది. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి స్పందించారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన కార్మికుల కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, సంబంధిత అధికారులతో తాను నిరంతరం సంప్రదిస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

## ఆస్కార్ కమిటీలో కమల్, ఖురానా: మొత్తం 19 విభాగాల్లో 11,120 మంది సభ్యులు

**లాస్‌ఏంజెల్స్,జూన్ 29:** ఆస్కార్ అవార్డుల కమిటీలో భారతీయ నటులకు సభ్యత్వం లభించింది. బహుభాషా నటుడు, నిర్మాత కమల్‌హాసన్‌తోపాటు, బాలివుడ్‌నటుడు ఆయుష్మాన్ ఖురానాలను ఈసారి ఆస్కార్‌పరిధిలోని అకాడమీ ఆఫ్‌మోషన్ పిక్చర్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్ విభాగం కమిటీలోకి ఆహ్వానించింది. ఈ కమిటీలో ప్రముఖ హాలీవుడ్ బాలీవుడ్‌నటుల తోపాటు టెక్నీషియన్లు, వివిధ విభాగాల్లో అత్యున్నతస్థాయి ప్రమాణాలు పాటించిన ప్రముఖులను ఆస్కార్ నామినేట్‌చేస్తుంది. ఈవిభాగంలో ఇప్పటివరకూ 534 మంది సభ్యులుగా ఉన్నారు. వీరితోపాటే ఆరియానా గ్రాండే, సెబాస్టియన్‌స్టాన్, జెరెమీ స్ట్రాంగ్



వంటివారిని కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఆస్కార్ అకాడమీ ఆహ్వానించింది. ఇప్పటికే ఆస్కార్‌లోని వివిధ విభాగాల్లో భారత్‌నుంచి డైరెక్టర్ కరన్ మాల్లీ, సినిమాటోగ్రాఫర్ రణబీర్ దాస్, కాస్ట్యూమ్ డిజైనర్ మాగ్జిమా బసు, డాక్యుమెంటరీ నిర్మాత స్మృతి ముంద్రా, నిర్మాత పాయల్‌కపాడియాలు కూడా ఉన్నారు. ఆస్కార్‌కు నామినేట్ అయిన అన్ని చిత్రాలను వీక్షించి వారు వోటింగ్ ఇస్తారు. వీరితోపాటే హాలివుడ్‌నుంచి దేవ్ బాటిస్టా, జాసన్ మమోవా, ఆబ్రే ప్లాజా, డేనియల్లీ డెడ్‌వైలర్, ఆండ్రూ స్కాట్‌తదితరులున్నారు. గిలియన్ ఆండర్సన్‌న నావోమి ఆకీ, మోనికా బార్బరో, ఓడీ కామర్ వంటి వారు కూడా సభ్యులుగా ఉన్నారు. ఆస్కార్ విన్నర్ మైకీ మ్యాడిసన్, అడ్రియానా పాజ్, సెబాస్టియన్ స్టాన్‌లు కూడా ఆస్కార్ ఆకాడమిలో సభ్యులే. కొత్తగా నామినేట్ అయినవారితో కలిపి ఇపుడున్న ఆస్కార్ కమిటీల సభ్యత్వాలు 10,143 నుంచి 11,120కి పెరిగింది. మొత్తం 19 విభాగాల్లో వీరంతా కొనసాగుతారు.




# బాబు షూరిటీ మోసం గ్యారంటీ

- ఈనెల 31 లోగా గ్రామ కమిటీలు వేయాలి
- కార్యకర్తలకు అండగా పార్టీ జిల్లా వైసీపీ అధ్యక్షుడు అమర్నాథ్

**చోడవరం, జూన్ 29, ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అయినప్పటికీ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమయ్యారని వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. ఆదివారం చోడవరం లక్ష్మమ్మ ఆలయం కళ్యాణ మండపంలో నిర్వహించిన చోడవరం మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ ప్రజలకు మోసం గ్యారంటీ అంటూ చలోక్తులు విసిరారు. ఏడాది కాలంలోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ వైఫల్యాలను తీవ్రంగా ఎండగట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్టీ కూడా కార్యకర్తలకు అండగా ఉంటుందని, ఈసారి కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. పార్టీ ఓటమికి కార్యకర్తలు మనస్ఫూర్తిగా పనిచేయకపోవడమేనని పార్టీ గుర్తించి ఇకనుంచి కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్నట్టు చెప్పారు. అలాగే జూలై 8వ తేదీన వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు గ్రామ గ్రామాన ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు. జూలై 31 లోగా గ్రామ కమిటీలు పూర్తి చేయాలని సూచించారు. పార్టీ కోసం కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పూనుకుంటుందని మండిపడ్డారు. మరోపక్క ఉద్యోగులను వేధిస్తుందని ఇందుకు తార్కానంగా బుచ్చయ్యపేట మండలం వడ్డాది కేజీబీవీ పిఓ అన్నపూర్ణ నీ మానసిక ఇబ్బందికి గురి చేయడం ఆమె ఆసుపత్రి లో చేరడం తాజాగా జరిగిన సంఘటనగా వివరించారు. గతంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఆమెను వేధించడం విచారకరమన్నారు. ఇలాంటి సంఘటనలను ప్రజలలో చైతన్యం తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు ఇంచార్జ్ కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కాదని కుట్ర ప్రభుత్వం రాజ్యమేలుతుందని మండిపడ్డారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో పేరుతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ఐదు వారాలపాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు మోసపూరిత మైనవని చెబుతూ సూపర్ సిక్స్ పథకాలు అమలు కాలేదని




చెప్పాలన్నారు. అలాగే కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని తద్వారా గ్రామ గ్రామీణ పార్టీ పటిష్టతకు మరింత కృషి చేయాలని కోరారు. గతంలో కాకుండా పార్టీలో కార్యకర్తలకు మరింత ప్రాధాన్యత పెరుగుతుందని కాబట్టి కార్యకర్తలు మరల పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు.కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచిన వారికే ఈరోజు వేధింపులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు పరిశీలకురాలు శోభా హేమావతి కూడా ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఎండగడుతూ ప్రతి కార్యకర్త సైనికులు వలే పనిచేసి మరల రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గూనూరు ఎర్రి నాయుడు, ఎంపీపీ కాసులమ్మ, జడ్పిటిసి శ్రీకాంత్, పార్టీ నాయకులు పల్లా నర్సింగరావు, దొండ రాంబాబు, బి సూర్య నారాయణ,ఎస్ సత్యారావు, ఓరుగంటి నెహ్రూ,బి శ్యామల మండలంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కూర్మ అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు

**చోడవరం, జూన్ 28, ప్రభాతవార్త**



చోడవరంలో ప్రారంభమైన శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవాల్లో భాగంగా రెండో రోజు ఆదివారం స్వామివారు కూర్మ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు కూర్మ జగన్నాధుని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జూలై 7వ ఆతేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా స్వామివారు రోజుకు అవతారంలో భక్తులకు దర్శనమిస్తారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## శ్రీ వరహావతారంలో దర్శనమిచ్చిన జగన్నాథుడు

**కసింకోట, జూన్ 29, ప్రభాతవార్త**



శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవ భాగంగా ఆదివారం శ్రీ జగన్నాథ స్వామి భక్తులకు రెండవ రోజు శ్రీ వరహా అవతారంలో దర్శనమిచ్చారు. ఆదివారం ఉదయం నుండి భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమాలు రేజేటి రామాచార్యులు పర్యవేక్షణలో జరుగుతున్నాయి.

## రోడ్డు ప్రమాదాల నివారణకు స్టాపర్లు ఏర్పాటు

**కసింకోట, జూన్ 29, ప్రభాతవార్త**




కసింకోట మండలంలో జాతీయ రహదారిపై ఇటీవల వరుస ప్రమాదాలు జరుగుతున్న విషయం తెలిసిందే. కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సైలు లక్ష్మణరావు మనోజ్ కుమార్ మండలంలో గల చెట్టి, సాగర్ సిమెంట్, రాంకో సిమెంట్ యాజమాన్యాలతో మాట్లాడి స్థాపకులు ఏర్పాటు చేశారు. మండలంలో కసింకోట బయ్యవరం, తాళ్లపాలెం, నర్సంగ పల్లి కూ పోలీసు సిబ్బంది సహాయంతో ఆదివారం ఏర్పాటు చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సీఐ స్వామి నాయుడు స్పెషల్ డ్రైవ్

**కసింకోట, జూన్ 29, ప్రభాతవార్త**



తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు కసింకోట పోలీస్ స్టేషన్ సిఐ అల్లు స్వామినాయుడు శనివారం రాత్రి స్వామి నాయుడు, ఎస్ఐ కే లక్ష్మణరావు వారి సిబ్బంది సహాయంతో కసింకోట మండలంలో స్పెషల్ డ్రైవ్ చేశారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో బైక్ హెల్మెట్ పెట్టుకోకపోయినా, వాహనాలు అతివేగంగా నడిపిన వారికి, అధిక లోడుతో వెళ్తున్న వాహనాలపై, సీట్ బెల్ట్, యూనిఫామ్ ధరించని వాహన డ్రైవర్ల పై జరిమానా విధించారు. వాహనదారులకు రోడ్డు ప్రమాదాల దృష్ట్యా జాగ్రత్తలు, అవగాహన కల్పించారు.

## అమ్మవారి ఆలయానికి ఆషాఢశోభ

**నక్కపల్లి, జూన్ 29, ప్రభాతవార్త**



ఆషాఢమాసం భక్తుల తాకిడితో అమ్మవారి ఆలయాలు కిటకిటలాడుతున్నాం. . వారాహి దీక్షలు చేపట్టే వారితో పాటు, ఆషాఢం మాసంలో పూజలు చేసే మహిళా భక్తులంతా అమ్మవారి ఆలయాలను దర్శించుకుంటున్నారు. నక్కపల్లి మండలం రేబాక గూడుపమ్మ తల్లి ఆలయాన్ని ఆదివారం ఉదయ 0 నుంచి సాయంత్రం వరకూ రికార్డు స్థాయిలో భక్తులు దర్శించుకున్నారు. మహిళలు కుంకుమపూజలు చేశారు. ఆలయంలో భక్తుల గోత్రనామాలతో పూజలు చేశారు. శ్రీసూక్తం, దుర్గాసూక్తం, అష్టోత్తర శతనామార్చన పూజలు చేశారు. అనేక దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో వంటలు చేస కుని భోజనాలు చేశారు. పిల్లలు ఎంతో ఉత్సాహంగా.. ఉల్లాసంగా గడిపారు. అమ్మవారి ఆలయం సందడిగా మారింది. ఆషాడం శోభతో పులకిస్తోంది.

## రాష్ట్ర కార్యాలయంలో లోకేష్ ను కలిసిన బుద్ద

**అనకాపల్లి, జూన్ 29, ప్రభాతవార్త**



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విస్తృత సమావేశం మంగళగిరి కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గొనడానికి విచ్చేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర విద్య ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ ని సమావేశంలో పాల్గొన్న మాజీ శాసనమండలి సభ్యులు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసారు. అనకాపల్లి పాడేరు నియోజకవర్గ సంస్థాగత ఎన్నికలు వివరాలను లోకేష్ కు బుద్ధ తెలిపారు.

## నేడు హోం అనిత మంత్రి రాక.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**




రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సోమవారం పాయకరావుపేట నియోజకవర్గంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలు విషయమై పర్యటించనున్నారని పాయకరావుపేట నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖపట్నం నుంచి నక్కపల్లి లో ఉన్న మంత్రి క్యాంప్ కార్యాలయానికి సోమవారం ఉదయం చేరుకుంటారని, అనంతరం క్యాంప్ కార్యాలయం వద్ద రైతులతో సమావేశం అవుతారని తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు పాయకరావుపేట పంచాయతీరాజ్ అతిథి గృహం వద్ద విజన్ 2047 కార్యక్రమానికి సంబంధించి హోం మంత్రి మాట్లాడుతారని .ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## పరిశ్రమలకు భూమిలు ఇచ్చేది లేదు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఏపీఐఐసి స్టీల్ ప్లాంట్ నిర్మాణం కోసం సేకరించే భూములను పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నామని ఎట్టి పరిస్థితుల భూములు ఇచ్చేది లేదని మండలంలోని డియల్ పురం రైతులు స్పష్టం చేశారు ఆదివారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ నాయకత్వంలో భూసేకరణ విషయమై ఇవ్వాలా లేదా అనే విషయంపై సమావేశాన్ని చర్చించారు అందరు ఏకాభిప్రాయంతో భూములు ఇచ్చేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవతారం రాజు, గింజల వెంకట రమణ, సూర్యనారాయణ రాజు ,గింజల చిన్న తాతారావు, గింజల అప్పారావు ,వెంకటరమణ, చిన్న, అయినంపూడి తాతారాజు ,అల్లు శివ ప్రసాదుల,తాతారావు, ప్రశదుల రమణ పలువురు రైతులు పాల్గొన్నారు.

## యోగ సాధకుల కోసం పతాంజలి యోగా శిక్షణ కేంద్రం

**చోడవరం, జూన్ 29, ప్రభాతవార్త**



యోగ సాధకుల కోసం చోడవరం గాంధీ గ్రామం శాంతినగర్ విజ్ఞాన్ స్కూల్ ఆవరణలో ఆదివారం పతాంజలి యోగ శిక్షణా కేంద్రం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు పతాంజలి మహర్షి కి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా గురువు బోగవిల్లి గణేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆసనాలు ధ్యానతో పాటు వివిధ రకాల ఆసనాల గురించి యోగ టీచర్ భోగవిల్లి గణేష్ వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చోడవరం చిన్నపిల్లల డాక్టర్ రేపాక బంగారు కృష్ణ మాట్లాడుతూ ఈరోజుల్లో ప్రతి ఒక్కరు యోగా సాధన చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నిత్యం బిజీగా ఉండే పరిస్థితుల్లో మనిషికి మనసుకు కాస్త ఉపశమనం కావాలని, సంపూర్ణ ఆరోగ్యం చేకూరాలని అన్నారు. అందుకు సరైన ఆలోచన అవగాహన కలగాలంటే నిత్యం యోగా సాధన చేయాలని వివరించారు. చోడవరం పతాంజలి యోగ కేంద్రం యోగా గురువు పుల్లేటి సతీష్ మాట్లాడుతూ యోగా సాధన వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పతాంజలి యోగా కేంద్రం చైర్మన్ పసుమర్తి శేష అశోక్ , యోగా కేంద్రం సభ్యులు దుర్గా విశ్వేశ్వర రావు, నరవ సంతోష్ కుమార్, కొసర తాతారావు ,శంకరు ,పుట్టా నరేష్, సత్యవరపు శ్రీనివాసరావు, సాయికుమార్, జగదీష్, కళ్యాణ్ కుమార్, రవితేజ కొట్టాపు హరి కిరణ్, మోహన్ ,పవన్ కుమార్, దొడ్డి జస్వంత తదితరులు పాల్గొన్నారు. యోగ సాధకులు యోగశిక్షణా తరగతుల కొరకు 9291276900 ఈ నెంబర్ ని సంప్రదించాలని కేంద్ర నిర్వాహకుడు గణేష్ తెలిపారు.

## మారేడిపూడి పరదేశి ఆధ్వర్యంలో 75వ వార్డ్ వైకాపా అధ్యక్షుడికి సత్కారం

**గాజువాక,జూన్ 29,ప్రభాతవార్త**



రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ [illegible] కార్యదర్శి, గాజువాక నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు మారేడుపూడి పరదేశి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 75 వ వార్డు అధ్యక్షులుగా నూతనగా నియమితులైన గొందేసి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) కు ఘనంగా సత్కరించారు. వార్డ్ అధ్యక్షులు నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో పరదేశీ మాట్లాడుతూ శ్రీనివాస రెడ్డి ప్రభుత్వ అధికారంలో ఉండేటప్పుడు కూడా వార్డ్ అధ్యక్షుడిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన,ప్రభుత్వ పథకాలన్నీ ప్రజల వద్దకు చేరే విధంగా కృషి చేశారని కొనియాడారు. రాజకీయంగా మరింతఉన్నత స్థానానికి చేరుకోవాలనిఆకాంక్షించారు. వార్డు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి) మాట్లాడుతూ వార్డ్ లో ఉన్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అందర్నీ కలుపుకొని పార్టీ బలోపేతం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ పెంటారావు, ములకలపల్లి వెంకటేష్, వంగలపూడి శ్రీను, పెద్దోడు కనకరాజు, పెట్లా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పని భారంతో మమ్మల్ని ఇబ్బందులకుగురి చేయొద్దు: పోస్టల్ ఉద్యోగులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న పని భారాన్ని తగ్గించాలని కోరుతూ పోస్టల్ గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు డిమాండ్ చేశారు. మండలంలో ఉపమాకలో ఆదివారం ఎలమంచిలి డివిజన్ పరిధిలో పోస్టల్ శాఖలో పనిచేస్తున్న గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు సమావేశమై తమ సమస్యలపై చర్చించారు.ఎస్ బి అకౌంట్ లు, ఐపిపిబి ఎకౌంట్లు, టీడీ, పాలసీలు, సుకన్య యోజన పథకం వంటి టార్గెట్లు తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తమ సమస్యలను దృష్టిలో పెట్టుకొని టార్గెట్లు తగ్గించాలని కోరారు. టార్గెట్ల భారం తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఎలమంచిలి డివిజన్ పరిధిలో ధర్నా చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ డివిజన్ కార్యదర్శి డి ఎస్ ఆర్ ప్రసాద్, మాజీ కార్యదర్శి కే. మనోహర్, యూనియన్ నాయకులు విశ్వేశ్వరరావు, వీరభద్రం, నరిశే దయానంద్,బివి రమణ, ఎస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు తల్లి విగ్రహాన్ని పట్టించుకునే వారు లేరా..

**ఎలమంచిలి, జూన్ 29, ప్రభాతవార్త**



పట్టణంలోని ఒక ప్రక్కన మున్సిపల్ కార్యాలయము మరో ప్రక్క తాసిల్దార్ కార్యాలయము మధ్యలో పివి కాంప్లెక్స్ వద్ద తెలుగు తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పివి కాంప్లెక్స్ ఒకటవ అంతస్తులు నాలుగు సచివాలయాల ఉద్యోగస్తులు తమ విధులు నిర్వహిస్తున్నారు. కానీ రోజు ఇదే మార్గం మీదుగా వెళ్లే వీరు కనీసం తెలుగు తల్లి విగ్రహం అత్యంత దారుణాస్థితిలో ఉన్న కనీసం ఎవరూ పట్టించుకోకపోవడం విశేషం. తెలుగు తల్లి తెలుగు ప్రజల సంస్కృతి యొక్క వ్యక్తిత్వం ఇది శ్రేయస్సు సాంప్రదాయం తెలుగు భాష యొక్క ప్రాముఖ్యతను సూచించే దేవతగా చిత్రీకంచబడింది. ఈ ప్రాంతం యొక్క వ్యవసాయ సమృద్ధి, శ్రేయస్సును సూచించడానికి ఆమె ఎడమ చేతిలో పంటను పట్టుకుని ప్రాతినిధ్యం వహిస్తుంది, ఆమె తన కుడి చేతిలో కలశం ధరించి, ఆమె తన ప్రజలకు తెచ్చే ఆశీర్వాదాలు అదృష్టాన్ని సూచిస్తుంది. సాంప్రదాయ తెలుగు దుస్తుల్లో అలంకరించబడిన తెలుగు తల్లి విగ్రహం ఇప్పుడు చేతులు విరిగిపోయి ఉండడం పలువురుని కలచవేస్తుంది. నాయకులు కానీ అధికారులు కానీ కనీసం విగ్రహానికి మరమ్మతులు చేద్దామన్న ఉద్దేశం కూడా రాకపోవడం విశేషం. ఇప్పటికైనా తెలుగు తల్లి విగ్రహానికి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## మహాన్యూస్‌పై దాడి అప్రజాస్వామికం భావ ప్రకటన స్వేచ్ఛకు విఘాతం

**నర్సీపట్నం, ప్రభాతవార్త**



హైదరాబాదులోని మహా టీవీ న్యూస్ ప్రధాన కార్యాలయం పై జరిగిన దాడిని, ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా ఉన్న మీడియా పట్ల ఈ విధంగా వ్యవహరించడం సరైంది కాదని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.బి.ఎల్. స్వామి , అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు జోగినాయుడు , జిల్లా కార్యదర్శి చంద్రరావు, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కిషోర్, ఖండించారు. వార్త ప్రసారాల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని ఖండించటం గాని ,చట్టపరంగా ముందుకు వెళ్ళటం గాని చేయాలే తప్ప మీడియా కార్యాలయాలపై దాడులకు దిగటం ప్రజాస్వామ్యంలో సరైంది కాదని అన్నారు. ఇలాంటి దాడులు రాజ్యాంగం ప్రసాదించిన భావ ప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగిస్తున్నాయని చెప్పారు.ఈ దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా సమావేశంలో వైకాపా రాష్ట్ర నేత "వీసం"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో అనకాపల్లిలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పాల్గొన్నారు. ఆ సందర్భంగా విడుదల చేసిన గోడ పత్రిక కార్యక్రమంలో పాల్గొని, మాజీ మంత్రి ,శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తో పాటు ఉత్తరాంధ్ర కన్వీనర్ కురసాల కన్నబాబు లతోపాటు పలువురు నాయకులతో పార్టీకి సంబంధించిన పలు విషయాలు మాట్లాడారు.

# అవి.. వీధి రహదారులా.. నీటి గుంతలా..!







**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఆ గ్రామ సచివాలయానికి శివారు గ్రామమైన గ్రామంలో వీధులు పరిస్థితి చూస్తే అధ్వానంగా కనిపిస్తున్నాయి. వర్షం పడితే చాలు ఎక్కడపడితే అక్కడ గోతుల్లో నీరు చేరి ఆ గ్రామస్తులు నడవలేని పరిస్థితిలో కనిపిస్తుంది. ప్రధానంగా గ్రామంలో వీధి కాలువలు సక్రమంగా లేకపోవడం వలన వర్షం వస్తే చాలు మురుగునీరు అంతా రోడ్లపై వర్షపు నీరు లాగా పారుతూ ఉంటుంది. ఆ విధమైన పరిస్థితి మధ్య ఆ గ్రామస్తులు రాకపోకలు కొనసాగిస్తున్నారు. మండలంలోని ఉపమాక శివారు మన బాల వాణి పాలెం లో ఈ పరిస్థితి నెలకొంది. వీధి కాలువలు సక్రంగా లేకపోవడం వలన వర్షపు నీరు చేరి రహదారి పైన పొర్లి పారడం వలన గుంతలు గుంతలు ఏర్పడి నానా అవస్థలు పడుతున్నారు. కాలువలు సక్రమంగా తీయకపోవడం వలన మురుగు చేరి వర్షం వచ్చే సమయంలో ఎటువంటి పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన చెందుతున్నారు. మా గ్రామం వైపు ఏ ఒక్క అధికారి కన్నెత్తి చూడకపోవడం వలన నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాకాలం ఇదే పరిస్థితి కొనసాగితే గ్రామంలో అనారోగ్య పరిస్థితులు వచ్చే అవకాశాలు ఉన్నాయని పలువురు వాపోతున్నారు. మరి అధికారులు పట్టించుకోని ఈ వర్షపు నీరు మురుగునీరు రోడ్డుపైకి రాకుండా చర్యలు చేపడతారో ..లేక అలాగే వదిలేస్తారు వేచి చూడాల్సిందే.!

Main tab page 7_Main tab page 7.qxd 6/30/2025 12:50 AM Page 1





# పుట్టగానే శిశువు చెత్త పాలు..!

*- మధురవాడలో విషాద ఘటన - చెత్తకుప్పలో నవజాత శిశువు మృతదేహం*

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

ఓ తల్లి కర్కశత్వం పుట్టిన బిడ్డను చెత్త పాలు చేసింది. తల్లి ప్రేమను అపహాస్యం చేసే జగుప్సాక రఘటన విశాఖ జిల్లాలోని మధురవాడలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. ఆదివారం ఉదయం మధురవాడ, రాజీవ్ గృహకల్ప అన్న క్యాంటీన్ వెనుక ప్రాంతంలో చెత్త కుప్పలో నవజాత శిశువు మృతదేహాన్ని స్థానికలు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. శిశువు పుట్టగానే చెత్త కుప్పలో పారేసినట్లు పోలీసులు గుర్తించారు. తదుపరి కాలనీలో పోలీసులు విచారణ చేశారు. పుట్టిన పసికందు మృతదేహాన్ని ఇలా చెత్త కుప్పలో ఎవరు పడేసిందీ తెలియాల్సి ఉంది. ఈ ఘటన స్థానికులను తీవ్రంగా కలచివేసింది.




# ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు..

**- చేపల మార్కెట్, కూరగాయలు మార్కెట్.. యానాద్రి కాలువ పరిశీలించిన ఎమ్మెల్యే సుందరపు...**

**ఎలమంచిలి, జూన్ 29,ప్రభాతవార్త**

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదివారం ఉదయం 6 గంటలకు ఆకస్మికంగా ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి లోని శుభ్రంగా లేదంటూ సిబ్బందిని హెచ్చరించారు. కుర్చీలు కింద వాడి పడేసిన దూది ఇతర వస్తువులను చూసి ఎమ్మెల్యే ఒక్కసారిగా అవాక్కయ్యారు, డాక్టర్ రోగులను పరీక్షించే గదిలో కూడా పరిశుభ్రంగా లేకుండా ఉండడంతో అసలు విధులు నిర్వహిస్తున్నారా లేదా అంటూ సిబ్బందిని అడిగారు. బాత్రూంలో ఎందుకు బ్లీచింగ్ వాడుతున్నారు అసలు బ్లీచింగ్ ఎందుకు వాడుతారో తెలుసా అంటూ ప్రశ్నించారు. ఆసుపత్రిలోని వాతావరణం పరిశుభ్రంగా లేదని ఇదే ఆఖరిసారిగా హెచ్చరిస్తున్నానని

మిగతా 8 లో..



# వైకాపాకు ఎదురుగాలి

*- పార్టీని వీడుతున్న శ్రేణులు*
*- అనకాపల్లిలో అమర్‌కు వెన్నుపోటు*
*- పార్టీకి షాక్ ఇచ్చిన దామా*
*- బలహీనపడుతున్న విశాఖ, అనకాపల్లి జిల్లాలు*

**విశాఖపట్నంప్రతినిధి, ప్రభాతవార్త**

విశాఖ, అనకాపల్లి జిల్లాలలో వైసీపీకి ఎదురుగాలి వీస్తుంది. పార్టీని వీడిపోయేవారు తప్ప వైసీపీలో చేరినవారు కనిపించడం లేదు. ఈ రెండు జిల్లాల విషయంలో పార్టీ అధినేత జగన్ నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరించడమే ఇందుకు కారణంగా చెప్పవచ్చు. గత ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం ఇందుకు నిదర్శనం. రెండు జిల్లాలలో బోణీ లేకుండా పోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయినప్పటికీ వైసీపీ మాత్రం పార్టీ బలోపేతం దిశగా చర్యలు చేపట్టలేదు. విశాఖ పగ్గాలు కె.కె. రాజుకు అప్పగించారు. ఈయన పార్టీ శ్రేణులు ఎందుకో అంతగా సహకరించడం లేదు. మహా నగరపాలక సంస్థ లో పూర్తి స్థాయి లో బలం ఉన్నప్పటికీ మేయర్ ఎన్నికలో వైసీపీ పరువు పొగొట్టుకుంది. అధిష్టానం సీనియర్ నేత బొత్స సత్యనారాయణ కు బాధ్యతలు అప్పగించింది. బొత్స నాయకత్వంలో క్యాంపు రాజకీయాలు నిర్వహించడంతో మేయర్ పీఠం చెఉక్క మేయర్ పీఠం చెక్కు చెదరదని అంతా భావించారు. కూటమి ఎమ్మెల్యేలు నాయకులలో కూడా గుబులు రేగింది. ఎందుకంటే క్యాంపు రాజకీయాలలో బొత్స అందె వేసిన చేయి. అనూహ్యంగా చివరి క్షణంలో కొందరు వైసీపీ కార్పొరేటర్లు కూటమి గూటికి చేరడంతో మేయర్ పీఠం అధికార పార్టీ చేజిక్కించుకుంది. మేయర్ పీఠం చేజారడంతో వైసీపీ శ్రేణులలో నిస్సత్తువ ఆవహించింది. పార్టీ భవిష్యత్తు డోలాయమానంలో పడింది. చాలామంది కూటమి నాయకులతో టచ్ లోకి వచ్చారు. కొంతమంది స్తబ్దుగా ఉండిపోయారు. ఒకరు ఒకరూ పార్టీ ని వీడు తున్నారు. తాజాగా జీవీఎంసీ 86 వ వార్డు అధ్యక్షుడు దామా సుబ్బారావు వైసీపీకి షాక్ ఇచ్చారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటానని, ఏడాది కాలంగా మనస్తాపంతో ఉన్నానని ఆదివారం వార్డు ముఖ్య కార్యకర్తల సమావేశంలో చెప్పారు. దామా పార్టీ లో సీఈసీ సభ్యులుగా, జిల్లా ఉపాధ్యక్షులుగా, పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి బాద్యతలను నిర్వహించడమే కాకుండా వైవీ సుబ్బారెడ్డి కి ముఖ్య





అనుచరుడు కూడా. వైసీపీ కార్యక్రమాలు చురుకుగా నిర్వహించే దామా అధిష్టానం తీరును ఎందుకు దుయ్యబట్టారు ? తనను నిర్లక్ష్యంగా చూసారని, కష్టపడే వారికి గుర్తింపు లేదని అన్నారు. వైసీపీ లో కమ్మ సామాజిక వర్గం నుంచి నాయకునిగా దామా వ్యవహరిస్తున్నారు. అయితే కమ్మ సామాజిక వర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు వైసీపీ అధిష్టానం ప్రయారిటీ ఇవ్వడం దామా కు నచ్చలేదని తెలుస్తుంది. కోటేశ్వరరావు తనయునికి కమ్మ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఇవ్వడం దామాకు నచ్చలేదని, ఇటువంటి కారణాల వలన ఏడాదిగా పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం. అందుకే శాసనసభ ఎన్నికల్లో దామా చురుకుగా లేరని అంటున్నారు. కాగా గాజువాక నియోజకవర్గం వరకూ చూస్తే విశాఖ నగరం కంటే బెటర్ గా కనిపిస్తుంది. తిప్పల దేవన్ రెడ్డి గాజువాక నియోజకవర్గం పగ్గాలు చేపట్టిన నాటినుండి పార్టీ కార్యక్రమాలు చురుకుగా జరుగుతున్నాయి. మేయర్ ఎన్నికలలో కూటమి నాయకులు కార్పొరేటర్ అయిన తన సోదరుడిని జనసేనలోకి తీసుకుని వైసీపీకి షాక్ ఇచ్చారు. అయితే దేవన్ రెడ్డి కూడా అంతే తెలివిగా తెలుగు దేశం కార్పొరేటర్ ను వైసీపీ లోకి తీసుకువచ్చి లెక్క సరిచేసారు. ఈ ట్విస్ట్ చూసి జగన్ ముచ్చటపడి ప్రత్యేకంగా పిలిపించుకుని అభినందించారు. గాజువాక ను మినహాయిస్తే మిగిలిన వార్డులలో కూడా అనేక సమస్యలు కనిపిస్తున్నాయి. ఈ సమస్యలను జిల్లా అధ్యక్షుడు కె కె రాజు ఎలా అధిగమిస్తారో వేచి చూడాలి.అనకాపల్లిలో అమర్ కు వెన్నుపోటు...?ఇక అనకాపల్లి జిల్లా వరకూ చూస్తే ఇక్కడ కూడా పరిస్థితులు ఆశాజనకంగా కనిపించడం లేదు. మంత్రిగా ఉన్నప్పుడు ఎవరినైతే నెత్తిన పెట్టుకున్నారో వారే వెన్నుపోటు కు సిద్ధపడుతుండడం విశేషం. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైసీపీలో పెను మార్పులు కనిపిస్తున్నాయి. అనకాపల్లి మండలంలో కొంతమంది వైసీపీ సర్పంచ్ లు జనసేన పార్టీ లో చేరేందుకు సమాయత్తం అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. వైసీపీ సర్పంచ్ లు పార్టీ మారడం వెనుక సూత్రదారి అమర్ ముఖ్య అనుచరుడు కావడం విశేషం. ఈ ముఖ్య అనుచరుడు గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు అనుంగు శిష్యుడు. కొణతాల ఎమ్మెల్యే గా గెలిచిన వెంటనే ఈ ముఖ్య అనుచరుడు స్తబ్దుగా మారిపోయారు. మొక్కుబడిగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, జనసేనకు కోవర్ట్‌గా మారారనే విమర్శలు ఇప్పటికే ఉన్నాయి. వైసీపీ సర్పంచ్ లు పార్టీ మారడంలో కీలక పాత్ర ఈయనదే. పైగా అన్నా నేను ఎల్లవేళలా నీ వెంటే అంటూ అమర్ వద్ద కబుర్లు చెబుతూ పార్టీ శ్రేణులను జనసేన వైపు మళ్లిస్తూ అద్భుతమైన డబుల్ రోల్ ను పోషిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. మరి అమర్ కు తెలుసా ? తనకు వెన్నుపోటు పొడుస్తున్న సదరు ముఖ్య అనుచరుడిపై చర్యలు చేపట్టగలరా ? కీలకమైన అనకాపల్లిలో సర్పంచ్ లు జారుకుంటే పరోక్షంగా ఈ ప్రభావం మిగిలిన నియోజకవర్గాలపై ఖచ్చితంగా పడుతుంది. దీనిని అమర్ ఎలా అధిగమిస్తారో వేచి చూడాల్సిందే.

## వైకాపా శాసన మండలి ప్రతిపక్ష నేత
# బొత్సను కలిసిన పార్టీ నాయకులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ను పాయకరావుపేట ,నక్కపల్లి మండలాలకు చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా అనకాపల్లిలో జరిగిన పార్టీ విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా కలిశారు. ఈ మేరకు పాయకరావుపేట నియోజకవర్గం సంబందించిన పలు విషయాలను వారితో మాట్లాడారు. అనంతరం పార్టీ మండల శాఖ అధ్యక్షులు సీరం నరసింహమూర్తి, చిక్కాల రామారావు, రాజా కన్నా, గొర్ల బాబురావు ,జగతా శ్రీనివాసరావు, దని శెట్టి బాబురావు లు కలసి ఉత్తరాంధ్ర పార్టీ ఇంచార్జ్, మాజీ మంత్రి కురసాల కన్నబాబును మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగుల ఆధ్వర్యంలో సత్కరించారు.



# పద్ధతి మార్చుకోకపోతే అరదండాలే..!

*- రౌడీలకు పోలీసుల స్ట్రాంగ్ వార్నింగ్*
*- చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలే*
*- సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు అన్నీ పోలీస్ స్టేషన్లో రౌడీషీటర్లకు కౌన్సిలింగ్*

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

రౌడీషీటర్ల తీరు మారకుంటే పీడీ యాక్ట్ అమలు చేస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి రౌడీ షీటర్లకు హెచ్చరించారు. జోన్1 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డీసీపీ అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు నార్త్ ఏసిపి అప్పలరాజు, ఈస్ట్ ఏసిపి లక్ష్మణమూర్తి, ద్వారక ఏసిపి నరసింహమూర్తి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లలో సంబంధిత అధికారుల చేత రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.. అలాగే జోన్ 2 పరిధిలోని లా అండ్ ఆర్డర్ డిసిపి మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు హార్బర్ ఎసిపి కాళిదాసు, సౌత్ ఏసిపి త్రినాధరావు, వెస్ట్ ఎసిపి వారి వారి పరిధిలో గల అన్ని పోలీస్ స్టేషన్లో సంబంధిత పోలీస్ అధికారుల చేత రౌడీ శీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహింప చేశారు.. ఈ సందర్భంగా రౌడీ షీటర్లతో పోలీస్ అధికారులు మాట్లాడుతూ రౌడీషీటర్లు నేరాలకు పాల్పడినా, ప్రోత్సహించినా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక కార్యకలాపాలు కొనసాగించేవారిపై గట్టి నిఘా ఉంటుం దని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగినవారిపై రౌడీషీట్లను తొలగించడానికి ఉన్నతాధికారులకు నివేది స్తామని వెల్లడించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రౌడీషీటర్లపై

మిగతా 8 లో..



# సామాజిక భవనానికి శంకుస్థాపన

**రాంబిల్లి, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తుందని ఎలమంచిలి నియోజకవర్గం శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదివారం జరిగిన భూమి పూజ కార్యక్రమంలో అన్నారు.రాంబిల్లి మండలం మామిడివాడ శివారు నారాయణపురం ఎస్సీ కాలనీలో ఆదివారం సామాజిక భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు.జిల్లా పరిషత్తు నిధులు 5 లక్షల రూపాయలు సామాజిక భవనానికి మంజూరయ్యాయి దీని నిర్మాణ పనులు సకాలంలో పూర్తిచేసి వినియోగంలోకి తెస్తామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే తమ లక్ష్యమని ఆయన చెప్పారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో సర్పంచ్ అప్పల నరస, జనసేన నాయకులు సేనాపతి సన్యాసిరావు ఎంపీటీసీ సభ్యురాలు సేనాపతిరత్నం, అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల ప్రవేశాలలో దేవవరం టాప్..!



*- దేవవరం ఆదర్శ పాఠశాలలో అధిక సంఖ్యలో విద్యార్థుల చేరికలు!*
*- అభినందించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి "లోకేష్"*

**నక్కపల్లి,జూన్ 28, ప్రభాతవార్త**

మండలంలోని దేవవరం మోడల్ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థుల ప్రవేశాలు ఊహించని రీతిలో కల్పించడం జరిగిందని మండలవిద్యాశాఖాధికారి కే.నరేష్ తెలిపారు. కేవలం శుక్రవారం ఒక్కరోజే పలు ప్రైవేట్ పాఠశాలలనుండి విద్యార్థులు 32 మంది అడ్మిషన్లు పొందడంతో పాఠశాల ఉపాధ్యాయులను ఎంఈవో నరేష్ తో పాటు, దేవవరం హైస్కూల్ హెచ్.ఎమ్ వేమగిరి నూకరాజు తదితరులు ఉపాధ్యాయులను అభినందించారు. పాఠశాల లో విద్యాబోధనతో పాటు పలు అంశాలపై ఉపాధ్యాయులు చేస్తున్న కృషే దీనికి నిదర్శనమన్నారు.శుక్రవారం పాఠశాలలో అడ్మిషన్లు పొందిన విద్యార్థుల వివరాలను నరేష్ పరిశీలించగా సమీపంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు అనగా సిద్దార్థ నుండి13మంది, చైతన్య నుండి03, కనోస్సా నుండి03, సన్ ఫ్లవర్ నుండి03, సమీపంలో అంగన్వాడీ నుండి 09 ఇతర పాఠశాలలనుండి

మిగతా 8 లో..

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీలు..



**తరువాయిలు..** మరలా నేను ఏ రోజైనా తనిఖీకి వస్తానని పరిశుభ్రంగా లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. అనంతరం ప్రసూతి వార్డులోని పరిశీలించారు. పట్టణములోని కూరగాయలు మార్కెట్, చేపల మార్కెట్ ను కూడా సందర్శించారు. చేపల మార్కెట్ లోని ఉన్న సమస్యలను ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ దృష్టికి చేపలు విక్రయించేవారు తీసుకొచ్చారు. మార్కెట్లో ని అపరిశుభ్రత ఎక్కువగా ఉంటుందంటూ చాలా దారుణంగా ఉందని ఇక్కడే తాము చేపలను విక్రయించే పరిస్థితి నెలకొందని ,వెంటనే సరైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో, ఎమ్మెల్యే కమిషనర్ ప్రసాద్ రాజు, పట్టణ ఎస్సై సావిత్రిని చేపల మార్కెట్ పై ప్రత్యేక దృష్టి సారించాలని అపరిశుభ్రత నెలకొనందని వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎవరైనా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు చేపట్టిన వారిపై చెత్తపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఎస్సైకి సూచించారు. అనంతరం కూరగాయల మార్కెట్ రోడ్డు మీద విక్రయిస్తున్నారు అంటూ ప్రశ్నించగా తాము పంటలు పండించి కూరగాయలు తీసుకొస్తున్నామని కానీ ఇక్కడే విక్రయించాలని, మార్కెట్లోనికి తీసుకు రాకూడదంటూ మమ్మల్ని అడ్డుకుంటున్నారంటూ రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఎమ్మెల్యే ఎవరైనా అమ్ముకోవచ్చని దీనిపై అధికారులతో సమావేశమై కూరగాయల మార్కెట్ ను విధివిధానాలను తీసుకువస్తానని వారికి హామీ ఇచ్చారు. ఎలమంచిలి పట్టణ ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న యానాద్రి కాలవ ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల్లో నాణ్యత లేదని కాంట్రాక్టర్ ఇష్టం వచ్చినట్లు చేసుకుంటూ వెళ్తున్నారా అని కమిషనర్ను ప్రశ్నించారు. దీనిపై కమిషనర్ మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి ఎమ్మెల్యే దృష్టికి అసలు కాంట్రాక్టర్ డిజైనే తనకు చూపించలేదని ఎన్నిసార్లు పిలిచినా రావడంలేదని ఎమ్మెల్యేలకు తెలపడంతో, ఎమ్మెల్యే కమిషనర్ను అసలు కాంట్రాక్టర్ ఎందుకు ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని వెంటనే కాంట్రాక్టర్ను ఆపమని కమిషనర్ కు సూచించారు. యానాద్రి కాలువ ఆధునికరించేందుకు ఎంతో కష్టపడి నిధులు తీసుకొచ్చానని ఇలా ఎవరికి వచ్చినట్టు వారు ఉంటే ఎలాగని కమిషనర్ను ప్రశ్నించగా, పూర్తిస్థాయిలో యానాద్రి కాలువ ఆక్రమణలను తొలగించి ఆధునికరించవలసిందిగా కమిషనర్ కు సూచించారు . ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు జనసేన నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, గంధం శివ, చిట్టిబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల ప్రవేశాలలో దేవవరం టాప్..

01 పాఠశాలలో చేరినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ ఈ పాఠశాలలో ప్రస్తుతం 123 మంది ఉన్నారని 160 వరకూ విద్యార్థులకు ప్రవేశాలను కల్పించి నాణ్యమైన విద్యా బోధన చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గ్రామస్తులు సహకారం మరువలేనిదన్నారు.ప్రభుత్వం విద్యార్థులకు,తల్లిదండ్రులకు అందిస్తున్న సేవలను ఉపాధ్యాయులు ప్రతీ ఇంటికీ తిరిగి అవగాహన కల్పిస్తున్నారన్నారు .రుచికరమైన భోజనం అందించడంతోపాటు విద్యామిత్ర కిట్ లను అందిస్తున్నామన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎంఈఓ నరేష్ తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు, పాఠశాల ఉపాధ్యాయులను అభినందించి తల్లిదండ్రులకు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ప్రతి పాఠశాల ముందడుగు వేయాలని ట్విట్టర్లో పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కే.నరేష్, దేవవరం హైస్కూల్ హెచ్.ఎమ్ వేమగిరి నూకరాజు, ఉపాధ్యాయులు పి వెంకటరావు, డి.ఆర్ కే శాస్త్రి,తదితరులు పాల్గొన్నారు.

## పద్ధతి మార్చుకోకపోతే అరదండాలే..

పీడీ యాక్టు ప్రయోగిస్తామని హెచ్చరించారు.అలాగే, మంచి ప్రవర్తన చూపిస్తూ చట్టాన్ని గౌరవించే రౌడీషీటర్లకు ప్రోత్సాహం అందించడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. అవసరమైతే వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.. కుటుంబ జీవితాన్ని హ్యాపీగా గడపండి..రౌడీలకు పెందుర్తి ఎస్సై స్వామి నాయుడు కౌన్సిలింగ్ , పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్లకు ఆదివారం సిఐ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఎస్సై స్వామి నాయుడు కౌన్సిలింగ్ నిర్వహించారు.కౌన్సిలింగ్ సమయంలో రౌడీషీటర్లకు తగిన మార్గదర్శకాలు అందించారు. భవిష్యత్తులో మంచి ప్రవర్తనతో ఉండాలన్నారు.. ఎటువంటి క్రిమినల్ కేసుల్లో ఇన్వాల్వ్ కాకుండా, కుటుంబ జీవితాన్ని శుభ్రంగా గడపాలని సూచించారు..మీరు చేసే తప్పుల వలన మీ కుటుంబాలను కష్టాల్లో పడేయొద్దని రౌడీలను హెచ్చరించారు..సామాజికంగా బాధ్యతతో మెలగాలని, చట్టాన్ని గౌరవించాలని, ఆచరణలో మార్పు చూపి సమాజంలో ఒక మంచి స్థానం సంపాదించుకోవాలని సూచించారు.

## లాడ్జిలో వ్యక్తి అనుమానాస్పద మృతి



**ఆరిలోవ, జూన్ 29, ప్రభాతవార్త**

ఆరిలోవ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ లాడ్జిలో వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. ఆరిలోవ సిఐ హెచ్. మల్లేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం కాకినాడకు చెందిన కుక్కల వాక్నాథ్ (34) అనే వ్యక్తి ఎంవిపి కాలనీలో ఉన్న సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో డేటా ఆపరేటర్ గా పని చేసేవాడు. ఉద్యోగాల బదిలీల నేపథ్యంలో శనివారం రాత్రి తన నలుగురు స్నేహితులతో కలిసి సరదాగా గడిపేందుకు హనుమంతువాక వద్ద ఉన్న పారామౌంట్ లార్జ్ తీసుకున్నారు. అయితే మరుసటి రోజు ఉదయాన్నే తన ఇద్దరు స్నేహితులు వెళ్లిపోగా.. మరో స్నేహితుడితో గుండెలో భారంగా ఉందని చెప్పి నిద్రించాడు. తీరా కాసేపటికి మంచంపై మృతి చెంది ఉండడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించారు. సీఐ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రామకృష్ణాపురంలో ఆక్రమణలు తొలగింపు



**ఆరిలోవ, జూన్ 29, ప్రభాతవార్త**

స్థానిక 13వ వార్డు రామకృష్ణాపురం సర్వే నెంబర్ 26,27లో ప్రభుత్వ భూములు ఆక్రమించి కొందరు మూడు షెడ్లు నిర్మాణం చేపట్టడంతో శనివారం జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారి తిరుపతిరావు, రెవెన్యూ అధికారులు కలిసి భారీ పోలీస్ బందోబస్తు మధ్య ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు తొలగించి ఆ స్థలంలో ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. స్థానికంగా ఏ విధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఆరిలోవ సిఐ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో భద్రత కల్పించారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తప్పవని జీవీఎంసీ, రెవెన్యూ అధికారులు హెచ్చరించారు. రోడ్డున పడ్డ దళిత కుటుంబాలు... గత 40 సంవత్సరాలుగా రామకృష్ణాపురం ప్రాంతంలోనే నివసిస్తున్నామని, ఈ స్థలంలో పందులు, పశువులు పెంచి జీవనం సాగించే వాళ్లమని, అయితే తాత్కాలికంగా వేసిన షెడ్లను అధికారులు తొలగించడంతో కుటుంబాలతో రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, వార్డ్ కార్పొరేటర్ కెల్లా సునీత చొరవ తీసుకొని మాకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## వైసిపి కార్యకర్తకు కోడిగుడ్ల రూ.15, 000 మెడికల్ సాయం



**విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త**

అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వైసిపి కార్యకర్తకు 41వ వార్డు కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ 41వ వార్డు వైఎస్ఆర్సీపీ అధ్యక్షుడు కోడిగుడ్ల శ్రీధర్ మెడికల్ ఖర్చులకు రూ. 15, 000 ఆర్థిక సహాయం అందజేశారు. 41వ వార్డు పరిధి సెబాస్టియన్ కాలనీలో నివాసం ఉంటున్న వైఎస్సార్సీపీ కార్యకర్త జామి రాజేష్ గత కొద్ది రోజులుగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నారని స్థానికుల ద్వారా విషయం తెలుసుకొని తక్షణమే స్పందించి కార్యకర్తకు అండగా నిలిచారు. ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి సొంత నిధులు అందజేసి ధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్ సంయుక్తంగా మాట్లాడుతూ పేద ప్రజలకు ఉచితంగా అందవలసిన ఆరోగ్యశ్రీ నీ కూటమి ప్రభుత్వం నీరు కారుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు వైయస్సార్ పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందించాలని దేశానికి ఆదర్శప్రాయంగా ఆరోగ్య శ్రీ ని ప్రవేశపెట్టారన్నారు. ఆయన తనయుడు ప్రజల గుండెచప్పుడు దగ్గరగా విన్న జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీని మరింత విస్తరించి పేదలకు అండగా నిలిచారన్నారు. నాయకుడంటే కేవలం ప్రజా సేవకుడే కాదని, వెనుక నడిచిన కార్యకర్తలకు కూడా అండగా నిలవాలన్నారు. రాజేష్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై నిత్యం వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటామని కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్, మధు, మురళి, వేలంగిణి రావు, ఈశ్వరి, దేవి, ఎలిషా వైఎస్సార్సీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి అరాచక రాజకీయాలు ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి

**గాజువాక,జూన్ 29,ప్రభాతవార్త**



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా రంజకమైన పరిపాలన చూసి ఓర్వలేక జగన్మోహన్ రెడ్డి ఓదార్పు పేరుతో శవ రాజకీయాలకు పాల్పడుతున్నారని, ప్రతిపక్షాలు చేస్తున్న చౌకబారూ రాజకీయాలు ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని గాజువాక నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం గాజువాక టీడీపీ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలిగించి పెట్టుబడి పెట్టాలని చూస్తున్న పారిశ్రామికవేత్తల్ని భయాందోళన చేయాలని జగన్మోహన్ రెడ్డి కుట్ర పన్ను తున్నారని అన్నారు. వైసిపి నాయకులు ఎన్ని డ్రామాలు ఆడినా రాష్ట్రంలో బ్రతికి బట్ట కట్టలేరన్నారు. ఏడాది పాలల్లో అభివృద్ధి,సంక్షేమం చేపట్టి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరుస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి పెద్దాడ సోమినాయుడు. జిల్లా బీసీ సెల్ కార్యదర్శి సీముసిరి.శ్రీనివాస్ రావు. దొమ్మేటి పెరిమాలు తదితరులు పాల్గొన్నారు.

## శంకరమఠంలో " కమలాకర కళాలయ " నూతన సంగీత కళా సాంస్కృతిక సంస్థ ప్రారంభం

**విశాఖపట్నం జూన్ 29 ప్రభాతవార్త**



ద్వారకా నగర్ శంకరమఠంలో ప్రముఖ మృదంగ విద్వాంసులు జి వెంకట్రావు సారధ్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన " కమలాకర కళాలయ " మృదంగ సంగీత వాద్య సాంస్కృతిక సంస్థ మంగళ వాయిద్య ముల నడుమ ఘనంగా ప్రారంభమైంది. నూతన సంగీత కళా సంస్థను కమలాకరరావు గారి తనయుడు కమలాకర యోగిష్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు . కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎం జలజాక్షి సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ కమలాకరరావు మృదంగ వాద్య కళాకారుడిగా సంగీత ప్రపంచానికి చేసిన కళా సేవలను కొనియాడారు. మృదంగ వాద్య నాదంలో దాగి ఉన్న మాధుర్యాన్ని సంగీత అభిమానులకు అందించిన ఘనత ఒక్క కమలాకరరావుకే దక్కుతుందన్నారు. వారి పేరున సంగీత సంస్థను ఏర్పాటు చేసిన జి వెంకట్రావుని అభినందించారు. ఈ సభలో డాక్టర్ టి రవి రాజ్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం వి రాజశేఖర్ తదితర సంగీత ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. సభానంతరం డాక్టర్ శ్రీ ద్వారం త్యాగరాజు సమక్షంలో ద్వారం మ్యూజిక్ అకాడమీ విద్యార్థిని విద్యార్థులచే సంగీత గాత్ర కచేరి తదుపరి జి వెంకట్రావు వారి శిష్య బృందంచే మృదంగ లయ విన్యాసం వీనుల విందుగా సాగింది. కార్యక్రమంలో కళాభిమానులు నగరానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## వేదమంత్రాల మధ్య ఉపాధ్యాయుల పదవీ విరమణ

**పద్మనాభం, జూన్ 29, ప్రభాతవార్త**



మండలంలో రెడ్డిపల్లి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు ఎం సన్యాసిరావు, ఇదే పాఠశాలలో ఒకేషనల్ ఉపాధ్యాయుడుగా పనిచేసిన పి అప్పారావులు సోమవారంతో పదవీ విరమణ చేయనున్నారు. అయితే ముందస్తుగా వర్షం కారణంగా పద్మనాభం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ రహదారి బంగ్లాలో ఘనంగా ఈ పదవీ విరమణ కార్యక్రమంను నిర్వహించారు.వీరిని డి ఈ ఒ పేమకుమార్ , మాజీ ఎమ్మెల్సీ పి.రఘువర్మ, ఎంపీపీ రాంబాబు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గిరిబాబు, మాజీ జెడ్పీటీసీ దాము,ఆసరా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు జగదీషబాబు, అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, అలాగే అప్పారావును జామి మండలం నుండి వచ్చిన నాయకులు కుటుంబ సభ్యులు వేద మంత్రాల మధ్య బహుమతులు, శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు ఆదిబాబు, సన్యాసినాయుడు, ఈశ్వరరావు, సర్పంచ్ చిన్నారావు, బి సత్యనారాయణ, బి శ్రీను,పాల్గొన్నారు.

## ఆర్టీఈ అడ్మిషన్ల లోటుపాట్లపై విద్యాశాఖ ప్రత్యేక దృష్టి సారించాలి

**ఆరిలోవ, జూన్ 29, ప్రభాతవార్త**

పేద విద్యార్థుల విద్యాభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్న ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం (ఆర్టీఈ) అడ్మిషన్ల లోటుపాట్లపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని రాష్ట్ర సమగ్ర శిక్షణ ఉన్నతాధికారులకు లేక ద్వారా తెలియజేసినట్లు చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫొరం అధ్యక్షురాలు గుండు ధనలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలు, వివిధ యాజమాన్య పాఠశాలలో, విద్యా హక్కు చట్టం 2009, సెక్షన్ 12 (1)() ప్రభుత్వ రాష్ట్ర వ్యాప్తంగా మొదటి రౌండ్లో కేటాయించిన అడ్మిషన్ లో అధిక శాతం పాఠశాలల యాజమాన్యాలు నిరాకరిస్తున్న విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వానికి నివేదించమన్నారు. పాఠశాలల యాజమాన్యాలు అసలు ఎందుకు నిరాకరిస్తున్నారో సంబంధిత పాఠశాలల వారి తోలు వారి అసోసియేషన్ తోను ప్రభుత్వం సమావేశాన్ని ఏర్పాటు చేసి వారి లోటుపాట్లు ఇబ్బంది తదితర అభిప్రాయాలను పరిశీలనలోకి తీసుకోవలసిన అవశ్యకత ఉందన్నారు. ప్రతి ఏడాది ఆర్టీఈ అడ్మిషన్ల ప్రారంభంలో ఇవే సమస్యలు పునరావృతం అవుతున్న నేపద్యాన ఇటు విద్యార్థులు పాటు తల్లిదండ్రులు బాధలో ఆ వేదనలో వారణాతీతంగా ఉంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులు భవిష్యత్తులో దృష్టిలో ఉంచుకొని, ప్రణాళిక యుతంగా అడుగులు వేసి ఆర్టిఇ చట్టాన్ని పరిరక్షిస్తూ భవిష్యత్తులో న్యాయస్థానాల్లో న్యాయపరమైన ఇబ్బందులు రాకుండా బాలల హక్కులను కాపాడాలని కోరినట్లు ధనలక్ష్మి కోరారు.

## శ్రీ కృష్ణాపురం గురుకులంలో టీసీలు కోసం విద్యార్థులు అవస్థలు

***టీసీలు కావాలంటే డబ్బులు కట్టవలసిందే..!-గురుకులం సిబ్బంది తీరుపై విద్యార్థులు గగ్గోలు***

**ఆరిలోవ, ప్రభాతవార్త**







స్థానిక 13వ శ్రీకృష్ణాపురం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాలలో పదోవ తరగతి, ఇంటర్మీడియట్ పాసైన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందక నానా అవస్థలు పడుతు న్నారు. వివరాల్లోకి వెళ్తే... విద్యార్థులు ఏడాది కాలమంతా రాత్రింపగలు ఎంతో కష్టపడి చదివి పై చదువులకు వెళ్లేందుకు ఆశగా సర్టిఫికెట్లు, టీసీల కోసం గురుకులం పాఠశాలకు వెళ్తే వారికి నిరాశే మిగులుతుంది. టీసీలు మీ సర్టిఫికెట్లు ఇవ్వబోమని గురుకులం సిబ్బంది చెప్పడంతో కొన్ని రోజులుగా పాఠశాల ఎదుట విద్యార్థులు పడిగాల్పులు కాస్తున్నారు. మీ టీసీలు, సర్టిఫికెట్లు కావాలంటే ప్రతి విద్యార్థి తప్పనిసరిగా 700 రూపాయలు చెల్లిస్తే గాని టీసీలు ఇవ్వమని, మీరు చదువుకున్న తరగతి గదిలో ఫ్యాన్లు లైట్లు పగలగొట్టారని, కనుక డబ్బులు చెల్లిస్తే గాని టీసీలు ఇవ్వబోమని గురుకులం పాఠశాల సిబ్బంది చెబుతున్నారని విద్యార్థులు తెలియజేశారు. మా సర్టిఫికెట్లు, టీసీలు ఇవ్వకపోతే మేమందరం ఈ ఏడాది ఖాళీగా ఉండవలసి వస్తుందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని పాఠశాల విద్యార్థులందరూ ఆశగా ఎదురుచూస్తున్నారు.

**పరిశీలన చేసి చర్యలు తీసుకుంటాం...**

ఉమ్మడి విశాఖ జిల్లా గురుకులం పాఠశాలల సమన్వయకర్త (ఇంచార్జ్) రామకృష్ణ గురుకులం పాఠశాలసిబ్బంది విద్యార్థుల నుండి సర్టిఫికెట్లు, టీసీలకు గాను 700 రూపాయలు వసూలు చేస్తున్నారని వచ్చిన ఆరోపణలపై పరిశీలన చేసి చర్యలు తీసుకుంటామని ఉమ్మడి విశాఖ జిల్లా గురుకులం పాఠశాలల సమన్వయకర్త రామకృష్ణ తెలిపారు. దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులకు గురవుతారని,ఈ విషయంపై విద్యార్థులకు టీసీలు అప్పగిస్తామని తెలిపారు.అయితే గురుకులం సిబ్బంది ఈ విధంగా చేయడం సరికాదని పూర్తి వివరాలు తెలుసుకొని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## పద్మనాభం జంక్షన్‌లో పేన ఇండియా.. సినిమా షూటింగ్ సందడి

**పద్మనాభం, జూన్ 29, ప్రభాతవార్త**



పద్మనాభం జంక్షన్లో ఆదివారం అనగా దేవి మూవీస్ బ్యానర్ పై నిర్మిస్తున్న పేన ఇండియా సినిమా షూటింగ్ సందడి నెలకొంది. ఈ చిత్రానికి పద్మనాభం మండలం కుర్రపల్లికి చెందిన రాజాసాగి సత్యనారాయణరాజు నిర్మాతకాగా, పంపాన వెంకట్ డైరెక్టర్గా వ్యవహరి స్తున్నారు. అలాగే తొలి పరిచయంగా కథానాయకుడు రోహిన్,కదానాయికగా హారిక నిటిస్తున్నారని నిర్మాత సత్యనారాయణరాజు చెప్పారు. అయితే విలన్లపై క్లైమాక్స్ సన్నివేశాలను చిత్రీకరించారు.

## కూర్మావతారంలో శ్రీ జగన్నాథుడు

**విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త**



టర్నర్ చౌల్ట్రీ ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ జగన్నాథ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రథ యాత్ర దశావతార మహోత్సవాల సందర్భంగా ఆదివారం శ్రీ జగన్నాథ స్వామివారు కూర్మావతారంలో భక్తుల కు దర్శనమిచ్చారు. శ్రీ వైఖానస ఆగమ సంప్రదా యంలో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం రథయాత్ర మహోత్సవాలలో పాల్గొన్న భక్తులకు అన్న సంతర్పణ చేశారు. సాయంత్రం చిన్నారులతో ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శన అందరిని అలరించింది.

## దేవాంగ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల ప్రదానం

**గాజువాక, జూన్ 29, ప్రభాతవార్త**



చదువుతో పాటు లక్ష్యాన్ని నిర్దేశించుకొని భావి భారత పౌరులురుగా ఎదగాలని సీఎంఆర్ సంస్థల అధినేత మావూరి వెంకట రమణ కోరారు. జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గాజువాక క్లబ్ ఫంక్షన్ హాల్లో ప్రతిభ పురస్కార ప్రదానోత్సవం2025 పేరిట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సంఘం చైర్మన్ ఉప్పు సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెంకట రమణ మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో పురస్కారాల ద్వారా వారిని చైతన్యపరుస్తున్నామని చెప్పారు.దేవాంగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు.ఆర్థిక భారంతో చదువుకు దూరం కాకూడదని అటువంటి వారికి ప్రోత్సాహాన్నిస్తున్నామని తెలిపారు.జిల్లా నలుమూలల నుండి వందలాది విద్యార్థులు,వారి తల్లిదండ్రులు తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బొమ్మన సత్యరాజ్ కుమార్,కార్యదర్శి చల్లా నాగేశ్వరరావు, మావూరి రామారావు,కాలెపు సదాశివ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకుందాం

**విశాఖపట్నం, జూన్ 29, ప్రభాత వార్త**



ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వందే. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల ను చేర్పించి, మంచి విద్యను అందించి, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించి ప్రభుత్వ పాఠశాలను విద్యా కేంద్రాలుగా మార్చుకుందామని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహనరావు పిలుపిచ్చారు. ఆదివారం విశాఖపట్నం జిల్లా యుటిఎఫ్ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు దాసరి నాగేశ్వరరావు అధ్యక్షతన ఎన్ఏడీ లోని జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతు ప్రభుత్వం జీవో 19 ద్వారా 9 రకాల పాఠశాలలు ఏర్పాటు చేసిందని, 9652మోడల్ ప్రాథమిక పాఠశాలు, 1 10 తరగతుల ఉన్నత పాఠశాలలో 1552, ప్రాథమికోన్నత పాఠశాలలు అప్గ్రేడ్ చేసి 779 ఉన్నత పాఠశాలలు. ఫౌండేషన్ పాఠశాలలో 5000, బేసిక్ ప్రాథమిక పాఠశాలలో 19,000 ఏర్పాటు చేశారని అన్నారు. ఫౌండేషన్ మరియు బేసిక్ ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ పాఠశాలలు గా మారే ప్రమాదం ఉందని వీటిని బలమైన పాఠశాల లుగా మార్చుకోవాల్సిన అవసరం ఉందని తద్వారా ప్రభుత్వ విద్యారంగ మనుగడ సాధ్యపడుతుందని. జీవో 22 ద్వారా జరిగిన ఉపాధ్యాయుల బదిలీ లలో 67732 మంది బదిలీ అయ్యారు, 4779 మందికి ప్రమోషన్ రావడం జరిగింది. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని దానికి అనుగుణంగా విద్యా విధానాన్ని అమలు చేయాలని అన్నారు. పాఠశాల పని వేళల్లో బోధనేతర పనులు, శిక్షణా తరగతులు లేకుండా చూడాలని కోరారు. అదేవిధంగా ఆర్థిక బకాయిలు చెల్లించాలని, పీఆర్సీ కమీషన్ నియమించి, 30 ఐఆర్ ప్రకటించాలని, డీఏ లను చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధానకార్యదర్శి టి ఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో పిల్లల ను చేర్పించుటకు నమోదు డ్రైవ్ ను జులై 5 వరుకు చేపట్టాలని యుటిఎఫ్ కేడర్ అంతా నమోదు కార్యక్రమం లో పాల్గొనాలని 10మంది పిల్లలను చేర్పించిన వారిని మండలస్థాయి లో,20మంది పిల్లలు చేర్పించిన వారిని జిల్లా స్థాయిలో అభినందన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఎన్ ప్రభాకర్, రోంగలి ఉమాదేవి,కోశాధికారి కె. రాంబాబు, జిల్లా పూర్వ ప్రధాన కార్యదర్శి టి అప్పారావు, జిల్లా కార్యదర్శులు చుక్క సత్యం, రిజ్వాన్,రియాజ్, సీనియర్ నాయకులు బి జనార్ధన్ వివిధ మండలాల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విశాఖలో పోలీసుల నాఖాబంధి

**- 48 ముఖ్య కూడళ్లలో విస్తృతంగా వాహనాల తనిఖీ - పలువురిపై కేసులు నమోదు**

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



విశాఖ నగరంలోని అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి, ప్రజల భద్రత కోసం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు నాకాబంది నిర్వహించారు..శనివారం రాత్రి 9 గంటల నుండి 10 గంటల వరకూ నగరంలోని అన్ని ముఖ్యమైన కూడళ్ల వ ద్దనాకాబంధీ నిర్వహించారు.. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మద్యం సేవించి వాహనం నడపడం,నిర్లక్ష్యంగా డ్రైవింగ్, అధిక లోడ్ ఉన్న వాహనాలు, వాహన రికార్డుల పరిశీలన, ఇతర చట్ట వ్యతిరేక కార్యక్రమాలు కట్టడికి, ముమ్మర తనిఖీలను నిర్వహించినట్టు పోలీస్ అధికారులు తెలిపారు..48 ముఖ్య కూడళ్లలో జరిగిన ఈ తనిఖీలలో 115 వాహనాలు తనిఖీ చేశారు.కాగా ఈ తనిఖీలలో 60 హెల్మెట్, 16 నో నంబర్ ప్లేట్, 3 త్రిబుల్ రైడింగ్, 12 సెల్ ఫోన్ డ్రైవింగ్,19 మోటార్ వెహికల్ కేసులు నమోదు చేశారు.

## జూలై 8న మాధవధార కుంచుమాంబ అమ్మవారి పండుగ


**మాధవధార, జూన్ 29, ప్రభాతవార్త**



మాధవధార గ్రామదేవతలు కుంచుమాంబ, కనకమహాలక్ష్మి, కొత్త మహ లక్ష్మి అమ్మవార్ల పండుగల మహోత్సవాల్లో భక్తులందరూ పాల్గొనాలని శ్రీ మాధవ యువజన సమాజం కమిటీ, గ్రామ పెద్దలు కోరుతున్నారు. జూలై3 గురువారం పండుగ చాటింపు,4వ తేదిన శుక్రవారం అమ్మవారి సంత, 5వ తేదిన శనివారం సత్తెమ్మ తల్లికి ఒరెం,6వ తేదిన ఆదివారం మరిడమ్మ తల్లికి ఒరెం, 7వ తేదిన సోమవారం కుంచుమాంబ అమ్మవారి తొలివేల్పు,8వ తేదిన మంగళవారం కుంచుమాంబ అమ్మవారి ప్రధాన పండుగ,15వ తేదిన మంగళవారం కుంచుమాంబ అమ్మవారి మారువారం,17వ తేదిన గురువారం కనకమహాలక్ష్మి అమ్మవారి పండుగ, 20వ తేదిన ఆదివారం కొత్తమహాలక్ష్మి అమ్మవారి పండుగ నిర్వహించనున్నారు. గ్రామ అమ్మవారి పూజారులు కంచరాన వారి కుటుంబ సభ్యులు కంచరాన జగదీష్, కంచరాన వరదరాజులు పూజారులుగా వ్యవహరిస్తున్నారు.అమ్మవారి పండుగలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీ మాధవ యువజన సమాజం కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు తెలిపారు.

## వైభవంగా శ్రీ సత్తెమ్మ తల్లి పండగ మహోత్సవం

**గాజువాక,జూన్ 29,ప్రభాతవార్త**



జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి గ్రామ దేవత శ్రీ సత్తెమ్మ తల్లి మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో గాజువాక మొదటి శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య పాల్గొని అమ్మవారికి పసుపు కుంకుమలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 87వ వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రగాఢ వేణుబాబు, ఇల్లపు రాము, ముద్దపు దామోదర్, బోండా గోవిందరాజులు, క్రరీ నాగేశ్వరరావు, గుంట్ల శ్రీను, ఆదినారాయణ, అంజి మేస్త్రి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, RUDOLF JOSEPH KALYANI GRESSIEUX W/O RUDOLF JOSEPH GRESSIEUX previously called MANCHI PALLI KALYANI R/O 15-249/1, SEC:4, VISHNUPURI COLONY, ARILOVA, VIZAG now changed my name from MANCHIPALLI KALYANI to RUDOLF JOSEPH KALYANI GRESSIEUX. Henceforth I will be called as RUDOLF JOSEPH KALYANI GRESSIEUX for all purposes. (Ro.No.12241)

★ I, SRIKAKULAPU RAMANA S/O SRIKAKULAPU JOGA RAO previously called SRIKAKOLAM RAMANA R/O 2-28-99, KUMMARA VEEDHI, PEDAGANTYADA, VIZAG now changed my name from SRIKAKOLAM RAMANA to SRIKAKULAPU RAMANA. Hence forth I will be called as SRIKAKULAPU RAMANA for all purposes. (Ro.No.12247)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

Main tab page 62_Main tab page 62.qxd 6/30/2025 12:39 AM Page 1






## పీఎం జన్మన్ పథకాలు అమలు సంతృప్తికరం:

### కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ సెక్షన్ అధికారి ఆదిత్య గోష్పైన్

**పాడేరు, జూన్ 29, ప్రభాతవార్త**



కేంద్ర వ్యవహారాల శాఖ సెక్షన్ అధికారి ఆదిత్య గోష్పైన్ పాడేరు మండలంలో పర్యటించి కేంద్ర ప్రభుత్వం ఆదివాసి గిరిజనుల (పివిటిజి) సంక్షేమానికి అభివృద్ధికి అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరును పరిశీలించారు. ఆదివారం పాడేరు మండలం మోదాపల్లి గ్రామంలో కాఫీ తోటలను పరిశీలించారు. కాఫీ తోటలు, మిరియాల సాగులో రైతులకు ఏడాదికి ఎంత ఆదాయం పొందుతున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. కాఫీ మిరియాల సాగులో ఎకరాకు ఏడాదికి రూ. లక్ష రూపాయలు ఆదాయం వస్తుందని రైతులు వివరించారు. వనుగుపల్లి పంచాయతీ ముంతమామిడి గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో నిర్మించిన బహుళ ప్రయోజన భవనాన్ని పరిశీలించారు. బహుళ ప్రయోజన భవనాల ఉపయోగాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మోదాపల్లి, వంతాడపల్లి పంచాయతీ సప్పిపుట్టు పివిటిజి గ్రామాల్లో పర్యటించారు. ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో నిర్మించిన గృహ నిర్మాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పీఎం జన్ మన్ గృహాలకు నిధులు మంజూరు చేస్తున్నామని తరగతి గతిన గృహాలు నిర్మించుకొని గృహప్రవేశాలు చేయాలని లబ్ధిదారులకు సూచించారు. గృహ నిర్మాణాలు పూర్తిచేసిన లబ్ధిదారులకు అందిన బిల్లులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. సప్పిపుట్టు, మోదాపల్లి గ్రామాలలో అంగన్వాడీ భవనాలను పరిశీలించారు. పీఎం జన్ మన్ పథకాలు, డీపజుగా కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఆధార్ కార్డులు, బ్యాంకు ఖాతాలు, ఆయుష్మాన్ భారత్ కార్డులు జారీ, పీఎం జన్ మన్ గృహాలు మంజూరు తదితర అంశాలపై అధికారులను, లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఏఈ దుర్గాప్రసాద్, ట్రై కార్ సహాయకులు ఎన్. సీతారామయ్య, పీఎంయు అధికారి రాజేష్ పాల్గొన్నారు.

## 9న సమ్మె జయప్రదం చేయండి

**రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త**



9తేదీన కార్మికుల సమస్యలు పరిస్కారం కోరుతూ కార్మిక సంఘాల తలపెట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రంపచోడ వరం జిల్లా అధ్యక్షు రాలు మట్ల వాణిశ్రీ ఆదివారం పిలుపుని చ్చారు. ఆదివారం రాజవొమ్మంగిలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రామరాజు అధ్యక్షతన సిఐటియు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా హాజరైన సిఐటియు జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ. బ్రిటిష్ వాడితో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం మోడీ మతోన్మాద ప్రభుత్వం భారతీయ కార్మిక వర్గాన్ని యాజమాన్యాలకు బానిసలుగా మార్చేందుకు నాలుగు లేబర్ కోడ్లు తెచ్చిందని విమర్శిం చారు. స్కీం వర్కర్లైన అంగన్వాడి, ఆశ,మిడ్డే మిల్స్ కార్మికులకు కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని,భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధించాలని,వారి పెండింగ్ క్లైములు చెల్లించాలని డిమాండ్ చేశారు.కార్మికులు అందరూ కూడా ఈ సమ్మెను బలపరచడం ద్వారా మోడీ కార్పొరేట్ మతోన్మాద విధానాలను తిప్పికొట్టాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను త్రిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి శ్రీను, కె వెంకటలక్ష్మి, సిహెచ్ కుమారి, సత్యవతి, సిహెచ్ రాంబాబు, పి ప్రసాద్ పాల్గొన్నారు.

## సొసైటీ అధ్యక్షులు పదవి గిరిజనులకే ఇవ్వాలి

### - సొసైటీ డైరెక్టర్ గంపా నాగరాజు డిమాండ్

**రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో భూములు పట్టాదారు పాస్ పుస్తకాలు 80 శాతం మంది ఓటర్లు సొసైటీలో గిరిజనులే ఇందులో డైరెక్టర్లు ఉండగా సొసైటీ అధ్యక్షులుగా మాత్రం గిరిజనేతరులే ఉంటున్నారని ఇప్పుడు గిరిజనులకే సొసైటీ అధ్యక్షులు పదవి ఇవ్వాలని సొసైటీ డైరెక్టర్ గంపా నాగరాజు ఆదివారం ఓ ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు. గిరిజనేతరులకు సొసైటీ అధ్యక్ష పదవులు ఇస్తున్నారో బహిర్గతం చేయాలన్నారు. సొసైటీలో గిరిజన డైరెక్టర్లు ఉన్నప్పటికీ వారికి సొసైటీ అధ్యక్షులు పదవి ఎందుకు ఇవ్వకూడదో అభ్యంతరాలు తెలపాలన్నారు. సొసైటీ అధ్యక్షులుగా గిరిజనులకు ఇవ్వకపోతే సొసైటీలో జరుగుతున్న అవినీతిని, అవకతవకలను పూర్తిస్థాయిలో సమాచార చట్ట ప్రకారం బట్టబయలు అవుతాయని ఇందులో తిమింగలాలు చాలా ఉన్నాయన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేసి గిరిజనులకే సొసైటీ అధ్యక్షులు పదవి ఇచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు.

## మేకలు గొర్రెలకు డీవార్మింగ్ వేయించాలి

**రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త**



మండలంలో అన్ని ప్రాంతాల్లో ఉన్న మేకలు, గొర్రెలకు నులిపురుగులు నివారణకు డీవార్మింగ్ మాత్రలను తప్పనిసరిగా వేయించాలని డా. తరుణ్ కుమార్ తెలిపారు. మండలంలో 3,500 మేకలు, 1,500 గొర్రెలకు డీ వార్మింగ్ (నులిపురుగులు నివారణ) కు మాత్రలు వచ్చాయని అన్నారు. ప్రతీ రైతు గ్రామాల్లో సచివాలయ పశు వైద్య సహాయకులు నిర్వహించే కార్యక్రమాలను వినియోగించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో డా. తరుణ్ కుమార్, ఎల్. ఎస్.ఏ లక్ష్మణరావు, ఏ. హెచ్. ఏ. సి. హెచ్. రాజు పాల్గొన్నారు.

## నేడు చికిలింతలో వనవాసీ ఉచిత వైద్యశిబిరం

**రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త**

సోమవారం చికిలింత గ్రామంలో వనవాసీ కళ్యాణ్ ఆశ్రమం ద్వారా ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు పూసం మల్లుదొర తెలిపారు. విశాఖపట్నం వనవాసీ కళ్యాణ్ ఆశ్రమ వైద్యులు డా. శ్రీనివాస్ వైద్య పరీక్షలను చేసి మందులను ఇస్తారని అన్నారు.

## టార్పాలిన్ లను సద్వినియోగం చేసుకోండి: ఎఫ్‌పీఓ డైరెక్టర్ ఇంద్ర రాణి

**చింతపల్లి, జూన్ 29, ప్రభాతవార్త**



భారతీయ చిరుధాన్యాల పరిశోధనా సంస్థ (ఐ ఐ ఎం ఆర్) వారి సహకారం తో లంబసింగి ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ ద్వారా అందజేసిన టార్పాలిన్ లను సద్వినియోగం చేసుకోవాలని ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల ఎఫ్ పి ఓ డైరెక్టర్ కూడా ఇంద్ర రాణి అన్నారు. ట్రైబల్ ప్రొడక్ట్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్ద (ఐ ఐఎంఆర్ )వారి సహకారంతో అందచేసిన టార్పాలిన్ లను సొసైటీలో సభ్యులు గా ఉన్న ఎస్. సి రైతు సభ్యులకు బోర్డు సభ్యుల సమక్షంలో ఆదివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు ఉత్పత్తి దారుల సంఘంలో సభ్యులుగా ఉన్నటువంటి ఎస్ సీ రైతులు ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లో చేరుట వలన నాబార్డ్ మరియు భారతీయ చిరుధాన్యాల పరిశోధన సంస్ద వంటి సంస్థల ద్వారా అందించు పథకాలు వినియోగించు కోవచ్చని సూచించారు. అదే క్రమంలో రైతులు పండిచిన పంటలను నేరుగా అమ్మకుండా విలువ జోడింపు చేసి అమ్మకాలు చేయడం ద్వారా గిట్టుబాటు ధర పొందవచ్చన్నారు ఈ ఫుడ్ ప్రాసెసింగ్ కు సంబంధించి ఆసక్తి గల రైతులు సంఘంలో సభ్యులు గా చేరితే ప్రయోజనాలు పొందవచ్చని చెప్పారు. చిరుధాన్య విత్తనాలైన కొర్రలు, చోళ్ళు,సామెలు, జొన్నలు కూడా అందుబాటులో వున్నాయని, కావలసిన రైతు ఉచితం పొందాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు.

# పంచాయితీ తీర్మానంతో చాపరాయి ఐటిడీఏకు విలీనం

**డుంబ్రిగుడరూరల్, జూన్ 29, ప్రభాతవార్త**




ప్రపంచంలో పేరుగాంచిన ప్రముఖ పర్యటక కేంద్రంచాపరాయి జలవిహారిని పంచాయితీ తీర్మానంతో ఐటిడీఏకు విలీనం చేయడం జరిగిందని పోతంగి పంచాయితీ సర్పంచ్ వెంకటరావు అన్నారు. ఆదివారం చాపరాయి జలవిహారిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీర్మానం ప్రకారం పోతంగి పంచాయతీ సంబంధించిన పదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఐ టి డి ఏ అధికారులు హామీ ఇచ్చారని చెప్పారు. మొదట ఐదు మందికి ఉద్యోగం కల్పించి మిగతా ఐదు మందికి దఫళ వారీగా కల్పిస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారని చెప్పారు. స్థానిక పంచాయతీ నిరుద్యోగ యువతకు కాదని మరో ఏడు మంది కొల్లాపుట్ ఏకో టూరిజం వారికి చాపరాయి జలవిహారిలో ఉద్యోగాలు కల్పించడం సరికాదన్నారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు లేక రోడ్డున పడ్డారని చెప్పారు. గత 2009 నుంచి 2022 23 వరకు టెండర్ ద్వారా పంచాయితీకి ఆదాయం వచ్చేదన్నారు. దాంతో చాపరాయి జలవిహారిలో పంచాయితీ నుంచి సుమారు 15 మంది యువతకు ఉపాధి అవకాశం ఉండేదని చెప్పారు. ప్రస్తుతం ఐటీడీఏ లో విలీనం చేయడం వల్ల స్థానిక నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలు లేక రోడ్డున పడ్డారని చెప్పారు. అప్పటి ఐటీడీఏ పీవో చాపరాయి అభివృద్ధి కొరకు పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులతో తీర్మానం చేయించి ఇక్కడి గిరిజనులకు ఉపాధి కల్పిస్తామని చెప్పి కేవలం 5 మందికి మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించడం సరికాదన్నారు. స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండాఏకో టూరిజం వారికి చాపరాయి జలవిహారిలో ఉద్యోగాలు కల్పించడం బాధాకరమన్నారు. స్థానికులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఐటిడిఏ అధికారులు మభ్యపెట్టి మోసం చేసిందని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఏకో టూరిజం వారికి పంపించి స్థానికులకు మాత్రమే ఉద్యోగ అవకాశం కల్పించాలని అన్నారు. పార్కింగ్ ద్వారా వచ్చే సొమ్ము, లేదా టికెట్ ద్వారా వచ్చే ఆదాయంలో 25 పంచాయితీకి కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని సర్పంచ్ చెప్పారు. సమస్యను పరిష్కరించకపోతే చాపరాయి జలవిహారిని తాళాలు వేసి పంచాయతీ ద్వారా టెండర్ జరిగేలా పంచాయతీ తీర్మానం చేస్తామని సర్పంచ్ హెచ్చరించారు.

## అనంతగిరి మండల టిడిపి సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా డప్పోడి వెంకటరమణ నియామకం

**పాడేరు, జూన్ 29, ప్రభాతవార**



అనంతగిరి మండలం తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా పాడేరు నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు డప్పోడి వెంకటరమణ (బుజ్జి) నియమితులయ్యారు. పాడేరు 10వ క్లస్టర్ ఇంచార్జిగా, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులుగా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి వెంకటరమణ పార్టీ కి అందించిన సేవలను గుర్తింపుగా అధిష్టానం ఈ బాధ్యతలను అప్పగించింది. దీనికి సంబంధించిన నియామక పత్రాన్ని అందుకున్నారు. తన సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిన తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకి, ఆంధ్రప్రదేశ్ మానవ వనరులు ఐటీ శాఖ, తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కి, తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకి, పాడేరు ఇన్చార్జికి వెంకటరమణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకులుగా నియమించి తనపై మరింత బాధ్యతను పెంచారని ఆయన పేర్కొన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఆయన అన్నారు.

## గిరి జాగృతి మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

**హుకుంపేట, జూన్ 29, ప్రభాతవార్త**



మండలంలో గూడ గ్రామంలో ఆదివారం జరిగిన మెగా కంటి వైద్య శిబిరానికివిశేష స్పందన లభించింది. వైద్య శిబిరంలో200 మంది మహిళలకు పిల్లలకు వృద్ధులకు కంటి పరీక్ష చేయడం జరిగింది 30 మంది వరకు కంటి ఆపరేషన్ కోసం గుర్తించడం జరిగింది కంటి అద్దాలు అవసరం ఉన్నవాళ్లు 30 మంది గా గుర్తించడం జరిగింది. గిరిజాగృతి అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశాఖశంకర్ ఫౌండేషన్ వారు సౌజన్యంతో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మెగా కంటి వైద్య శిబిరమునకు గొచ్చరి కోడేలి మత్రిపుట్టు వల్లంగిపుట్టు గూడ బీరం మోలియా పుట్టు కులపాడు గ్రామాల నుండి భారీ ఎత్తున వైద్య శిబిరంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలోమోరి సింహాచలం గిరిజాగృతి అధ్యక్షులు కంబిడి వెంకటరత్నం బాకూరు చిన్న సింహాచలం తలారి జానకిరామ్ భాస్కర్ రావు మాస్టర్ సొంటిన రాజు బాబు సర్పంచ్ జ్ఞాన ప్రకాష్ సరోజిని , మచ్చులింగం , నాగేశ్వరరావు , శంకర్ ఫౌండేషన్ తరపున మేనేజర్ చంద్రశేఖర్ డాక్టర్ విజయ తదితరులు పాల్గొన్నారు .

## వర్షం వస్తే డ్రైనేజీ అస్తవ్యస్తం

**హుకుంపేట, జూన్ 29, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. కాలువలు పూడుకు పోవడంతో మురికి నీటి ప్రవాహం స్తంభించి పోయింది. దీనికితోడు వర్షాలు కురుస్తుండడంతో రహదారులపైకి చెత్తాచెదారం వచ్చేస్తోంది. మండల కేంద్రంలోఉన్న మురుగు కాలువలు అక్కడక్కడ పూడుకుపోయింది. దీంతో చిన్నపాటి వర్షం వస్తే చాలు వరద నీరు రోడ్లపై ఏరులై పారుతోంది. కాలువల్లోని చెత్తాచెదారం చిందరవందరవుతోంది. రోడ్లపై పోగులుగా చెత్త పేరుకుపోతోంది. దీనికితోడు భరించలేని దుర్వాసన వెదజల్లడంతో ప్రజలు ప్రత్యక్ష నరకం చూస్తున్నారు. సమస్య తెలిసినప్పటికీ అధికారులు అప్పుడప్పుడు చుట్టం చూపుల పరిశుభ్రత కార్యక్రమాలు చేస్తుంటారు తప్ప పూర్తిస్థాయి డ్రైనేజీ పూడికతీత తీయడం లేదు.ప్రజా ప్రతినిధులు , అధికారుల సైతం ఇదే రోడ్డుమీద ప్రతిరోజు నడుస్తున్నారే తప్ప దుర్గంధం పట్టించుకునే పాపానికి పోవడం లేదని స్థానిక ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని, పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని మండలవాసులు కోరారు.

## నాణ్యత లోపంతో బస్కీ తారు రోడ్డు నిర్మాణం

### - ఇష్టారాజ్యంగా నిర్మాణం చేపడుతున్న గుత్తేదారుడు పెసా కార్యదర్శి పొద్దు బాలదేవ్

**అరకులోయ, జూన్ 29, ప్రభాతవార్త**



అరకులోయ మండలం లోని మారుమూల బస్కి రోడ్డు నిర్మాణం గుత్తేదారుడు నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఇష్టరాజ్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నారని, సంబంధిత అధికారులు పర్యవేక్షణ కూడా కొరవడిందని, తక్షణమే జిల్లా అధికారులు స్పందించి నాణ్యమైన రోడ్డు నిర్మాణం జరిగేలా చూడాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, పెసా కార్యదర్శి పొద్దు బాలదేవ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన బస్కి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా బాలదేవ్ మాట్లాడుతూ నందిగుడ జంక్షన్ నుండి బస్కి వరకు రోడ్డు తారు రోడ్డు నిర్మాణం కోసం పంచాయితీ రాజ్ ప్రాజెక్టు ఇంప్లిమెంట్ యూనిట్ నిధులు 3 కోట్ల 30 లక్షలు మంజూరు చేశారని, ప్రాజెక్టు ఇంప్లిమెంట్ యూనిట్ ద్వారా గుత్తేదారు రోడ్డు పనులు చేస్తున్నారని, సీసీ ర్యాంపుల వద్ద మట్టి తీసి వదిలేశారని తెలిపారు. దీనివలన వర్షాలకు కనీసం ద్విచక్ర వాహనాలు కూడా ప్రయాణం చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. అలాగే బస్కీ నుండి నందిగూడ జంక్షన్ వరకు రోడ్డు పై తారు పూసి వదిలేశారని , కొన్ని నెలల్లోనే పెచ్చులు ఊడిపోతాయని, నాణ్యత లేని రోడ్డు నిర్మాణ పనులపై తక్షణమే సంబంధిత శాఖ అధికారులు స్పందించాలన్నారు. బస్కి తారు రోడ్డు పనులు నాణ్యతతో కూడిన విధంగా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షం లో జిల్లా కలెక్టర్, విజిలెన్స్ అధికారులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ప్రభుదాస్, హరి, చంటి, కొర్రా మత్యరాజు, ధనేశ్వరావు పాల్గొన్నారు.

## వంతెనకు మరమ్మత్తులు చేయరూ...


**రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త**



జడ్డంగి గ్రామ మదేరు వాగుపై జడ్డంగి.. దొనేలపాలెం గ్రామ రహదారి నిర్మాణంలో భాగంగారూ. 2.50 కోట్లు వ్యయంతో గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో ఐ. ఏ. పి. నిధులుతో వంతెనను నిర్మించారు. ఈ వంతెనపై జడ్డంగి, చిన్నయ్యపాలెం, ఉప్పరివీధి, జమ్మిచావిడి, రేవటిపాలెం, కె.వెలగలపాలెం, పి. వెలగలపాలెం, దొనెలపాలెం, గొబ్బిలమడుగు, బోనంగిపాలెం గ్రామాలకు చెందిన వారు విద్య,వైద్యం, నిత్యావసరాల కోసం రాకపోకలను సాగిస్తారు.వంతేన భాగం పూర్తిగా పాడయి గోతులుగా ఏర్పడ్డాయి. జడ్డంగి నుండి అడ్డతీగల మండలం డి. భీమవరం వెళ్లే ఈ రహదారి రెండు మండల ప్రజలకు కూడా ఉపయోగకరం. వంతెన మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడు కలెక్టరేట్ ముట్టడించనున్న వైసీపీ పంచాయతీ రాజ్ విభాగం

**కొయ్యూరు జూన్ 29 ప్రభాతవార్త**



సమస్యల సాధన నిమిత్తం వైసిపి పంచాయతీ రాజ్ విభాగ ఆధ్వర్యంలో ఈనెల 30న పార్టీ అధిష్టానం పిలుపుమేరకు జిల్లా కలెక్టరేట్ ముట్టడించనున్నట్టు వైసీపీ జిల్లా పంచాయతీ రాజ్ విభాగ అధ్యక్షుడు, మండల వైసీపీ అధ్యక్షుడు బిడిజన అప్పారావు తెలిపారు. ఈ మేరకు ఆదివారం వైసీపీ రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ అచ్యుత్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు నర్సి కృష్ణ, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు ముసిలినాయుడు, నాయకులు ఉల్లి రామ్మూర్తి, నర్సి కిరణ్, కాకర బాలరాజు, దిబ్బా కుమారి, దిబ్బా రాజబాబు లతో కలిసి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉపాధి పనుల అవినీతిపై విచారణ జరిపించాలని, ఉపాధి పనులు గ్రామపంచాయతీల ద్వారానే జరిపించాలని, కూలీలకు సకాలంలో బిల్లులు చెల్లించాలని, సర్పంచులకు తల్లికి వందనం వర్తింపజేయాలని, 15వ ఆర్థిక సంఘం నిధులు తక్షణమే జమ చేయాలని, బిల్లుల చెల్లింపులో రాజకీయ జోక్యం నివారించాలని తదితర సమస్యలతో కూడిన మెమోరాండాన్ని కలెక్టర్కు అందించనున్నట్టు ఆయన వివరించారు. శాంతియుతంగానే ఈ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు.

## కాడేలి పంచాయతీలో టిడిపి గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

**పాడేరు, జూన్ 29, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఆదివారం ఉదయం 10 గంటలకు పాడేరు మండలం కాడేలి పంచాయతీ లో టిడిపి గ్రామ కమిటీ సంస్థాగత ఎన్నికలు పాడేరు మండల 10 క్లస్టర్ డప్పోడి వెంకటరమణ (బుజ్జి ) అధ్యక్షతన నిర్వహించారు. నియోజక వర్గ సంస్థాగత ఎన్నిక లపరిశీలకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో మరియు పాడేరు మండల గ్రామ కమిటీ ఎన్నికల పరిశీలకులు వంతల నాగేశ్వరావు సమక్షంలి పారదర్శకంగా ఏకగ్రీవంగా కమిటీ ఎన్నుకున్నారు. పంచాయితీ గ్రామ కమిటీ అధ్యక్షురాలు గా మునగ కనకరత్నం కార్యదర్శిగా శస్తి కుమారి మరియు కార్యవర్గ సభ్యులు మొత్తం పది మంది ఎన్నుకోబడినారు ఎన్నుకున్న సభ్యులను పార్టీ క్రియా శీల సభ్యులు సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించి బాధ్యతలు స్వీకరింపబడ్డారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,రాష్ట్ర తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బొర్రా విజయ రాణి, కోడా సురేష్ కుమార్, శోభా శ్రీనివాసరావు, లగిసపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, యూనిట్ ఇంచార్జ్ బర్సింగ్ శ్రీనివాసరావు, బూత్ కన్వీనర్ డప్పోడి కళ్యాణం సరమండ సుమన్, పాడేరు మండల నాయకులు జవ్వాది మహేష్, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇల్లు దగ్ధం...! - 5 లక్షల ఆస్తి నష్టం

**కూనవరం, జూన్ 29, ప్రభాతవార్త**



కూనవరం మండలం గండి కొత్తగూడెం గ్రామంలో శనివారం రాత్రి విద్యుత్ షాట్ సర్క్యూట్ తో తెల్లం వెంకయ్య ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. సుమారు ఐదు లక్షల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది. బాధిత కుటుంబం కట్టుబట్టలతో బయటకు రావడం జరిగింది. ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని ఆదివారం ఉదయం వీఆర్వో రాజారావు సందర్శించి 4 లక్షల 50 వేల రూపాయలు నష్టం జరిగినట్లు అంచనా వేశారు. బాధిత కుటుంబాన్ని సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి బాబు బొ ర్రయ్య, గిరిజన సంఘం నాయకులు తెల్లం తమ్మయ్య, పొడియం రామారావు, కన్నయ్యలు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, పక్కా గృహాన్ని మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## విధుల్లోకి చేరిన ఉపాధ్యాయులకు అభినందన

**గరివిడి జూన్,29 ప్రభాతవార్త:** గరివిడి ఉన్నత పాఠశాలలో ఎనిమిది ఏళ్ళు పనిచేసి బదిలీ అయిన టీచర్లు, కొత్తగా వేర్వేరు పాఠశాల ల నుండి బదిలీ పై వచ్చి జాయిన్ అయిన 12 మంది ఉపాధ్యాయులకు పాఠశాల ప్రాంగణంలో ఘనసత్కార కార్యక్రమం జరిగింది. బదిలీ ఉపాధ్యాయులకు వీడ్కోలు, కొత్తగా బదిలీ పై వచ్చి జాయిన్ అయిన వారికి స్వాగతం పలికారు. ప్రస్తుత పాఠశాల



ప్రధానోపాధ్యాయిని ఎం.నిర్మల,అధ్యక్షత న జరిగిన సత్కార కార్యక్రమంలో ఉపాధ్యాయులు సేవలను హెచ్. ఎం. నిర్మల కొనియాడారు. అలాగే పూర్వ హెచ్. ఎం.బి.లీలాకుమారి,ఉపాధ్యాయులు ఎ. రవిశంకర్, ఎల్.విజయలక్ష్మి, ఆర్.శంకర రావు,ఎం.వి.రమణ,ఆర్.లావణ్య లత, కె.అరుణ శ్రీ,జ్యోతి, ఉమ,ఆలమూరు సత్య శ్రీనివాస్, మానాప్రగడ సాహితీ,గట్టు అప్పారావు, బి.బంగార్రాజు, ఆర్.రమేష్,నారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు. ఒకరిని ఒకరు గౌరవించుకొని ఆత్మీయతను పంచుకున్నారు.తమ అనుభవాలను, తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. కార్యక్రమం ఆసాంతం ఉల్లాసంగా సాగింది.

## సాలూరు మునిసిపాలిటీకి ఏమైంది?!

**సాలూరు, జూన్ 29, ప్రభాతవార్త:** సాలూరు మున్సిపాల్టీ అంటే ఒకప్పుడు బ్రాండ్ ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న మున్సిపల్ అధికారులు అక్కడ లేనిది ఇక్కడ ఏముందో అని పరిశీలించే స్టేజ్ లో ఉండేది కానీ ఇప్పుడు సీన్ మొత్తం రివర్స్ అయిపోయింది. గత ఆరేళ్లలో 18 మంది కమీషనర్లు ఇలావచ్చి అలా వెళ్ళిపోయారు. గత 2019 లో కొత్త కమీషనర్ గా నూకేశ్వరరావు వచ్చి ఏడాదిపాటు ఉండి పదవీ విరమణ చేశారు. అక్కడి నుండి కమీషనర్లు వచ్చారు వెళ్ళారు అన్నట్లుగా బదిలీలా పరంపర సాగింది. అలాగే ఇంచార్జ్ కమీషనర్ల పాలన కొంతకాలం మున్సిపాల్టీని నెట్టుకొని రావడంతో పట్టణ అభివృద్ధి పూర్తిగా చిన్నా భిన్నమైంది. ఇదిలాఉంచితే 2023 లో కమీషనర్ హెచ్ శంకర్రావు తన ఆఫీస్ చాంబర్లో లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. దీంతో మున్సిపాల్టీ పేరు మళ్లీ రాష్ట్రం మొత్తం వినపడింది అలాగే ఈనెల 13వ తేదీన కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సీపాన.జయరాం ఆదాయానికి మించిన ఆస్తులు ఉండడంతో ఏసీబీ అధికారులు అరెస్ట్ చేయడంతో మళ్లీ మున్సిపాల్టీ చరిత్ర కెక్కింది. దీనికి తోడు పాలకవర్గం పాలన పడకయ్యడంతో పట్టణ అభివృద్ధి పూర్తిగా డామేజ్ అయ్యింది.కట్ చేస్తే ఈ మున్సిపాలిటీకి ఏమైందని ఒకవేపు అరెస్టులు ఇంకోవైపు బదిలీలు అని పట్టణంలో పెద్ద టాక్ నడుస్తుంది.

## 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో 'కిమిడి'

**చీపురుపల్లి , జూన్ 29, ప్రభాతవార్త:** ఇంటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్వహించిన ప్రత్యేక శిబిరంలో విజయనగరం జిల్లా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సారథలో జరిగిన ఈ సమావేశంలోదేశం కిమిడి నాగార్జున పాల్గొని తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కార్యక్రమాల పైన జరిగిన సమీక్షలో భాగస్వాములయ్యారు. కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన "సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి టీడీపీ" కార్యక్రమంలో పాల్గొని తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కార్యక్రమాల పైన ఇంటింటికి ప్రచారం చేయుట కొరకు శ్రేణులకు పిలుపునిచ్చారు.

## వైకాపా రాష్ట్ర కల్చరల్ విభాగం కార్యదర్శిగా విజయ్ కుమార్

**కురుపాం,జూన్ 29 ప్రభాతవార్త :** వైయస్సార్సీపి రాష్ట్ర కల్చరల్ విభాగం కార్యదర్శిగా రౌత్ విజయ్ కుమార్‌ని నియమించారు, ఈ మేరకు పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



ఆదేశాలతో ఉత్తర్వులు జారీ అయ్యాయి. వైస్సార్ సీపీ రాష్ట్ర కల్చరల్ విభాగ సెక్రటరీ గా నియమించిన సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి పాముల పుష్ప శ్రీవాణి , పార్వతీపురం మన్యం జిల్లా వైసిపి అధ్యక్షులు శత్రుశర్ల పరీక్షిత్ రాజు కు విజయ్‌కుమార్ సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. పెదమేరంగి గ్రామానికి చెందిన రౌతు విజయ్ కుమార్ గతంలో మండల విద్యాధికారిగా పనిచేసి రిటైర్ అయ్యారు. మంచి కవిగా అనేక పుస్తకాలు రచించారు. రౌతు వాసు మాస్టర్, అజయ్, జియ్యమ్మవలస మండల నాయకులు వెంకట రమణ తదితరులు పాల్గున్నారు.

## చంద్రరావు మాస్టారుకు వ్యాసమహర్షి పురస్కారం

**గజపతినగరం, జూన్ 29, ప్రభాతవార్త:** మండలంలోని మర్రివలస ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కనకల చంద్రావు వ్యాస మహర్షి అవార్డుకు ఎంపిక అయ్యారు. ప్రతి ఏటా జాతీయ హిందూ ఉపాధ్యాయ సమితి(గుంటూరు) ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న వ్యాస మహర్షి పురస్కార, ఈ సంవత్సరానికి గాను ఉపాధ్యాయుడు కనకల చంద్రరావును ఎంపిక చేసినట్లు ఎంపిక కమిటీ సభ్యులు పేర్కొన్నారు. చదువుతోపాటుగా నైతిక విలువలు, పర్యావరణ



పరిరక్షణ, ఆధ్యాత్మిక విలువలతో కూడిన బోధన అందిస్తున్నందుకుగాను చంద్ర రావు మాస్టర్ ని ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు జాతీయ హిందూ ఉపాధ్యాయ సమితి పేర్కొంది. జూలై 13వ తేదిన బాపట్లలో జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందుకోనున్నట్లు చంద్రావు మాస్టారు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రావు మాస్టారు కు మండల ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు.

## 'రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు'

**పాచిపెంట ,జూన్ 29, ప్రభాతవార్త :** ఎరువుల డీలర్లు రైతులను ఇబ్బంది ఇబ్బంది పెట్టినట్లయితే డీలర్లపై చట్టారీత్యా కఠిన చర్యలు చెప్పవని మండల వ్యవసాయ అధికారి స్పష్టంచేశారు. రైతులు ఎరువులు దుకాణంనకు వచ్చినప్పుడు వారితో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వారి అడిగిన ఎరువులు మాత్రమే ఎరువులు డీలర్లు ఇవ్వాలని, డీలర్లకు నచ్చిన ఎరువులు రైతులకు అంటగట్టినట్లయితే డీలర్లకు చర్యలు



తప్పవని ఆయన అన్నారు. మండల కేంద్రమైన పాచిపెంట కృష్ణ ఎరువుల దుకాణాన్ని ఏవో ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పి కొనవలస రైతు కొట్టాడ సత్యనారాయణ మాట్లాడుతూ ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని దుకాణదారుల నుంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎరువులతో పాటు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని రైతుకు ఇచ్చే ఎరువుల ఉపయోగాలను కూడా రైతుకు తెలియజేయాలని రైతు ఏ పంటకు ఎరువు తీసుకు వెళుతున్నాడో కనుక్కొని సరియైన ఎరువులు మాత్రమే రైతుకు అందజేయాలని సూచించారు . డీలర్లురికార్డులు పక్కాగా నిర్వహించాలని లేనియెడల చట్టపరమైన చర్యలకు బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు.

## ఎన్నికల హామీలను విస్మరించి డైవర్షన్ పాలిటిక్స్: వైకాపా నేత సత్తిబాబు విమర్శ

**నెల్లిమర్ల, జూన్ 29 ప్రభాతవార్త:** ఎన్నికల ఎ శామీలను విస్మరించి కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని నెల్లిమర్ల వైస్ ఎంపీపీ, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ (సత్తిబాబు) విమర్శించారు. నెల్లిమర్లలో ఆది వారం ఆ యన విలేకరులతో మాట్లాడారు. ప్రజల దృష్టిని తమ వైఫల్యాలు నుంచి మళ్లించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సూపరు సిక్స్ హామీలను అమలు చేయకుండా ప్రజల దృష్టిని మరల్చడానికి ప్రయత్నిస్తోన్నారని తెలిపారు. తిరుపతి లడ్డూ కల్తీ అయ్యిందని



ఒకసారి, మరోసారి రెడ్ బుక్ రాజ్యాంగంతో అక్రమ అరెస్టులు, నేడు జగన్మోహన్ రెడ్డి కారు ప్రమాదంలో వ్యక్తి మరణించారని ఫేక్ వీడియో సృష్టించి ప్రజలు దృష్టిని మళ్లిస్తున్నారని చెప్పారు. 50 సంవత్సరాలు దాటిన బిసి మహిళలకు పింఛను, నిరుద్యోగభృతి, మహిళలకు ఫ్రీబస్ తదితర హామీలను అటకెక్కించారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడిచినా ఒక్క ఉద్యోగం కూడా కల్పించలేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వైసిపి నాయకులు, కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడి భయభ్రాంతులకు గురిచేస్తోందని చెప్పారు. త్వరలో వైసిపి నిర్వహించనున్న రచ్చబండ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగడతామని సత్తిబాబు స్పష్టం చేశారు.

## 'జిందాల్' భూనిర్వాసితునిపై దాడి: తీవ్ర గాయాలు

**శృంగవరపుకోట, జూన్ 29, ప్రభాతవార్త :** మండలంలోని ముషిడిపల్లికి చెందిన జిందాల్ భూనిర్వాసితుడు ముత్యాలు సన్యాసిరావుపై దాడి జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది.ఇందుకు సంబంధించి భాదితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం బొడ్డవరలోని ఎమ్మెల్సీ



ఇందుకూరి రఘురాజు ఇంటి నుంచి రాత్రి 12గంటల ప్రాంతంలో స్వగ్రామమైన ముషిడిపల్లి వెలుతుండగా బొడ్డవరతాటిపూడి ప్రాంతం మద్య ఉన్న జిందాల్ సంస్థ కార్యాలయం పరిధిలో మోటారు సైకిల్ పై వచ్చి ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులునాపై దాడి చేసి తీవ్రంగా నన్ను గాయపరిచారని జిందాల్ సంస్థకు వ్యతిరేకంగా ఉన్నానని నాపై దాడి చేసినట్లు భావిస్తున్నానని తెలిపారు.మాసమస్యలను పరిష్కారించాలని కోరుతున్నామని అంతే తప్పా ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటుకు వ్యతిరేక కాదని పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. **ఎమ్మెల్సీ రఘురాజు పరామర్శ:** గాయపడ్డ భూనిర్వాసితుడు ఎస్.కోట ప్రభుత్వ ఆశుపత్రిలో చికిత్స పొందుతుండడంతో ఎమ్మెల్సీ రఘురాజు దంపతులు ఆయనను పరామర్శించారు.దాడికి జరిగిన కారణాలు తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

## 1,6వ తరగతుల్లో ప్రవేశాలు పెరగాలి: కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

**పార్వతీపురం, జూన్ 29, ప్రభాతవార్త :** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి, ఆరో తరగతుల్లో ప్రవేశాలు పెరగాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ విద్యా శాఖాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో గతేదాదితో పోలిస్తే ఈ ఏడాది 1, 6వ తరగతుల్లో ప్రవేశాలు తక్కువగా ఉన్నాయని అన్నారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, విద్యార్థులు చేరేలా శ్రద్ధ కనబరచాలని అన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు,ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్ వైజర్లు, వీఆర్‌ఓల సహకారం తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రవేశాలన్ని ఈ డ్రైవ్ ద్వారా భర్తీ కావాలని అన్నారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, అత్యుత్తమ విద్యా ప్రమాణాలతో పాటు అన్ని వసతులు కల్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్స్, షూస్, నోట్ బుక్స్ తదితర సామాగ్రి కిట్లను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని అన్నారు. మధ్యాహ్న భోజన పథకంతో విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడమే కాకుండా తల్లికి వందనం కింద రూ.15వేలు ప్రభుత్వం మంజూరు చేస్తోన్న సంగతిని కలెక్టర్ గుర్తు చేశారు. ఇన్ని వసతులు, లబ్ధిని చేకూర్చే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు ప్రతీ ఏటా పెరగాలని, ఆ దిశగా తల్లితండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలో చేరే ప్రతి విద్యార్థికి పర్మినెంట్ ఎడ్యుకేషన్ నెంబర్ ( పెన్ ) కేటాయించాలని, ఆ నెంబరు ఉంటేనే విద్యార్థి రిజిస్టర్ అయినట్లవుతుందని తెలిపారు. తద్వారా తల్లికి వందనం వర్తిస్తుందని, ఇందుకు అవసరమైన ధ్రువపత్రాలు పొందాలని, లేనియెడల వాటికి దరఖాస్తు చేయించి పెన్ పొందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితిల్లో జూలై 1వ తేదీ నాటికి ఈ ప్రక్రియ పూర్తికావాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.రాజ్ కుమార్, ఐసీడిఎస్ పీడీ డా. టి.కనకదుర్గ, మండల విద్యాశాఖాధికారులు, పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## పిఎసిఎస్‌లకు నూతన చైర్‌పర్సన్ల నియామకం



**రామభద్రపురం,జూన్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలో ఉన్న 4 పిఎసియస్ లకు నూతన చైర్ పర్సన్ లను ప్రభుత్వం నియామకం చేసింది. రామభద్రపురంకు చొక్కాపు విజయలక్ష్మి,ఆరిక తోటకు జాగాన ప్రసాదరావు, కొత్తరేగకు రెడ్డి పారం నాయుడు,కొట్టక్కికి ముల్లు రాంబాబు లు ఎంపికయ్యారు. వీరి ఎంపికపై జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతి రావు, బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతిరావు, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కాపు రామారావు హర్షం వ్యక్తం చేశారు.

## హౌసింగ్ లబ్ధిదారులకు ప్రభుత్వ ప్రోత్సాహకం: ఎఇ వెంకటేష్


**రామభద్రపురం, జూన్ 29, ప్రభాతవార్త:** గత ప్రభుత్వంలో మంజూరైన పక్కా ఇళ్లకు కూటమి ప్రభుత్వం అదనంగా నిధులు విడుదల చేసిందని హౌసింగ్ ఏఈ మత్స వెంకటేష్ తెలి పారు. మండల హౌసింగ్ కార్యాలయంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.70 వేల వంతున మంజూరు చేసిం దని తెలిపారు. దీనికి సంబంధించి మండలంలో 141 మందికి లబ్ధి చేకూరిందని, ఇప్పటికే కొంతమంది వారి బ్యాంకు ఖాతాలకు నగదు జమచేశారని తెలిపారు. కావున లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని



కోరారు. అలాగే కొత్త ఇళ్ల మంజూరుకు ఇప్పటివరకు మండలంలో 1360 దరఖాస్తులు వచ్చాయని, మిగిలిన వారు ఈ నెలాఖరులోగా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## నేడు ఏఎంసీ చైర్మన్‌గా గోపాలరాజు ప్రమాణ స్వీకారం

**గజపతినగరం, జూన్ 29, ప్రభాతవార్త:** గజపతినగరం వ్యవసాయ మార్కెట్ కమిటీ(ఏఎంసి) చైర్మన్గా సీనియర్ టిడిపి నాయకులు పి.వి. వి.గోపాలరాజు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు టిడిపి సీనియర్ నేత కొండపల్లి కొండలరావు తెలిపారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సోమవారం ఉదయం 9: 34 నిమిషాలకు చైర్మన్



గోపాల రాజు తో పాటు 15 మంది డైరెక్టర్లు బాధ్యతలు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో పాటు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, పలువురు జిల్లా ప్రముఖ నాయకులు, నియోజవర్గ నాయకులు పాల్గొననున్నట్లు తెలిపారు.

**అన్నదాతల అభివృద్ధికి కృషి చేస్తా: గోపాలరాజు**

అన్నదాతల సంక్షేమ, అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పివివి గోపాలరాజు ఈ సందర్భంగా అన్నారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి పాటు పడతానన్నారు. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సిఫార్స్ మేరకు తనకు ఈ పదవి వరించిందని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయమని అన్నారు .ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గంట్యాడ శ్రీదేవి, మక్కువ శ్రీధర్, మండల పార్టీ అధ్యక్షులు కోరాడ కృష్ణ, సీరంరెడ్డి రాంకుమార్, వైకుంఠం ప్రదీప్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## 1న జగన్నాథునికి పూలంగి సేవ

**విజయనగరం,జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి :** రథ యాత్ర లో భాగంగా జూలై 1మంగళవారం జగన్నాధ బలభద్ర సుభద్ర లకు లక్ష చామంతి పూలతో అఖండ పూలంగిసేవ నిర్వహించబోతున్నట్లు మందిరం పర్యవేక్షకుడు బొడ్డు వెంకటేశ్వర ప్రసాద్ (బొడ్డు పండు) తెలిపారు. ఆదివారం హుకుంపేట గుండిచా మందిరం వద్ద విలేఖర్లతో మాట్లాడుతూ రథ యాత్ర మహోత్సవంలలో భాగంగా 5వరోజు మంగళవారం వివిధ కార్యక్రమంలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. లక్ష చామంతి పువ్వులతో అఖండ పూలంగి సేవ, భగవద్గీత 18అధ్యాయముల పారాయణం, విష్ణు సహస్రనామాలు, సుందరకాండ పారాయణం జరుగుతుందన్నారు. సాయంత్రం 4గంటలకు తిరువీధి ఉత్సవం, శీలవిరుపు ఉత్సవం నిర్వహిస్తామని బొడ్డు పండు తెలిపారు. ఈ సందర్భంగా పూలంగి సేవ కరపత్రంలు విడుదల చేశారు. భక్తులకోసం రథ యాత్ర తొమ్మిది రోజులు వివిధ సాంస్కృతిక కార్యక్రమంలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జూలై 5 శనివారం మారు రథాయాత్ర సందర్భంగా మధ్యాహ్నం 12 గంటలకు శ్రీ స్వామి వారిని మేళ తాళాలతో అంగరంగ వైభవంగా గుండిచా మందిరం నుండి శ్రీ మన్నార్ రాజగోపాలస్వామి వారి దేవాలయం వరకు ఊరేగింపు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మందిరం ప్రధాన అర్చకులు ఫణిహారం మణిబాబు, చక్రవర్తి ఆచార్యులు, బొడ్డు పద్మజ, నారాయణం లక్ష్మణరావు, గుడూరు సురేష్, కట్టమూరి రత్నారావు, బొడ్డు కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## అందరి ఏకాభిప్రాయంతో మండల టీడీపీ అధ్యక్షుని ఎంపిక

**గరుగుబిల్లి, జూన్ 29 ప్రభాతవార్త:** అందరి ఏకాభిప్రాయంతో మండల తెలుగుదేశం పార్టీ అధ్య క్షులుతో పాటు మిగిలిన కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మరి యు బొబ్బిలి అర్బన్ డెవలప్మెంట్ (బుడా)చైర్మన్ తెంటు లక్ష్మణ నాయుడు అన్నారు.మండల కేంద్రంలో శనివారం మండల తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంను మండల తెలుగుదేశం పార్టీ అడ్ హాక్



కన్వీనర్ అక్కేన మధుసూధనరావు అధ్యక్షత న జరిగింది.ఈసందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పరిశీలకులు లక్ష్మున్న నాయుడు మాట్లాడుతూ క్రమ శిక్షణ మారు పేరు తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. అదే విధంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పదవి ఎంపికకు సంబంధించి ఆశావాహులు నలుగు రు పేర్లను అధిష్టాన వర్గానికి పంపిం చడం జరుగుతుందని తెలియజేశా రు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికలతో పాటు ,బూత్ ఇంచా ర్జీలు, గ్రామ కమిటీలు, యూనిట్ ఇన్చార్జీలు నియామకం త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంకు పరిశీలకులుగా విచ్చేసిన రాష్ట్ర తూర్పు కాపు కార్పొ రేషన్ డైరెక్టర్ గండి రామినాయుడు, గుంట్రెడ్డి రవికుమార్ లు విస్తృత స్థాయి సమావేశంకు హాజరైన నాయ కులు,కార్యకర్తలను ఉద్దేశించి మాట్లా డారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కొప్ప ల వెలమ సంక్షేమ మరియు అభి వృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ అక్కేన మధుసూదనరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తమునాయుడు,మరడాన తవిటి నాయుడు, అంబటి తవిటినాయు డు (రాంబాబు),ద్వారపురెడ్డి సత్య న్నారాయణ(సత్తిబాబు), కోట భరత్ కుమార్ (సుమన్), ముదిలిబాబు విజయవాంకుసం, ఎంపీటీసీ సభ్యు లు మరడాన సింహాచలంనాయు డు,రౌతు గోవిందనాయుడు,ఎడ్ల శ్రీనువాసరావు,నల్ల తిరుపతినాయు డు,పల్ల పాపినాయుడు, మరడాన నారాయణస్వామి, బోళ్ళ సత్యన్నా రాయణ, బొంగు నారాయణస్వామి, నగిరెడ్డి సింహాచలం నాయుడు ద్వారపు రెడ్డి ధనంజయరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం వార్త
## పార్వతీపురం మన్యం

## వైకాపా నుంచి భారీగా 'జనసేన'లోకి చేరిక

**భోగాపురం, జూన్ 29, ప్రభాతవార్త:** నెల్లిమర్ల నియోజకవర్గం భోగాపురం మండల జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం ముక్కాం నుంచి వైసీపీ సీనియర్ నాయకులు వాసుపల్లి దాసు , అనంత్ , సొసైటీ అధ్యక్షుడు మైలపల్లి ధనరాజ్ తో పాటు సుమారు 40 కుటుంబాలకు చెందిన 80 మంది





వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి జనసేన పార్టీలో చేరారు.వారికి నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే లోకం నాగ మాధవి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలోకం మాధవి గారి నాయకత్వంలో జరిగింది. భోగాపురం మండల కోఆర్డినేటర్ పల్లంట్ల జగదీష్ గారి ఆధ్వర్యంలో, సీనియర్ నాయకులు పడాల శ్రీనివాస్ ,గూడువువలస సర్పంచ్ మట్ట అయ్యప్ప రెడ్డి ముక్కాం జనసేన నాయకుడు జి.కే తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## 'సుపరిపాలన-తొలిఅడుగు' సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయలక్ష్మి గజపతిరాజు

**విజయనగరం, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి :** మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విజయనగరం శాసన సభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జులు, పరిశీలకులు హాజరయ్యారు. ప్రధానంగా ఈ సమావేశంలో పలుకీలక విషయాలుపై చర్చించారు.

## వాగులో పడి వ్యక్తి మృతి


**తెర్లాం, జూన్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జనార్ధన వలస గ్రామానికి చెందిన గుల్లిపల్లి సత్యనారాయణ (31) బహిర్భూమికి వెళ్లి వాగు దగ్గరకు వెళ్లి కాలుజారి వాగులో పడి మృతి చెందాడు. స్థానిక పోలీసులు కథనం ప్రకారం గ్రామానికి చెందిన గుల్లిపల్లి సత్యనారాయణ ఆదివారం ఉదయం బహిర్భూమికి వెళ్లి పిరిడి నుంచి గ్రామానికి వచ్చే వాగు దగ్గరకు వెళ్లి కాలుజారి లేదా మూర్ఛ వచ్చి ఊపిరాడక మృతిచెంది ఉంటాడని పలువురు



స్థానికులు అనుమానిస్తున్నారు. అయితే అతనికి గత కొంతకాలంగా మూర్ఛ వ్యాధితో బాధపడుతున్నట్టు స్థానికులు ఒక ప్రకటనలో తెలియజేసినట్టు ఎస్సై సాగర్ బాబు తెలిపారు. మృతి చెందిన వ్యక్తిని పెద్దల సమక్షంలో పంచనామా జరిపించి పోస్ట్ మార్టం నిమిత్తం బాడంగి సిహెచ్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం జరిపించినట్లు ఆయన వివరించారు.

## సత్యనారాయణ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే 'బడ్డుకొండ' పరామర్శ.

**నెల్లిమర్ల, జూన్ 29, ప్రభాతవార్త:** నెల్లిమర్ల నగర పంచాయతీ జరజాపుపేట వైసిపి సీనియర్ నాయకుడు ,నాయుడోరు కుటుంబ పెద్దల్లో ఒకరు మద్దిల సత్యన్నారాయణ (పూజారి)ని, వారి కుటుంబీకులను మాజీ ఎంఎల్ఏ బడ్డుకొండ అప్పలనాయుడు ఆదివారం పరామర్శ చేశారు.సత్యనారాయణ కుమారుడు మద్దిల గణేష్ నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీలో సీనియర్ ఇంజినీర్



గా విధులు నిర్వహిస్తూ,విజయవాడ లో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు ఆదివారం జరజాపపేట వచ్చి పూజారి ఇంటిని సందర్శించి ,వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యువ ఇంజనీర్ గణేష్ మరణానికి దారి తీసిన ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. గణేష్ మరణం బాధాకరమని, ఇటువంటి విషాదకర సమయంలో అందరూ మనో ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బడ్డుకొండ అప్పలనాయుడు తో పాటుగా జెడ్ పి టి సి సభ్యులు గదల సన్యాసినాయుడు , నెల్లిమర్ల మండల వైస్ ఎంపీపీ , వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు పతివాడ సత్యన్నారాయణ ,నెల్లిమర్ల నగర పంచాయతీ వైస్ చైర్పర్సన్ సముద్రపు రామారావు, పార్టీ నాయకులు నల్లి శ్రీను , తుమ్ము నారాయణమూర్తి , ఏ ఎం సి మాజీ డైరెక్టరు పోలుబోతు నారాయణమూర్తి ,నాగవంశ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మద్దిల వాసు, పి ఎ సి ఎస్ మాజీ అధ్యక్షులు మన్యపురి మోహన్ , ఉపాధ్యాయులు మద్దిల సన్యాసిరావు , తాలాడ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలు.. విత్తనాలు చల్లిన రైతుల ఇక్కట్లు!

**లక్కవరపుకోట, జూన్ 29, ప్రభాతవార్త:** మండలంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షం వల్ల రైతన్నలు ఇబ్బంది పడుతున్నారు ఈ సమయానికి విత్తనాలు చల్లి అవి మొలకలు వచ్చి నారు తయారు చేసుకునే సమయం ఈ వర్షం కారణంగా విత్తనాలు చల్లేందుకు వీలు లేకపోగా కొందరు రైతులు విత్తనాలు ముందుగా పొలాల్లో చల్లి అవి వర్షం కారణంగా మొలకలు రాకుండా తేలిపోయి వర్షంలో కొట్టుకుపోయిన సంఘటనలు కారణంగా అనేక మంది రైతులు నష్టపోయారు ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు వేగంగా రావడం వల్ల వర్షాలు యొక్క ప్రభావం ఎంత శాతం లో ఉంటుందో ఎప్పుడు వర్షం పడుతుందో తెలియని అయోమయ పరిస్థితిలో రైతన్నలు విత్తనాలు ఎప్పుడు వెయ్యాలో తెలియని అయోమయ స్థితిలో ఉండగా కొందరు ధైర్యం చేసి విత్తనాలు వేసి నష్టపోయారు ఈ వర్షాలు ఇలాగే కొనసాగితే రైతన్నలు ఈ ఏడాది నారు కోసం చాలా ఇబ్బంది పడే పరిస్థితి ఎదురవుతుందని వ్యవసాయశాఖ అధికారులు అంటున్నారు ప్రకృతి సహకరిస్తేనే రైతన్నలకు పంటలు బాగా పండి మేలు కలుగుతుంది తద్వారా ఆహార ఉత్పత్తుల ధరలు నియంత్రణలో ఉండి ప్రజలకు చవకధరల్లో బియ్యం పప్పు దినుసులు ఇతర సామాగ్రి లభిస్తాయి ఇలా ప్రకృతి విపత్తులు అకాల వర్షాలు సంభవిస్తే రైతన్నల చేతిలోంచి పంటల పండించే అవకాశం దాటిపోయి బ్లాక్ మార్కెట్ దందా పెరిగిపోయి ఆహార ధాన్యాలపై అధిక ధరల పడి ప్రజలు ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది.

## 'సుపరిపాలన-తొలి అడుగు' లో పాల్గొన్న విప్ జగదేశ్వరి

**కురుపాం,జూన్ 29,ప్రభాతవార్త:** సూపర్ పాలన తొలి అడుగు సమావేశంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదేశ్వరి పాల్గున్నారు. రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన



సందర్భంగా ఆదివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జీలు, పార్టీ సీనియర్ నేతలతో ఏర్పాటు చేసిన సువరిపాలన తొలి అడుగు సమావేశంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కలిసి పాల్గొన్నారు

## చురుగ్గా వైకాపా కమిటీల నిర్మాణ ప్రక్రియ: వీరభద్రస్వామి

**విజయనగరం,జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి :** వైసిపి పార్టీ, పార్టీ అనుబంధ విభాగాల్లో కమిటీలు నిర్మాణ ప్రక్రియ చురుగ్గా జరుగుతున్నదని ఆ పార్టీ సీనియర్‌నేత, మాజీ డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి వెల్లడించారు. తనస్వగృహంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని నాయకులు ప్రతిపాదనలు, అభిప్రాయాలు మేరకు పూర్తిస్థాయిలో ఆయా కమిటీలు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆమోదంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం ద్వారా ప్రకటించడం జరుగుతుందని తెలియజేశారు.అదేవిధంగా జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూచనలతో రానున్న రోజుల్లో నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. జులై 3వ తేదీన జగన్నాథ్ ఫంక్షన్ హాల్ లో జరగనున్న జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశమునకు నియోజకవర్గంలోని పార్టీ , ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

# 'కన్నప్ప' చిత్రానికి అద్భుత విజయాన్ని అందించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు: థాంక్స్ మీట్‌లో మోహన్‌బాబు



**విష్ణు మంచు** డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' ప్రస్తుతం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈ చిత్రానికి మంచి స్పందన లభించింది. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ల మీద డా. ఎం. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రానికి ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించారు. అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్ వంటి భారీ తారాగణం నటించిన ఈ చిత్రం ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శింపబడుతోంది. ఈ మేరకు చిత్రయూనిట్ థాంక్స్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో డా. ఎం. మోహన్‌బాబు మాట్లాడుతూ,ఆ భగవంతుడు ఆశీస్సులతోనే 'కన్నప్ప' చిత్రానికి ఇంత గొప్ప విజయం దక్కింది. మా టైంలో ఓ సినిమాకు ఇన్ని సభలు పెట్టేవాళ్లం కాదు. నటుడిగా 50 ఏళ్లు అవుతోంది. అప్పటి నుంచి ఇప్పటి వరకు నా అభిమానులు నా వెన్నంటే ఉండి నన్ను ముందుకు నడిపిస్తున్నారు. వారికి నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను. 'కన్నప్ప' సక్సెస్ తరువాత వాళ్లంతా ఫోన్లు చేసి అభినందనలు తెలియజేస్తున్నారు. వారి ప్రేమకు నేను తిరిగి ఏం ఇవ్వగలను. ఈ చిత్రం కోసం అందరూ ప్రాణం పెట్టి పని చేశారు. అందరికీ హృదయ పూర్వక అభినందనలు. ఆ భగవంతుడి ఆజ్ఞతోనే ఈ సినిమాను తీశామనిపిస్తుంది. అందరి ప్రోత్సాహం ఉండబట్టే ఇక్కడి వరకు రాగలిగాం. వినయ్ లేకపోతే.. కన్నప్ప చిత్రం ఉండేది కాదు. ఈ సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ హృదయ పూర్వక అభినందనలు అని అన్నారు. విష్ణు మంచు మాట్లాడుతూ,మాలాంటి ఆర్టిస్టులకు ప్రేక్షకులే దేవుళ్లు. వారి ఆదరణ, ప్రేమతోనే మేం ఈ స్థాయికి వస్తాం. 'కన్నప్ప'కు అద్భుతమైన స్పందన వస్తోంది. ఇదంతా శివలీల. 'కన్నప్ప' ను ఇంత గొప్ప సక్సెస్ చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్‌అని అన్నారు.ముఖేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, 'కన్నప్ప' సినిమా మీద అందరూ ప్రేమను కురిపిస్తున్నారు. ఇంకా సినిమాను చూడాల్సినవాళ్లు చాలా మంది ఉన్నారు. అందరూ ఈ మూవీని చూడండి. మోహన్ బాబు , విష్ణు పదేళ్లుగా ఈ సినిమా కోసం కష్టపడుతూ వచ్చారు. ప్రతీ ఒక్కరూ ప్రాణం పెట్టి ఈ మూవీకి పని చేశారు. అందరికీ ధన్యవాదాలు అని అన్నారు.

మైత్రి శశి మాట్లాడుతూ,కన్నప్పకి అన్ని చోట్లా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. మారు మూల గ్రామాల్లో ఎక్కువగా హౌస్ ఫుల్స్ పడుతున్నాయి. సలార్, పుష్ప లాంటి చిత్రాల తరువాత 'కన్నప్ప'కి కల్వకుర్తి వంటి ఊర్లో థియేటర్లు నిండుతున్నాయి. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్స్ ఇలా అన్ని చోట్లా ప్రభంజనం సృష్టిస్తోంది. 'కన్నప్ప' చిత్రం ముమ్మందు భారీ విజయాన్ని నమోదు చేయనుంది. క్లైమాక్స్ చూసి నాకు కన్నీళ్లు వచ్చాయి. విష్ణు అద్భుతంగా నటించారు. ఇప్పుడున్న తరం చూడాల్సిన చిత్రమిది. ఇలాంటి సినిమాను తీసుకు వచ్చిన మోహన్ బాబుకి, విష్ణుకి ధన్యవాదాలు అని అన్నారు.ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ వినయ్ మహేశ్వరి మాట్లాడుతూ,మోహన్ బాబు ఫ్యామిలీతో నాకు ఎంతో మంచి సంబంధం ఉంది. కన్నప్ప చిత్రం అద్భుతం చేసింది. ఇంతటి ప్రేమను 'కన్నప్ప' దక్కించుకుంది. అందరూ తప్పకుండా చూడాల్సిన చిత్రమిది. విష్ణు ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డారు. ఇది అతని డ్రీమ్ ప్రాజెక్ట్. ఇది తరతరాలు నిలిచిపోయే సినిమా అవుతుంది అని అన్నారు. అర్పిత్ రంకా మాట్లాడుతూ, 'కన్నప్ప' కోసం మూడేళ్లుగా విష్ణు, మోహన్ బాబుతో ప్రయాణిస్తున్నాను. వారిని ఎప్పుడూ కూడా ఇంత సంతోషంగా చూడలేదు. అక్కడే మా 'కన్నప్ప' ఎంత సక్సెస్ అయిందో అర్థం అవుతోంది. చాలా నెగెటివిటీని వారు ఎదుర్కొన్నారు. మహాదేవుడు ఎన్నో కష్టాలు పెడుతుంటాడు. కానీ చివరకు ఇలాంటి విజయాన్ని అందిస్తారు. ఈ మూవీ క్లైమాక్స్ చూసి అందరూ ఏడ్చేస్తున్నారు. ఇలాంటి చిత్రాలు అరుదుగా వస్తాయి. అందరూ కన్నప్ప మూవీని చూడండి అని అన్నారు. శివ బాలాజీ మాట్లాడుతూ, 'కన్నప్ప'కి వస్తున్న ప్రేమను చూస్తే నాకు మాటలు రావడం లేదు. విష్ణు ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డారు. తల్లి దండ్రులంతా పిల్లలకు ఇలాంటి చిత్రాలను చూపించాలి అని అన్నారు.

# జులై 3న 'హరి హర వీరమల్లు' ట్రైలర్ విడుదల

**సినీ అభిమానులు** ఎంతగానో ఎదురుచూస్తున్న ప్రకటన వచ్చేసింది. భారతీయ సినిమా చరిత్రలో అత్యంత ప్రతిష్టాత్మకమైన చిత్రాలలో ఒకటైన 'హరి హర వీరమల్లు' ట్రైలర్ ను జూలై 3వ తేదీన విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ మునుపెన్నడూ చూడని శక్తివంతమైన చారిత్రక యోధుడు వీరమల్లు పాత్రలో కనువిందు చేయనున్నారు. మొఘల్ శక్తిని ధిక్కరించిన ఓ ధైర్యవంతుడి ప్రయాణాన్ని ఈ చిత్రంలో చూడబోతున్నాం.

క్రిష్ జాగర్లమూడి నుంచి 'హరి హర వీరమల్లు' చిత్ర దర్శకత్వ బాధ్యతలు అందుకున్న దర్శకుడు ఎ.ఎం. జ్యోతి కృష్ణ.. వెండితెరపై అద్భుతాన్ని సృష్టించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నారు. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈ చిత్రానికి క్రిష్ జాగర్లమూడి కూడా తన సహకారాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగించడమే లక్ష్యంగా పని చేస్తూ.. ప్రతి ఫ్రేమ్ విషయంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటోంది చిత్ర బృందం. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన నాలుగు గీతాలకు విశేష స్పందన లభించింది. 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', 'అసుర హననం', 'తార తార' గీతాలు ఒక దానిని మించి మరొకటి శ్రోతలను మెప్పించాయి.

బాబీ డియోల్, నిధి అగర్వాల్‌తో పాటు ఎందరో ప్రముఖ నటీనటులు 'హరి హర వీరమల్లు'లో ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ కళా దర్శకుడు తోటతరణి నభూతో నభవిష్యతి అన్నచందాన అద్భుతమైన సెట్‌లను రూపొందించారు. ప్రతిభగల సాంకేతిక బృందం సహకారంతో ఈ చిత్రం ఒక దృశ్య కావ్యంగా రూపుదిద్దుకుంటోంది.



ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు నిర్మిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రం జూలై 24వ తేదీన తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది. చారిత్రాత్మక నేపథ్యంలో అద్భుతమైన నాటకీయత, శక్తివంతమైన ప్రదర్శనలు, ఉత్కంఠభరితమైన యాక్షన్‌తో'హరి హర వీరమల్లు' చిత్రం రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాలోని ప్రతి సన్నివేశం ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతుందని చిత్ర బృందం ఎంతో నమ్మకంగా ఉంది.తారాగణం: పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్, బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నరా ఫతేహి. దర్శకత్వం: జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి, నిర్మాత ఎ.దయాకర్ రావు, సమర్పణ: ఎ. ఎం.రత్నం, బ్యానర్: మెగా సూర్య, ప్రొడక్షన్స్, సంగీతం: ఎం.ఎం. కీరవాణి,ఛాయాగ్రహణం: మనోజ్ పరమ హంస, జ్ఞాన శేఖర్, వి.ఎస్, కూర్పు: ప్రవీణ్ కె.ఎల్, సాహిత్యం: సిరివెన్నెల సీతారామశాస్త్రి, చంద్రబోస్, పెంచల్ దాస్,

# సినిమాల్లోకి రావాలనుకునే వారికోసం 'దిల్ రాజు డ్రీమ్స్': విజయ్ దేవరకొండ

**ఇండస్ట్రీలోకి** రావాలనుకునే కొత్తవారికి సరైన వేదిక అవుతుందనే ఆలోచనతో దిల్ రాజు డ్రీమ్స్ వెబ్‌సైట్‌ని లాంచ్ చేస్తున్నాం కొత్త దర్శకులు, కొత్త నిర్మాతలు, ఆర్టిస్టులు టెక్నీషియన్స్‌కి ఇండస్ట్రీలోకి రావాలని ఉంటుంది. వాళ్లకి సరైన గైడెన్స్ ఉండదు. అలాంటప్పుడు ఏం చేస్తే బాగుంటుందని వచ్చిన ఆలోచనే ఈ దిల్ రాజు డ్రీమ్స్. దిల్ రాజు డ్రీమ్స్ వెబ్ సైట్ లాంచ్ ఈవెంట్ గ్రాండ్‌గా జరిగింది. రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా హాజరై వెబ్ సైట్‌ని లాంచ్ చేశారు.



'దిల్ రాజు డ్రీమ్స్' లాంచింగ్ ఈవెంట్‌లో రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ మాట్లాడుతూ, 13 ఏళ్ల క్రితం పొద్దున లేచిన వెంటనే డాట్ కామ్ అనే వెబ్సైట్‌ని ఓపెన్ చేసే వాడిని. ఎక్కడైనా కాస్టింగ్ కాల్స్ ఉన్నాయా అని చెక్ చేసుకునే వాడిని. ఆ రోజుల్లో ఇంత ఇంటర్నెట్, సోషల్ మీడియా లేదు. శేఖర్ కమ్ముల లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్ సినిమా కాస్టింగ్ కాల్ అందులో చూడడం నాకు ఇంకా గుర్తుంది. దానికి అప్లై చేశాను. దాదాపు 6 నెలలు టెన్షన్ పడ్డాను. ఆ టెన్షన్ కూడా ఒక తృప్తిని ఇచ్చేది. ఒక ప్రయత్నం చేస్తున్నాం. ఒక ఆపర్చునిటీ ఉందనే ఆనందం ఉండేది. 16 వేల అప్లికేషన్స్ ఆ సినిమాకి వచ్చాయి. 11 మందిని సెలెక్ట్ చేశారు. అందులో నేను ఉన్నాను. ఆ సినిమా నా జీవితంలో పెద్ద రోల్‌ని ప్లే చేసింది. దిల్ రాజు డ్రీమ్స్‌ని దిల్ రాజుకి ఎందుకు లాంచ్ చేయాలని అనిపించిందో నాకు తెలియదు కానీ ఇది లక్షలాది మందికి ఒక హోప్‌ని ఇచ్చింది. అప్లై చేసిన ప్రతి ఒక్కరికి బెస్ట్ ఆఫ్ లక్. ఇందులో ఒక్కరి కల నెరవేరినా ఈ వెబ్సైట్ లాంచ్ చేయడానికి న్యాయం జరిగినట్టే. ఐదేళ్ల తర్వాత మీలో కూడా ఎవరో ఒకరు ఇలా స్టేజ్ మీద నిలబడి దిల్ రాజు డ్రీమ్స్ ద్వారా తమ డ్రీమ్‌ని నెరవేర్చుకున్నామని చెప్తే చాలా ఆనంద పడతాను. ఇంత అద్భుతమైన ప్లాట్ ఫామ్ క్రియేట్ చేసిన దిల్‌రాజుకి అభినందనలు అన్నారు. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ మాట్లాడుతూ, ఒక క్రియేషన్ ఒకరి కల. ఆ కలని సాకారం చేసుకోవడానికి సపోర్ట్ చేసేవారికంటే నిరుత్సాహపరిచే వారు ఎక్కువ మంది ఉంటారు. అయితే మన పక్కనున్న వాళ్ళు మనల్ని నిరుత్సపరిస్తే మనలో ఒక ఫైర్ రావాలి. ఎంతమంది నిరుత్సాహపరిచినా మీ కలని మీరు నమ్మితే ముందడుగు వేసుకుంటూనే వెళ్ళండి. దానికి బిగ్గెస్ట్ ఎగ్జాంపుల్ దిల్ రాజు, శిరీష్, విజయ్ దేవరకొండ. మన కలని మన లక్ష్యాన్ని మనమే నమ్మాలి. మీ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. దిల్ రాజు డ్రీమ్స్ అనేది ఒక అద్భుతమైన వేదిక. యాక్టర్స్ డైరెక్టర్స్ టెక్నీషియన్స్‌తో పాటు ప్రొడ్యూసర్స్ కూడా ఒకకాలమ్ కేటాయిం చడం గొప్ప విషయం. ఇది మీ అందరికీ ఒక గొప్ప ప్లాట్ ఫామ్. అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్ అన్నారు.

ప్రొడ్యూసర్ శిరీష్ మాట్లాడుతూ, ఇంతమందిని ఆశీర్వదించడానికి వచ్చిన దేవిశ్రీ ప్రసాద్‌కి, విజయ్ దేవరకొండకి థాంక్యూ. ఇక్కడికి ఎంతోమంది టాలెంట్ ఉన్న వాళ్ళు వచ్చారు. మీ ట్యాలెంట్‌తో ఎదిగిన తర్వాత ఇండస్ట్రీని మర్చిపోవద్దు. ఇది ప్రామిస్ చేసి ఎంటర్ అవ్వండి. మీరు సక్సెస్ అవుతారు. థాంక్యూ'అన్నారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, విజయ్, దేవి థాంక్యూ. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ మీద దిల్ సినిమా తర్వాత ఎంతోమంది కొత్త దర్శకుల్ని లాంచ్ చేసాం. వాళ్ళు ఈరోజు సక్సెస్ఫుల్ డైరెక్టర్స్‌గా ఇండస్ట్రీలో ఉన్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్‌లో 57 సినిమాలు పూర్తయ్యాయి. నేను, శిరీష్ కథ విని బాగుందన్న తర్వాతనే స్క్రిప్ట్ నెక్స్ట్ లెవెల్‌కి వెళుతుంది.హర్షిత్ హన్సిత దిల్ రాజు ప్రొడక్షన్ బ్యానర్ పెట్టి బలగం వేణుతో పాటు నలుగురు కొత్త దర్శకుల్ని పరిచయం చేశారు. వాళ్లు కూడా కొత్త దర్శకులతో అన్ని రకాల సినిమాలు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కొత్త దర్శకులు కొత్త నిర్మాతలు ఆర్టిస్టులు టెక్నీషియన్స్ ఇండస్ట్రీ ఇండస్ట్రీలోకి రావాలని ఉంటుంది. వాళ్లకి సరైన గైడెన్స్ ఉండదు. అలాంటప్పుడు ఏం చేస్తే బాగుంటుందని వచ్చిన ఆలోచన ఈ దిల్ రాజు డ్రీమ్స్. దిల్ డ్రీమ్స్ సంస్థని ఒక యంగ్ జనరేషన్ టీంతో ఫామ్ చేసాము. చాలామంది నిర్మాతలుగా రావాలనుకుంటారు. వాళ్ళు రిజిస్ట్రేషన్ చేస్తున్నారు గాని సినిమాని ఎలా మొదలు పెట్టాలి ఎలా కంప్లీట్ చేయాలో క్లారిటీ ఉండదు. కొంతమంది సినిమా తీశాము వీడియో చూడండి అని చూపిస్తుంటారు. సినిమా తీయడం ముఖ్యం కాదు సినిమాని తీసి ప్రేక్షకులు దగ్గరికి తీసుకెళ్లడం పెద్ద టాస్క్, అందరికీ సినిమాల్లోకి రావాలని పాషన్ వుంది. కానీ రైట్ ప్లాట్ ఫామ్ వాళ్లకి దొరకదు. అలాంటి రైట్ ప్లాట్ ఫామ్‌ని క్రియేట్ చేయడానికి దిల్ రాజు డ్రీమ్స్ వెబ్సైట్ లాంచ్ చేస్తున్నాం. సినిమాలోకి రావడం ఇక్కడ రాణించడం అంత ఈజీ కాదు. వందమంది దర్శకులు కావాలని ప్రయత్నిస్తే అందులో ఐదు మందికి ఛాన్స్ వస్తుంది.ఒకరు హిట్ సినిమా తీస్తారు. అంటే ఇక్కడ సక్సెస్ అనేది అది మీరు దృష్టిలో పెట్టుకోవాలి. సినిమా కోసం మీరు చేస్తున్న వర్క్‌ని విడిచిపెట్టకండి. సినిమా వల్ల మన ఫ్యామిలీ ఎఫెక్ట్ అవ్వకూడదు. మేము కూడా ఇక్కడ స్ట్రగుల్స్ పడ్డాం. అయితే వదలకుండా ప్రయత్నించాం. సాధించాం. నిజానికి సినిమా ఇండస్ట్రీలో మనం రాణించగలుగుతామా లేదా అనేది మీకే తెలియాలి. మీపై మీకు నమ్మకం ఉండాలి. సినిమా అనేది ఒక అట్రాక్షన్. అది లాగుతుంటుంది. జీవితాలు మీద ఇంపాక్ట్ పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీదే. ఎప్పుడైతే మీరు సినిమాలో సక్సెస్ అవుతున్నారని మీకు అర్థం అవుతుందో అప్పుడు మీరు 24 గంటలు కష్టపడాలి. సినిమా అంటేనే హార్డ్ వర్క్. 'దిల్‌రాజు డ్రీమ్స్' ద్వారా మేము ఒక ప్లాట్‌ఫామ్ క్రియేట్ చేస్తున్నాం. దీనికి మీరు అప్లికేషన్స్ ఇవ్వచ్చు. దానిలో టీమ్ స్క్రూటినీ చేసి మెజారిటీ పీపుల్ లైక్ చేసిన తర్వాత మా దగ్గర పంపిస్తారు. మేము టైం స్పెండ్ చేసి దాన్ని ఓకే చేస్తాము. కానీ చాలామంది రిజెక్ట్ అవ్వచ్చు. అంతమాత్రాన నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదు. మీలో కాన్ఫిడెన్స్‌ని దృష్టిలో పెట్టుకొని మీరు ప్రయత్నిస్తూనే ఉండాలి. అప్పుడే సక్సెస్ వస్తుంది. 'దిల్ రాజు డ్రీమ్స్' లో ఒక ప్రొడ్యూసర్ కాలమ్ కూడా పెడుతున్నాం. ఈవెంట్‌కి రావడానికి పదివేల రిజిస్ట్రేషన్ వచ్చాయి. వరల్డ్ వైడ్‌గా లక్ష నుంచి రెండు లక్షల మంది సినిమా ఇండస్ట్రీలోకి రావడానికి ఈ ప్లాట్ ఫామ్ ని వాడుకోవడానికి సిద్ధంగా ఉన్నారని నాకు అర్థం అవుతుంది. అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్‌అన్నారు.

# 'అలలు లేని సముద్రం' ట్రైలర్ లాంచ్




**వసంత్, భాగ్యలక్ష్మి,** రమ్య హీరో హీరోయిన్లుగా దర్శకుడు టి.రాము రూపొందిస్తున్న మూవీ అలలు లేని సముద్రం. ఈ చిత్రాన్ని ప్రొడ్యూసర్ రాం రెడ్డి నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. శనివారం సాయంత్రం హైదరాబాద్ ఫిలింఛాంబర్‌లో అలలు లేని సముద్రం సినిమా ట్రైలర్‌ను గ్రాండ్‌గా లాంచ్ చేశారు. ఈ కార్యక్రమంలో అతిథిగా వచ్చిన నిర్మాత బాలాజీ నాగలింగం మాట్లాడుతూ, దర్శకుడు రాము నాకు బాగా పరిచయం. ఆయన ఈ సినిమా చేస్తున్నానని చెప్పినప్పుడు ఇండస్ట్రీలో చిన్న చిత్రాలకు పరిస్థితులు అంత బాగా లేవని చెప్పాను. అయినా పట్టుదలగా ఆయన మూవీ రూపొందించారు. అలలు లేని సముద్రం మూవీ ట్రైలర్ బాగుంది. ఈ సినిమాకు నా వంతు సపోర్ట్ చేస్తా. అన్నారు. అతిథిగా వచ్చిన వేణు మాధవ్ మాట్లాడుతూ అలలు లేని సముద్రం సినిమా ట్రైలర్ చాలా బాగుంది. సముద్రం అంటే అలలు ఉండాల్సిందే. అలలు లేకుండా సముద్రం ఎలా ఉంటుందో ఈ సినిమాలో దర్శకుడు చూపించబోతున్నారు. అన్నారు. నటి రోజారాణి మాట్లాడుతూ, అలలు లేని సముద్రం సినిమాలో నటించే అవకాశం రావడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో పనిచేస్తున్నప్పుడు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా దర్శకుడు రాము మేము నటించేలా చేశారు. ఈ సినిమా మంచి విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. అతిథిగా వచ్చిన నిర్మాత రామశర్మ మాట్లాడుతూ ఈ రోజుల్లో చిన్న సినిమా నిర్మించడం అంటే కష్టమైన వ్యవహారం. ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని దర్శకుడు రాము అలలు లేని సముద్రం సినిమాను రూపొందించాడు. ఈసినిమా టీమ్ అందిరకీ సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. అతిథిగావచ్చిన కర్నూలు జిల్లా బిజెపి నాయకులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ, నేనూ ఆర్టిస్టు అవ్వాలనే కలగన్నాను. అయితే క్రమంగా పాలిటిక్స్ వైపు వచ్చాను. దర్శకుడు రాము సినిమా మీద ప్యాషన్ ఉన్న వ్యక్తి. ఆయనతో నేను త్వరలోనే ఓ సినిమా నిర్మించబోతున్నాను. మంచి కథ తయారు చేసుకోమని చెప్పానుఅన్నారు. దర్శకుడు టి.రాము మాట్లాడుతూ, అలలు లేని సముద్రం సినిమా ట్రైలర్ లాంచ్‌కు వచ్చిన మిత్రులు అందరికీ థ్యాంక్స్. మీరంతా నా బలం. మా మూవీ ట్రైలర్ మీ అందరికీ నచ్చిందనే అనుకుంటున్నాను. సినిమా కోసం మా టీమ్ బాగా సపోర్ట్ చేశారు. నా మీద మా నిర్మాత రాంరెడ్డి పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతాను. ఆయన ఈ రోజు ట్రైలర్ లాంచ్‌కు రాలేకపోయారు. ప్రస్తుతం మా మూవీ చిత్రీకరణ దశలో ఉంది. అక్టోబర్, నవంబర్‌లో చిత్రాన్ని విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం అన్నారు.

# 'జిగ్రీస్' క్రేజీ ఫస్ట్ లుక్ విడుదల



**కృష్ణ బురుగుల,** ధీరజ్ అథేర్య, మణి వక్కా, రామ్ నితిన్ ప్రధాన పాత్రల్లో మోంట్ మెరు పిక్చర్స్ ఓ యూత్‌ఫుల్ క్రేజీ ఎంటర్‌టైనర్‌ని నిర్మిస్తోంది. హరీష్ రెడ్డి ఉప్పుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి కృష్ణ వోడపల్లి నిర్మాత. ఈ చిత్రానికి "జిగ్రీస్" అనే క్రేజీ టైటిల్ ఖరారు చేశారు. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా జిగ్రీస్ టైటిల్, ఫస్ట్ లుక్‌ని లాంచ్ చేసి టీంకి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో ఒక వింటేజ్ మారుతీ 800 కారు పక్కన నిలబడ్డ నలుగురు ఫ్రెండ్స్‌నిపై నుంచి చూపించడం ఇంట్రస్టింగ్‌గా ఉంది. బోల్డ్ ఆరెంజ్ బ్యాక్‌డ్రాప్, గ్రిట్టీ టైటిల్ టైపోగ్రఫీ, సినిమా ఎంత అడ్వెంచరస్‌గా ఉండబోతోందో తెలియజేస్తోంది. ఈ ఫస్ట్ లుక్, టైటిల్ సోషల్ మీడియాలో మంచి బజ్ క్రియేట్ చేసింది. జిగ్రీస్ చైల్డ్‌హుడ్ ఫ్రెండ్షిప్, నాస్టాల్జియా, క్రేజీ అడ్వెంచర్స్, హిలేరియస్ రోడ్ ట్రిప్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోంది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నీషియన్స్ పని చేస్తున్నారు. ఈశ్వరాదిత్య డీవోపీ, కమ్రాన్ మ్యూజిక్, చాణక్య రెడ్డి ఎడిటర్. త్వరలోనే మరిన్ని వివరాలు మేకర్స్ తెలియజేస్తారు.

# 'ది పారడైజ్' హైదరాబాద్ షెడ్యూల్‌లో జాయిన్ అయిన నాని



**నేచురల్ స్టార్ నాని** తన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'ది పారడైజ్' లో అడుగుపెట్టారు. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో సినిమాస్ సుధాకర్ చెరుకూరి ఈ మోస్ట్ ఎవైటెడ్ మూవీని భారీగా నిర్మిస్తున్నారు. దసరా బ్లాక్ బస్టర్ తర్వాత నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రం కోసం మరోసారి చేతులు కలిశారు. జూన్ 21న షూటింగ్ ప్రారంభమైంది. నాని ఈరోజు సెట్స్‌లో అడుగుపెట్టారు. వారం పాటు సాగిన కీలకమైన చైల్డ్ వుడ్ సన్నివేశాల షూటింగ్‌తో సినిమా జర్నీ ప్రారంభమైంది. ఇప్పుడు నాని ఎంట్రీ ఇచ్చారు "ధగడ్ ఆగయా!" అంటూ అమెజింగ్ అనౌన్స్‌మెంట్‌తో లుక్ రిలీజ్ చేశారు. ఈ 40 రోజుల హైదరాబాద్ షెడ్యూల్‌లో ప్రధాన తారాగణంతో కూడిన పవర్‌ఫుల్ సన్నివేశాలు షూట్ చేయనున్నారు. ప్రత్యేకంగా డిజైన్ చేసిన గ్రాండ్ సెట్స్‌లో షూటింగ్ జరగనుంది. 'దసరా' సినిమా పాన్ ఇండియా అదరగొట్టింది. 'ది పారడైజ్' గ్లోబల్ లెవెల్‌కు వెళ్లబోతోంది. ఈ సినిమా తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ 8 భాషలలో విడుదల కానుంది. టైటిల్ పోస్టర్, గ్లింప్స్‌తో సినిమాపై అంచనాలు పెరిగాయి. ముఖ్యంగా గ్లింప్స్‌లో ఉన్న పవర్‌ఫుల్ డైలాగ్, విజువల్స్, రాక్‌స్టార్ అనిరుధ్ రవిచంద్రన్ మ్యూజిక్, నాని స్ట్రాంగ్ ఎంట్రీ ఇవన్నీ సినిమా పై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. మార్చి 26, 2026న 'ది పారడైజ్' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుందని మేకర్స్ మరోసారి అనౌన్స్ చేశారు.

# ఎయిర్: 'ఆల్ ఇండియా ర్యాంకర్స్' పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుంది: హీరో శివాజీ



**సందీప్ రాజ్** షో రన్నర్‌గా హర్ష రోషన్, భాను, జయతీర్థ ప్రధాన పాత్రల్లో జోసెఫ్ క్లింటన్ దర్శకత్వం వహించిన వెబ్ సిరీస్ 'ఎయిర్: ఆల్ ఇండియా ర్యాంకర్స్'. జూలై 3 నుంచి సిరీస్ ఈటీవి విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించారు. హీరోలు శివాజీ, సుహాస్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో శివాజీ మాట్లాడుతూ, చదువు అనేది చాలా అవసరం.' ఆల్ ఇండియా ర్యాంకర్స్' ఈ టైటిల్ వినగానే ఈటీవీలో 90కి మించి మరో పెద్ద బ్లాక్ బస్టర్ సిరీస్ రాబోతుందని నాకు అనిపించింది. ఎందుకంటే ప్రతి ఒక్కరూ దీనికి కనెక్ట్ అవుతారు. చదువు అనేది నేచురల్‌గా చదవాలి. కేవలం ర్యాంక్స్ కోసం చదవడం అనేది ఒక రకమైన హింస. ఈ సిరీస్ అలాంటి తల్లిదండ్రులకి ఒక గుణపాఠం కావాలి. ఈటీవీ విన్ కొత్తరకంగా కథల్ని చెప్పాలని ప్రయత్నం చేస్తుంది. ఇది కూడా చాలా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుంది. అందరికీ థాంక్యుఅన్నారు.

హీరో సుహాష్ మాట్లాడుతూ, ఇందులో పని చేసిన రోషన్ భాను మిషన్ ఇంపాజిబుల్ నుంచి తెలుసు. చాలా మంచి యాక్టర్స్. ఈ సిరీస్‌కి చాలా అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు సంజిత్. డైరెక్టర్ జోసెఫ్ కి ఆల్ ది బెస్ట్. ఈటీవీ నుంచి అద్భుతమైన కంటెంట్స్ వస్తున్నాయి.ఈ సిరీస్ కోసం నేను ఎంతో ఈగర్‌గా ఎదురు చూస్తున్నాను అన్నారు.

షోరన్నర్ సందీప్ రాజ్ మాట్లాడుతూ, జోసెఫ్ ఈ కథని అద్భుతంగా చెప్పాడు. ఈ కథ వినగానే ఇందులో భాగమవాలనిపించింది. చాలా అద్భుతమైన జర్నీ ఇది. అందరికీ కనెక్ట్ అయ్యే కంటెంట్ ఇది. ఈ ప్రాజెక్టులో భాగమైన ప్రతి యాక్టర్‌కి టెక్నీషియన్స్‌కి థాంక్యూ. ఇంట్లో ఫ్యామిలీతో కలిసి చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారుఅన్నారు .

డైరెక్టర్ జోషెఫ్ మాట్లాతూ శివాజీకి, సుహాస్‌కి సందీప్‌కి థాంక్యూ. నా స్క్రిప్ట్ విని నన్ను బిలీవ్ చేసిన సాయి నితిన్ సందీప్‌కి థాంక్యూ. మీ అందరికీ ట్రైలర్ నచ్చిందని అనుకుంటున్నాను. ఈటీవీ విన్లో జులై3న తప్పకుండా చూడండి అన్నారు. ఈటీవీ విన్ బిజినెస్ హెడ్ సాయి కృష్ణ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టుకి కాంట్రిబ్యూట్ చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇంకో హిట్ కొడతాం. ఇంకో సక్సెస్ మీట్‌లో మళ్ళీ మాట్లాడదాం అన్నారు. ఈటీవీ విన్ కంటెంట్ హెడ్ నితిన్ మాట్లాడుతూ, ఆల్ ఇండియన్ ర్యాంకర్స్ అద్భుతమైన విజయం సాధించబోతుంది. సందీప్‌రాజు, సుహాస్ మా అందరికీ ఒక ఇన్స్పిరేషన్. యూట్యూబ్లో క్రియేటివ్ కంటెంట్ చేసి డైరెక్టర్స్, స్టార్స్ కావచ్చుని నిరూపించారు. ఎంతోమందికి ఇన్స్పిరేషన్ ఇచ్చారు. జోసెఫ్ ఈ ప్రాజెక్టుని అద్భుతంగా తీర్చిదిద్దాడు. తనకి చాలా మంచి ఫ్యూచర్ ఉంటుంది. ఇందులో నటించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తప్పకుండా ఫ్యామిలీతో కలసి చూడండి చాలా ఎంజాయ్ చేస్తారుఅన్నారు.

యాక్టర్ హర్ష రోషన్ మాట్లాడుతూ, అందరికి నమస్కారం.సుహాస్, శివాజీకి థాంక్యూ. ఈ ప్రాజెక్టులో పార్ట్ కావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన దర్శక నిర్మాతలకి థాంక్యూ. ఈ సినిమాల్లో పని చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు .ఈ ప్రాజెక్టును చాలా ఎంజాయ్ చేసాం. ఆల్ ఇండియన్ ర్యాంకర్స్ అందరికీ కనెక్ట్ అవుతుంది. కామెడీ ఎమోషన్స్ అన్నీ ఉన్నాయి. కచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో టీం అందరూ పాల్గొన్నారు.



### అంతర్జాతీయ టోర్నమెంట్‌లో..

## మెరిసిన భారత్ మహిళా రెజ్లర్లు

### 4 స్వర్ణాలు, 1 కాంస్యంతో రన్నరప్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ రెజ్లింగ్ వేదికపై భారత మహిళా రెజ్లర్లు తమ ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నారు. ప్రస్తుతం టర్కీలో జరుగుతున్న ప్రతిష్టాత్మక యాసర్ డోగు అంతర్జాతీయ రెజ్లింగ్ టోర్నమెంట్‌లో భారత్‌కు పతకాల పంట పండింది. భారత్‌కు చెందిన ఆరుగురు మహిళా రెజ్లర్లతో కూడిన బృందం ఈ టోర్నమెంట్‌లో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. ఇందులో పాల్గొన్న ఆరుగురు రెజ్లర్లలో, ఐదుగురు భారతీయ మహిళా రెజ్లర్లు పతకాలు సాధించారు, ఇందులో 4 స్వర్ణాలు మరియు ఒక కాంస్య పతకాన్ని దక్కించుకున్నారు. భారత్ రెజ్లర్ పుష్ప 55 కిలోల విభాగంలో స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, నేహా 57 కిలోల విభాగంలో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. మనీషా 62 కిలోల విభాగంలో ఆధిపత్యం చెలాయించి స్వర్ణం గెలుచుకుంది. అలాగే హర్షిత 72 కిలోల విభాగంలో మరో స్వర్ణం సాధించింది. 50 కిలోల విభాగంలో నీలం కాంస్యం సాధించి పతకాల సంఖ్యకు దోహదపడింది, దీంతో భారతదేశం మొత్తం జట్టు ర్యాంకింగ్స్‌లో రన్నరప్‌గా నిలిచింది. అంతకుముందు, వియత్నాంలోని వుంగ్ టౌలో జరిగిన అండర్17 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత అండర్17 రెజ్లర్లు 3 స్వర్ణాలు, 2 కాంస్యాలతో సహా మొత్తం ఐదు పతకాలను సాధించారు, 65 కిలోల విభాగంలో గౌరవ్ పునియా, అర్జున్ రుహిల్ (92 కిలోలు), లాకీ (110 కిలోలు) బంగారు పతకాలు గెలుచుకున్నారు. 45 కిలోల విభాగంలో శివమ్, 51 కిలోల విభాగంలో ధనరాజ్ గణపతి రెండు కాంస్య పతకాలను గెలుచుకున్నారు.

### మహిళల ఆసియా కప్‌లో..

## భారత్ వరుసగా రెండో మ్యాచ్ 4-0తో గెలుపు



**న్యూఢిల్లీ:** ఆసియా కప్-2025 క్వాలిఫయర్స్‌లో భారత మహిళల ఫుట్‌బాల్ జట్టు వరుసగా రెండో మ్యాచ్‌లో విజయాన్ని సాధించింది. ఆదివారం థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయిలో జరిగిన ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో భారత మహిళల ఫుట్‌బాల్ జట్టు 4-0 తేడాతో తైమూర్‌ను ఓడించింది. గత వారం మంగోలియాపై 13-0 తేడాతో భారీ విజయాన్ని సాధించి భారత్ అద్భుతంగా ప్రారంభించింది. ఆ తర్వాత ఆరు రోజుల అనంతరం ఆదివారం మ్యాచ్ ప్రారంభంలో మనీషా కళ్యాణ్ అద్భుతమైన ముగింపుతో భారత్ హాఫ్ టైం ముగిసే సమయానికి 1 గోల్ ఆధిక్యాన్ని కొనసాగించింది. భారత జట్టు ఆధిక్యాన్ని రెట్టింపు చేసుకోవడానికి చాలా పెద్ద అవకాశాలు వచ్చాయి, కానీ రెండు నిరక్ష్యప్లు షాట్లు మరియు తైమూర్ లెస్టే డిఫెన్సివ్ యూనిట్ నుండి దృఢమైన రక్షణాత్మక ప్రదర్శన స్కోరును మార్చకుండా ఉంచాయి. భారత ఫార్వర్డ్ ప్యారీ జాక్సా రెండో అర్ధభాగంలో భారత వింగర్లు ఇచ్చిన కొన్ని సులభమైన అవకాశాలను గోల్స్‌గా మార్చలేకపోయింది, దీనివల్ల స్కోరు లైన్ మారలేదు. సంజు ఎడమ పార్శ్వం నుండి అద్భుతమైన క్రాస్ అందించింది. అది తైమూర్ గోల్ కీపర్‌ను సమీప చివరలో ఓడించడంతో రెండవ అర్ధభాగంలో భారత్ ఆధిక్యం 2-0 చేరింది. తైమూర్ లెస్తేతైమూర్ డిఫెన్సివ్ బాక్స్‌లో సంజు మరో అద్భుతమైన క్రాస్ చేశాడు. మనీషా కళ్యాణ్ గోల్ కీపర్ చివరి వైపు శక్తివంతమైన షాట్ కొట్టి తన గోల్ ఖాతాలో మరో గోల్ వేయడంతో ఇండియా స్కోర్ 3-0కు చేరింది. తైమూర్ లెస్తేడాంగ్మీ గ్రేస్ అద్భుతమైన నైపుణ్యాలను ప్రదర్శించి తన రెండు మార్కులను అధిగమించి, గోల్ వైపు పరుగెత్తుతున్న లిండా కోమ్‌కు మైనస్ పాస్‌తో దాడి చేసే ఎత్తుగడ వేయడంతో భారత్ ఈ పాస్‌ను గోల్‌గా మార్చడంతో 4-0కు చేరింది. దీంతో రెండు మ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో భారత్ లీడర్‌బోర్డ్‌లో అగ్రస్థానంలో ఉంది. వారికి ఇరాక్ మరియు థాయిలాండ్‌తో మరో రెండు మ్యాచ్‌లు ఉంటాయి, ఇవి ఆసియా కప్‌లో జట్టు భవితవ్యాన్ని నిర్ణయించనున్నాయి.

### ఆట



### యుఎస్ ఓపెన్ బ్యాడ్మింటన్‌లో

## దూసుకెళ్లిన ఆయుష్, తన్వి

**న్యూఢిల్లీ:** యుఎస్ ఓపెన్-2025 లో యువ భారత బ్యాడ్మింటన్ క్రీడాకారులు తన్వి శర్మ, ఆయుష్ శెట్టి తమ తొలి బిడబ్ల్యూఎఫ్ సూపర్ 300 ఫైనల్స్‌కు దూసుకెళ్లారు. దీంతో 16 ఏళ్ల తన్వి బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ టూర్‌లో ఫైనల్‌కు చేరుకున్న తొలి భారతీయ మహిళా షట్లర్‌గా కూడా నిలిచింది. ఆయుష్ శెట్టి మూడు గేమ్‌ల థ్రిల్లర్‌లో (21-23, 21-15, 21-14) టాప్ సీడ్ మరియు, ప్రపంచ 6వ ర్యాంకర్ చౌ టియెన్ చెన్‌ను చైనీస్ తైపీని ఓడించగా, తన్వి (21-14, 21-16) ఉక్రెయిన్‌కు చెందిన ఉన్నత ర్యాంక్ పొందిన పోలినా బుహ్రోవాను ఓడించింది. తన్వి మళ్ళీ అద్భుత గేమ్‌ప్లేను ప్రదర్శించి సెమీఫైనల్‌లో ఆధిపత్యం చెలాయించింది. రెండవ గేమ్‌లో బుహ్రోవా ఆలస్యంగా ముందుకు సాగినప్పటికీ, తన్వి సౌకర్యవంతమైన విజయాన్ని సాధించింది. ఆమె ఇప్పుడు ఫైనల్‌లో అనుభవజ్ఞురాలైన అమెరికన్ క్రీడాకారిణి బీవెన్ జాంగ్‌ను ఎదుర్కోనుంది. భారత్ యొక్క మొట్టమొదటి బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ టైటిల్‌ను గెలుచుకోవాలనే లక్ష్యంతో ఉంది. ఇక 20 ఏళ్ల ఆయుష్ కూడా అనుభవజ్ఞుడైన ప్రచారకర్త చో టియన్ చెన్‌పై తన కెరీర్‌లో అతిపెద్ద విజయంతో టోర్నమెంట్ యొక్క శిఖరాగ్ర ఘర్షణకు దూసుకెళ్లాడు. ఆయుష్ మొదటి గేమ్‌లో 19-14తో ఆధిక్యంలో బలంగా ఆడాడు, కానీ చౌ ముందుకు దూసుకెళ్లాడు. అతను డ్యూస్ తర్వాత 23-21తో గెలిచేందుకు పోరాడాడు. అయితే ఆయుష్ దృఢ సంకల్పంతో తిరిగి కీలక సమయంలో సంచలన ప్రదర్శన చేశాడు, తదుపరి రెండు గేమ్‌లలో (21-15, 21-14) ఆధిపత్యం చెలాయించాడు, దీంతో వరల్డ్ టూర్‌లో తన మొట్టమొదటి ఫైనల్‌లో తన స్థానాన్ని దక్కించుకున్నాడు.



### వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌లో..

# టీమిండియాకు ఫైనల్ గండం

### ఊహించని షాకిచ్చిన ఆసీస్.. ఇంగ్లండ్‌పై ఓటమితో లాస్ట్ ర్యాంక్







**న్యూఢిల్లీ:** వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటిసి)-2025-27 సైకిల్ ఉత్కంఠగా కొనసాగుతోంది. ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఓటమి పాలవడంతో పాయింట్ల పట్టికలో దిగువకు దిగజారి కష్టాల్లో పడింది. వెస్టిండీస్‌పై ఆస్ట్రేలియా సాధించిన ఘన విజయం, ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఓటమి తర్వాత పాయింట్ల పట్టికలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం డబ్ల్యూటిసి పాయింట్ల పట్టికలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ టాప్‌లో నిలిచాయి. ఈ డబ్ల్యూటిసి సైకిల్‌లో ఆస్ట్రేలియా ఆడిన ఒక మ్యాచ్‌లో విజయంతో 12 పాయింట్లు సంపాదించి 100 శాతం పాయింట్ల పర్సెంటేజీ (పిసిటి)తో అగ్రస్థానంలో ఉంది. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో 159 రన్స్ తేడాతో విజయం సాధించడంతో ఇది సాధ్యమైంది. అలాగే ఇంగ్లాండ్ సైతం భారత్‌తో ఆడిన ఒక మ్యాచ్‌లోనూ గెలవడంతో 12 పాయింట్లతో, 100 శాతం పిసిటితో 2వ స్థానంలో ఉంది. శ్రీలంక ఇప్పటి వరకూ 2 మ్యాచ్‌లు ఆడగా, అందులో ఒకటి విజయం, మరొకటి డ్రా గా కావడంతో ఆ జట్టు 16 పాయింట్లను సాధించి 66.67 శాతం పిసిటితో 3వ ప్లేస్‌లో నిలిచింది. బంగ్లాదేశ్ 2 మ్యాచ్‌ల్లో ఒకటి ఓటమి చెంది, మరొకటి డ్రా అయి 4 పాయింట్ల 16.67 పాయింట్ల పర్సెంటేజ్‌తో 4వ ప్లేస్‌లో చేరింది. ఇక టీమిండియా ఆడిన ఒక్కటి ఓటమి చెందడంతో ఒక్క పాయింటు కూడా రాకపోవడంతో పట్టికలో 5వ స్థానంలో ఉంది. ఇంగ్లాండ్‌తో తొలి టెస్టులో ఓటమితో పెద్ద ఎదురుదెబ్బ అయింది. వెస్టిండీస్ కూడా ఒకే మ్యాచ్ ఆడి అది ఓడి ఒక్క పాయింటు కూడా లేకుండా చిట్టచివరన ఆరో స్థానంలో ఉంది. ఇక దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, పాకిస్తాన్ ఈ మూడు జట్లు ఈ సైకిల్‌లో ఒక్క మ్యాచ్‌ను కూడా ఇంకా ప్రారంభం కాలేదు. ఈ పరిస్థితుల్లో భారత జట్టు ఫైనల్‌కు చేరుకునేందుకు అవకాశాలు సన్నగిల్లాయి. డబ్ల్యూటిసి ఫైనల్‌కు అర్హత సాధించాలంటే, రాబోయే మ్యాచ్‌లలో భారత్ మెరుగైన ప్రదర్శన కనబరచడం చాలా అవసరం. ఈ 2025-27 డబ్ల్యూటిసి సైకిల్‌లో బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లతో భారత్ ఆడే అవకాశం లేదు. ఇది టీమిండియాకు మరింత కఠిన సవాలుగా మారుస్తోంది. మొత్తంగా ప్రారంభ దశలోనే జట్ల మధ్య హోరాహోరీ పోరు జరుగుతుండటంతో రాబోయే మ్యాచ్‌లలో పాయింట్ల పట్టికలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో, ఏ జట్లు ఫైనల్‌కు అర్హత సాధిస్తాయో అనేది ఉత్కంఠ కలిగిస్తోంది.

## ఇండియన్ ఓపెన్ అథ్లెటిక్స్‌లో కుషారేకు హైజంప్ టైటిల్

**న్యూఢిల్లీ:** ఇండియన్ ఓపెన్ అథ్లెటిక్స్-2025,లో ఫైనల్లో తేజస్విన్ శంకర్‌ను ఓడించి సర్వేష్ కుషారే హైజంప్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. పారిస్ 2024 ఒలింపియన్ కుషారే 2.21 మీటర్లు ఎగిరి శంకర్‌ను వెనక్కి నెట్టి పురుషుల హైజంప్‌లో విజయాన్ని కైవసం చేసుకున్నాడు. జాతీయ రికార్డు 2.29 మీటర్లతో ఉన్న తేజస్విన్ ఆ రోజు 2.19 మీటర్లు దూకి రజతంతో సరిపెట్టుకోగా, ఆదర్శ్ రామ్ 2.13 మీటర్ల ప్రయత్నంతో పోడియంను పూర్తి చేశాడు. పారిస్ 2024 ఒలింపిక్స్‌లో, కుషారే 2.15 మీటర్ల ఎత్తుతో అర్హతలో మొత్తం 25వ స్థానంలో నిలిచాడు. అదే సమయంలో, తేజస్విన్ శంకర్ హైజంప్‌లో కామన్వెల్త్ గేమ్స్ కాంస్య పతక విజేతగా నిలిచాడు. ఇక మహిళల లాంగ్ జంప్‌లో భవానీ యాదవ్ 6.31 మీటర్ల ఉత్తమ జంప్‌తో సాండ్రా బాబుపై విజయం సాధించింది. ప్రారంభ రౌండ్లలో సీజన్‌లో అత్యుత్తమంగా 6.23 మీటర్లతో ముందంజలో ఉన్న సాండ్రా కూడా 6.24 మీటర్ల జంప్‌ను అమలు చేయగలిగింది కానీ భవానీని అధిగమించలేకపోయింది. కుసుమ రవాడ 6.22 మీటర్ల జంప్‌తో కాంస్యం గెలుచుకుంది. ఇక పురుషుల 800 మీటర్ల ఫైనల్‌లో జాతీయ రికార్డు హోల్డర్ మహ్మద్ అఫ్సల్ పి ఎదురుదెబ్బ తగిలింది. సగం దూరం వరకు మైదానంలో ముందుండి నడిపిన అఫ్సల్ గాయం కారణంగా వైదొలగాల్సి వచ్చింది. అంతకుముందు రోజు, కార్తీక్ ఉన్నికృష్ణన్ పురుషుల ట్రిపుల్ జంప్‌ను 16.08 మీటర్ల ప్రయత్నంతో గెలుచుకున్నాడు, విమల్ ముగేష్ (16.01 మీ) మరియు గైలీ వెనిస్టర్



(16.00 మీ)లను అధిగమించారు. షీనా ఎన్వి (13.05 మీ) మరియు ఏంజెల్ సిల్వియా (23.81 సె) కూడా మహిళల ట్రిపుల్ జంప్ మరియు 200 మీటర్ల ఫైనల్స్‌లో వరుసగా విజయాలు నమోదు చేశారు. ట్రాక్‌పై, తమిళ్ అరసు (10.46సె), అభినయ రాజరాజన్ (11.55సె) 100 మీటర్ల రేసుల్లో గెలిచిన తర్వాత మీట్‌లో అత్యంత వేగవంతమైన పురుషుడు, మహిళగా కిరీటాలను గెలుచుకున్నారు.

### వాణిజ్యం

# పెరుగుతున్న పసిడి రుణాలు..

**న్యూఢిల్లీ, జూన్ 29:** అత్యవసరంగా సొమ్ము అవసరమైనప్పుడు గోల్డ్ లోన్ ఒక ఉపయోగకరమైన ఎంపికగా ఉంటుంది. చాలా మంది బంగారు ఆభరణాలను సెక్యూరిటీగా తాకట్టు పెట్టి డబ్బు తీసుకుంటారు. చాలా సులభంగా నిధులు పొందడానికి త్వరిత, సులభమైన మార్గంగా గోల్డ్ లోన్స్ ఉంటాయి. బంగారు రుణం అనేది ఒక రకమైన సెక్యూర్డ్ రుణం. గోల్డ్ లోన్ ద్వారా మీ బంగారు ఆభరణాలు, నాణేలు లేదా కడ్డీలను బ్యాంకు లేదా ఆర్థిక సంస్థకు సెక్యూరిటీగా ఇవ్వడం ద్వారా డబ్బు పొందవచ్చు. అయితే రుణ మొత్తం బంగారం ప్రస్తుత మార్కెట్ విలువపై ఆధారపడి ఉంటుంది. మీరు రుణం, వడ్డీని పూర్తిగా చెల్లించిన తర్వాత మీ బంగారం మీకు తిరిగి ఇస్తారు. మీరు మీ బంగారు ఆభరణాలు లేదా నాణేలతో బ్యాంకు లేదా ఎన్‌బీఎఫ్‌సీను సందర్శించాల్సి ఉంటుంది. వారు స్వచ్ఛత, బరువును తనిఖీ చేస్తారు. 18 నుండి 24 క్యారెట్ల మధ్య బంగారం మాత్రమే తాకట్టుకు తీసుకుంటాయి. రుణదాత మీ బంగారం విలువ ను లెక్కించడానికి బంగారం ప్రస్తుత మార్కెట్ ధరను తనిఖీ చేస్తారు. విలువ ఆధారంగా బ్యాంకులు మీకు రుణం మంజూరు చేస్తాయి. సాధారణంగా మీ బంగారం విలువలో 75 శాతం వరకు ఉంటుంది. అలాగే డబ్బు కూడా అదే రోజు ఖాతాలో వేస్తారు. మీరు లోన్‌ను వివిధ మార్గాల్లో తిరిగి చెల్లించవచ్చు. ఈఎంఐల ద్వారా, నెలవారీ వడ్డీని చెల్లించి, అసలును తరువాత చెల్లించండి లేదా వన్‌టైమ్ బుల్లెట్ చెల్లింపును ఉపయోగించండి. పూర్తి రుణ మొత్తం, వడ్డీ చెల్లించిన తర్వాత మీ బంగారాన్ని అదే స్థితిలో తిరిగి ఇస్తారు. గోల్డ్ లోన్స్‌పై ఆసక్తి ఇందుకే గోల్డ్ లోన్స్ సాధారణంగా ప్రాసెస్ చేసి నగదు నిమిషాల్లో ఇస్తారు. బంగారాన్ని సెక్యూరిటీగా ఉపయోగిస్తారు కాబట్టి మీరు జీతం స్లిప్‌లు లేదా ఆదాయ పత్రాలను చూపించాల్సిన అవసరం లేదు. మీరు 3 నుండి 36 నెలల వరకు రుణ నిబంధనలను ఎంచుకోవచ్చు. వ్యక్తిగత రుణాలతో పోలిస్తే బంగారు రుణాలకు తరచుగా తక్కువ వడ్డీ ఉంటుంది. మీరు తిరిగి చెల్లింపులను మిస్ అయితే తప్ప మీ క్రెడిట్ స్కోర్ సురక్షితంగా ఉంటుంది.



## ఈక్విటీ స్కీమ్స్‌లో ఆ రెండే టాప్..

**ముంబై, జూన్ 29:** ఏఎంఎఫ్ఐ మే 2025 డేటా ప్రకారం మల్టీక్యాప్ ఫండ్స్ నికర ఇన్‌ఫ్లో రూ.2,999.29 కోట్లుగా ఉండగా, ఫ్లెక్సీ క్యాప్ ఫండ్స్ రూ.3,841.32 కోట్లుగా వచ్చాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లు భారతీయ పెట్టుబడిదారులలో ఆదరణ పొందుతూనే ఉన్నందున, ఫ్లెక్సీ క్యాప్, మల్టీక్యాప్ ఫండ్ల మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం అనేది పెట్టుబడి నిర్ణయాలకు చాలా ముఖ్యం. మల్టీక్యాప్ ఫండ్లు సెబీ నిర్దేశించిన నిర్మాణాన్ని అనుసరిస్తాయి. అంటే లార్జ్, మిడ్, స్మాల్‌క్యాప్ స్టాక్‌లకు కనీసం 25 శాతం కేటాయింపుతో పొదుపు చేస్తాయి. ఈ నియమం కంపెనీ పరిమాణాలలో క్రమశిక్షణ కలిగిన వైవిధ్యతను నిర్ధారిస్తుంది. మార్కెట్ సర్కిల్స్‌లో పనితీరును సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అయితే ఈ నిర్మాణం మార్కెట్ మార్పులకు ప్రతిస్పందించడంలో ఫండ్ మేనేజర్‌కు ప్రాముఖ్యతను కూడా పరిమితం చేస్తుంది. ఇది అస్థిర దశలలో రిస్క్‌రివార్డ్ తీవ్రతను పెంచుతుంది. 65 శాతం ఆస్తులు ఈక్విటీల్లో పెట్టుబడి పెట్టబడినంత వరకు ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లు పూర్తి సౌలభ్యాన్ని అందిస్తాయి. ఫండ్ మేనేజర్లు మార్కెట్ పరిస్థితుల ఆధారంగా కేటాయింపులను సర్దుబాటు చేయవచ్చు. తిరోగమనాల సమయంలో లార్జ్ క్యాప్‌లపై పూర్తిగా దృష్టి పెట్టడం లేదా ర్యాలీల సమయంలో మిడ్‌స్మాల్‌క్యాప్‌లపై దృష్టి పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ క్యాప్స్ కంటే రంగాలు తరచుగా ముఖ్యమైనవిగా ఉంటాయి. ముఖ్యంగా స్వల్ప నుంచి మధ్యకాలిక వ్యాపారులకు నగదు అనేది చాలా కీలకంగా ఉంటుంది. అయితే రాబడికి సమయంతో పాటు కేటాయింపుకు సంబంధించిన ప్రాముఖ్యత ఉంటుంది. నియమాల ఆధారిత విధానంతో స్థిరమైన, సమతుల్య వైవిధ్యాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు మల్టీక్యాప్ ఫండ్లు అనువైనవని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ ట్రెండ్‌ల ఆధారంగా డైనమిక్ కేటాయింపును కోరుకునే వారికి ఫ్లెక్సీ క్యాప్ ఫండ్లు మరింత అనుకూలంగా ఉంటాయని వివరిస్తున్నారు.



## వారెన్ బఫెట్ మరోసారి భారీ విరాళం

**ముంబై, జూన్ 29:** ప్రపంచ కుబేరుడు వారెన్ బఫెట్ మరోసారి భారీ విరాళం ఇచ్చారు. బెర్క్‌షైర్ హాత్వే స్టాక్‌లోని మరో 6 బిలియన్ డాలర్ల వాటాను గేట్స్ ఫౌండేషన్, నాలుగు కుటుంబ దాతృత్వ సంస్థలకు విరాళంగా ఇచ్చారు. మన ఇండియన్ కరెన్సీలో దాదాపు 51 వేల కోట్లు. వారెన్ బఫెట్ దాదాపు 20 ఏళ్లుగా ఇలా విరాళాలు ఇస్తూనే ఉన్నారు. ఆయన తన సంపదను దానం చేయడం ప్రారంభించినప్పటి నుండి ఇది అతిపెద్ద వార్షికవిరాళం. దాదాపు 12.36 మిలియన్ బెర్క్‌షైర్ క్లాస్ బి షేర్లను విరాళంగా ఇవ్వడంతో బఫెట్ మొత్తం ఛారిటీలకు ఇచ్చిన విరాళం 60 బిలియన్ల డాలర్లకు పైగా పెరిగింది. గేట్స్ ఫౌండేషన్‌కు 9.43 మిలియన్ షేర్లను, సుసాన్ థాంప్సన్ బఫెట్ ఫౌండేషన్‌కు 943,384 షేర్లను, అతని పిల్లలు హోవార్డ్, సూసీ, పీటర్ నేతృత్వంలోని మూడు ఛారిటీలకు 6,60,366 షేర్లను విరాళంగా ఇచ్చారు. అవి వరుసగా హోవార్డ్ జీ బఫెట్ ఫౌండేషన్, షేర్వుడ్ ఫౌండేషన్, నోవో ఫౌండేషన్‌లు. ఇన్ని షేర్లు విరాళంగా ఇచ్చినా కూడా బెర్క్‌షైర్ స్టాక్‌లో వారెన్ బఫెట్ ఇప్పటికీ 13.8 శాతం వాటాను కలిగి ఉన్నారు. శుక్రవారం విరాళాలకు ముందు అతని 152 బిలియన్ల డాలర్ల నికర విలువ అతన్ని ప్రపంచంలోని ఐదవ అత్యంత ధనవంతుడిని చేసిందని ఫోర్బ్స్ తెలిపింది. 2024 జూన్‌లో 5.3 బిలియన్ డాలర్లు, 2024 నవంబర్‌లో కుటుంబ దాతృత్వ సంస్థలకు 1.14 బిలియన్ దారర్లను విరాళంగా ఇచ్చారు. ఒక ప్రకటనలో బెర్క్‌షైర్ షేర్లను విక్రయించే ఉద్దేశం తనకు లేదని బఫెట్ స్పష్టం చేశారు. ఇప్పుడు 94 ఏళ్ల వయసులో ఉన్న బఫెట్ 2006లో తన సంపదను దానం చేయడం ప్రారంభించారు. గతేడాది ఆయన తన వీలునామాను సైతం మార్చుకున్నారు. తన మరణానంతరం తన మిగిలిన సంపదలో 99.5శాతం తన పిల్లలు పర్యవేక్షించే ఛారిటబుల్‌ట్రస్ట్‌కు చెందాలని రాశారు.



## జులైలో వర్కింగ్ డేస్ 18 రోజులే!

**ముంబై, జూన్ 29:** వచ్చే నెలలో బ్యాంకులు 18 రోజులు మాత్రమే పనిచేస్తాయి. జూలై 3 (గురువారం) త్రిపురలోని అగర్తలాలో ఖర్చి పూజ సందర్భంగా బ్యాంకులు మూసివేయడం జరుగుతుంది. మిగతా రాష్ట్రాల్లో బ్యాంకులు పనిచేస్తాయి. జూలై 5 (శనివారం) జమ్మూ కశ్మీర్‌లో గురు హరోబింద్ జీ జయంతి సందర్భంగా మూసివేత ఉంటుంది. మిగతా రాష్ట్రాల్లో బ్యాంకులు యధావిధిగా పనిచేస్తాయి.జూలై 6 ఆదివారం. దేశమంతటా బ్యాంకులు పనిచేయవు. జూలై 12 రెండో శనివారం సందర్భంగా దేశమంతటా బ్యాంకులు పనిచేయవు. జూలై 13 ఆదివారం సందర్భంగా దేశమంతటా బ్యాంకులు పనిచేయవు. జూలై14 మేఘాలయలోని షిల్లాంగ్ లో బెహ్ దేంఖ్లామ్ ఫెస్టివల్ సందర్భంగా బ్యాంకులు క్లోజ్ అవుతాయి. మిగతా రాష్ట్రాల్లో బ్యాంకులు పనిచేస్తాయి. జూలై 16 (బుధవారం) ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో హరేలా ఫెస్టివల్ సందర్భంగా బ్యాంకులు మూసివేయడం జరుగుతుంది. మిగతా రాష్ట్రాల్లో బ్యాంకులు పనిచేస్తాయి. జూలై 17 (గురువారం) మేఘాలయలోని షిల్లాంగ్‌లోయు తిరోత్ సింగ్ వర్ధంతి సందర్భంగా బ్యాంకులు మూసివేయడం జరుగుతుంది. మిగతా రాష్ట్రాల్లో బ్యాంకులు పనిచేస్తాయి. జూలై 19 (శనివారం) త్రిపురలోని అగర్తలాలో కేర్ పూజ సందర్భంగా బ్యాంకులు మూసివేయడం జరుగుతుంది. మిగతా రాష్ట్రాల్లో బ్యాంకులు పనిచేస్తాయి. జూలై 20 ఆదివారం సందర్భంగా దేశమంతటా బ్యాంకులు పనిచేయవు. జూలై 26 నాలుగో శనివారం సందర్భంగా దేశమంతటా బ్యాంకులు పనిచేయవు. జూలై 27 ఆదివారం సందర్భంగా దేశమంతటా బ్యాంకులు పనిచేయవు.జూలై 28 (సోమవారం) సిక్కింలోని గ్యాంగ్‌టక్‌లో ద్రుక్పా త్షెజీ సందర్భంగా మూసివేత ఉంటుంది.

## నెలవారీ పొదుపులో 'ఆర్‌డి'యే బెస్ట్

**ముంబై, జూన్ 29:** క్రమం తప్పకుండా డబ్బు ఆదా చేయడం అనేది అత్యంత ముఖ్యమైన ఆర్థిక అలవాట్లలో ఒకటిగా ఉంటుంది. అత్యవసర పరిస్థితుల కోసం అయినా, భవిష్యత్తు లక్ష్యాల కోసం అయినా, లేదా ఆర్థిక క్రమశిక్షణను పెంపొందించడం కోసం అయినాపొదుపు మార్గం వైపు పయనించాలని నిపుణులు చెబుతున్నారు. ప్రతి నెలా ఒక స్థిర మొత్తాన్ని ఆదా చేయడంలో రికరింగ్ డిపాజిట్లు కీలక పాత్ర పోషిస్తాయి. ఆర్‌డీ అనేది మీ పొదుపులను కాలక్రమేణా హామీ ఇచ్చిన రాబడితో పెంచుకోవడానికి ఒక సులభమైన, సురక్షితమైన మార్గం. రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ) అనేది బ్యాంకులు, ఆర్థిక సంస్థలు అందించే పొదుపు పథకం. ఇది వ్యక్తులు ప్రతి నెలా ఒక నిర్దిష్ట కాలానికి నిర్ణీత మొత్తంలో డబ్బును డిపాజిట్ చేయడానికి అనుమతిస్తుంది. ప్రతిగా బ్యాంక్ డిపాజిట్ చేసిన మొత్తంపై స్థిర వడ్డీ రేటును అందిస్తుంది. పెట్టుబడిదారుడు కాలపరిమితి ముగింపులో ఏకమొత్తం అందుకుంటాడు. మీ ఎంపిక మరియు స్థోమత ఆధారంగా మీరు ప్రతి నెలా రూ. 500 లేదా రూ. 1,000 వంటి నిర్ణీత మొత్తాన్ని జమ చేస్తారు. మీరు ఎంత కాలం ఆదా చేయాలను కుంటున్నారో ఎంచుకోవచ్చు. సాధారణంగా బ్యాంకును బట్టి 6 నెలల నుంచి 10 సంవత్సరాల వరకు ఉంటుంది. వడ్డీ రేటు ప్రారంభ సమయంలో స్థిరంగా ఉంటుంది. మార్కెట్ పరిస్థితులతో మారదు. మీరు ఎంత సంపాదిస్తారో మీకు కచ్చితంగా అంచనా వేస్తుకోవచ్చు. ఈ స్కీమ్ ఇది స్టాక్ మార్కెట్ తో ముడిపడి లేనందున ఆర్‌డీలు సురక్షితమైనవి, భద్రంగా ఉంటాయి. ఇవి సంప్రదాయవాద పొదుపు దారులకు అనువైనవిగా చేస్తాయి.వడ్డీ సాధారణంగా త్రైమాసికానికి ఒకసారి చక్రవడ్డీ చేస్తారు. కాబట్టి మీరు మీ డిపాజిట్లపై మాత్రమే కాకుండా ఇప్పటికే సంపాదించిన వడ్డీపై కూడా వడ్డీని పొందుతారు. మీకు అత్యవసర నిధులు అవసరమైతే కొన్ని బ్యాంకులు మీ ఆర్‌డీ బ్యాలెన్స్‌పై రుణం లేదా ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకోవడానికి అనుమతిస్తాయి.మీరు మెచ్యూరిటీకు ముందే మీ ఆర్‌డీ ఖాతాను మూసివేయవచ్చు. కానీ దీనికి జరిమానా లేదా తక్కువ వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.మీరు నెలవారీ డిపాజిట్ మొత్తాన్ని, కాలపరిమితిని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ మొత్తం ప్రతి నెలా మీ పొదుపు ఖాతా నుంచి ఆటోమేటిక్‌గా తీసివేస్తారు.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.